https://prajapratibha.com
RNI : APTEL 2013/54721
# ప్రజా ప్రతిభ
ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక
సంపుటి 13 | సంచిక 220 | prajapratibha.2013@gmail.com | ఎడిటర్ : దాసూరి శ్రీనివాస్ | 9441500341 | వెల రూ. 5.00 | పేజీలు 14
ఆంధ్రప్రదేశ్ | Published from Andhra Pradesh & Telangana | శుక్రవారం, ఏప్రిల్ 17, 2026

## చారిత్రక ఘట్టానికి శ్రీకారం చుట్టిన కేంద్రం

**లోక్‌సభలో మహిళాబిల్లు, డీలిమిటేషన్ బిల్లులు**

**డివిజన్ కోరిన విపక్ష సభ్యులు.. స్పీకర్ అంగీకారం**

**సభ ఆమోదంతో బిల్లులు ప్రవేశ పెట్టిన కేంద్ర మంత్రి**



**న్యూఢిల్లీ, ఏప్రిల్16(ప్రజా ప్రతిభ):** దేశంలో చరిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టేందుకు గురువారం పార్లమెంట్ ప్రత్యేకంగా మిగతా 2లో..

## మహిళా బిల్లుతో
# చరిత్ర సృష్టిద్దాం

### ఇందులో ఎలాంటి రాజకీయం లేదు



**30 ఏళ్లుగా మహిళలు ఎదురు చూస్తున్నారు**

**వారికి అవకాశం ఇవ్వడం మన బాధ్యత**

**చట్టసభల్లోనూ వారి సత్తా చాటేలా చేద్దాం**

**ఈ బిల్లు ఆమోదంలో నాకు క్రెడిట్ వద్దు**

**ఏకగ్రీవంగా ఆమోదించే విపక్షాలకే దక్కుతుంది**

**దీనిని విస్మరించే వారిని మహిళలు క్షమించరు**

**ఉత్తరాది, దక్షిణాది అంటూ విభజన తేవద్దు**

**డీలిమిటేషన్‌తో దక్షిణాదికి ఎలాంటి అన్యాయం జరగదు**

**మహిళా బిల్లుపై పార్లమెంటులో ప్రధాని మోడీ ప్రసంగం**

**న్యూఢిల్లీ, ఏప్రిల్16(ప్రజా ప్రతిభ):** మహిళా రిజర్వేషన్ బిల్లును రాజకీయ కోణంలో చూడవద్దు అని ప్రధాని మోదీ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఏ పార్టీకి అనుకూలం కాదు అన్నారు. దానికి రాజకీయ రంగు పూయవద్దు అన్నారు. ఎవరు బాధ్యులైనా, ఇప్పటికే మహిళా రిజర్వేషన్ బిల్లును ఆలస్యం చేశామన్నారు. ఈ బిల్లులను తీసుకువచ్చిన సక్సెస్ ట్రెజరీ బెంచ్‌లకు కానీ, మోదీకి కానీ దక్కదని, ఇది భారత ప్రజాస్వామ్యానికి దక్కుతుందని ఆయన అన్నారు. లోక్‌సభలో డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లులను ప్రవేశపెట్టిన నేపథ్యంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో మిగతా 2లో..



## ఏపీలో ఇంటింటి గణన
# ప్రారంభం...

**స్వయంగా తన వివరాలు నమోదు చేసుకున్న సీఎం చంద్రబాబు**

**ఏపీలో ఇంటింటి గణన, గృహాల జాబితా సేకరణ ప్రారంభం**

**స్వీయ నమోదు ప్రక్రియను ఆరంభించిన సీఎం చంద్రబాబు**

**ఆన్‌లైన్‌లో తన వివరాలను స్వయంగా నమోదు చేసుకున్న ముఖ్యమంత్రి**

**మొత్తం 33 ప్రశ్నలతో కూడిన సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియ**

**ఈ నెల 30వ తేదీ వరకు ప్రజలు వివరాలు నమోదు చేసుకునే అవకాశం**

**అమరావతి, ఏప్రిల్16(ప్రజా ప్రతిభ):** ఆంధ్రప్రదేశ్‌లో ఇంటింటి గణన, గృహాల జాబితా సేకరణ కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. ఇందులో భాగంగా చేపట్టిన స్వీయ నమోదు (సెల్ఫ్ ఎన్యూమరేషన్) ప్రక్రియను ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా తన వివరాలను నమోదు చేసి ఆరంభించారు. ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ఆయన ఈ ప్రక్రియను పూర్తి చేశారు. రాష్ట్ర జనాభా గణన సంచాలకులు జె. నివాస్ ఈ కార్యక్రమం గురించి ముఖ్యమంత్రికి వివరించారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియలో భాగంగా మొత్తం 33 ప్రశ్నలు ఉంటాయని తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి మిగతా 2లో..



## తీర ప్రాంత భద్రతకు
# సాగర్ డిఫెన్స్ అవసరం

**దానిని కూడా రాజకీయం చేయడం జగన్‌కే చెల్లింది**

**జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి కొల్లు రవీంద్ర**

**అమరావతి, ఏప్రిల్16(ప్రజా ప్రతిభ):** వైఎస్ జగన్‌పై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర విమర్శలు గుప్పించారు. జగన్‌కు తల్లి, చెల్లి, రాష్ట్రం, దేశం పట్ల ఎలాంటి బాధ్యతా భావం, భక్తి లేవని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. తీర ప్రాంత భద్రతను బలోపేతం చేయడానికి రానున్న సాగర్ డిఫెన్స్ ప్రాజెక్టును కూడా తరిమేస్తానని జగన్ మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో శత్రు దేశాల నుంచి వచ్చే ముప్పలను ఎదుర్కొనేందుకు ఈ ప్రాజెక్టు అవసరమని ఆయన పేర్కొన్నారు. తీర ప్రాంతంలో తమిళనాడు మత్స్యకారులు ఆంధ్రప్రదేశ్ జలాల్లోకి వచ్చి సమస్యలు మిగతా 2లో..



## బోట్లు తయారీ
# కంపెనీని తరిమేస్తారా

**పెట్టుబడులు వస్తే తట్టుకోరా జగన్ గారూ..**

**ఇదేం రాక్షస మనస్తత్వమో**

**మంత్రి లోకేశ్ ఆగ్రహం**

**అమరావతి, ఏప్రిల్16(ప్రజా ప్రతిభ):** దేశ రక్షణకు అధునాతన బోట్లు తయారు చేసే కంపెనీ రాష్ట్రానికి వస్తే స్వాగతించాల్సింది పోయి.. తరిమేస్తానని జగన్ అనడమేంటని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. ఇదేం రాక్షస మనస్తత్వమని అన్నారు. మత్స్యకారుల పిల్లలకు ఉద్యోగాలు వస్తాయంటే.. ఆనందించాల్సింది పోయి, అడ్డుకుంటాననడం ముమ్మాటికీ సైకోయిజమేనని వ్యాఖ్యానించారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. తల్లిని తరిమేసి మిగతా 2లో..



## దేశాన్ని నిర్మించే దిశగా
# 'శక్తి' స్ఫూర్తితో సాగాలి

**మహిళా బిల్లు నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పోస్ట్**

**అమరావతి, ఏప్రిల్16(ప్రజా ప్రతిభ):** భారతదేశం ఈరోజు నారీ శక్తిని గౌరవిస్తూ దేశంలోని మహిళలు వివిధ రంగాల్లో సాధిస్తున్న అసాధారణ విజయాలను వేడుక చేసుకుంటోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. పార్లమెంట్‌లో మహిళా బిల్లును కేంద్రం ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో పవన్ ఎక్స్ వేదికగా స్పందించారు. చెస్ బోర్డు నుంచి ఒలింపిక్ పోడియం వరకు భారతీయ మహిళలు దేశానికి స్ఫూర్తిని అందిస్తున్నారని తెలిపారు. ఇటీవల సైప్రస్‌లో జరిగిన మహిళల క్యాండిడేట్స్ టోర్నమెంట్‌లో ఆర్.వైశాలి చరిత్ర సృష్టించారని అన్నారు. ఈ టోర్నమెంట్ గెలుచుకుని, మహిళల ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌లో మిగతా 2లో..





## 2024లోనే ఎందుకు అమలు
# చేయలేదు

**కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ అభ్యంతరం**

**కులగణన లేకుండా చేపట్టడంలో తొందరెందుకున్న అఖిలేశ్**

**విపక్షాల అభ్యంతరాలను తోసిపుచ్చిన అమిత్ షా** 02

## రాష్ట్రానికి పరిశ్రమలు
# రాకుండా కుట్ర

**జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి జనార్ధన్ రెడ్డి**

**అమరావతి, ఏప్రిల్16(ప్రజా ప్రతిభ):** ప్రతి పక్ష నాయకుడు రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా చేస్తాడా అంటూ వైఎస్ జగన్‌పై మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. పరిశ్రమలు రాష్ట్రానికి రాకుండా చేయాలనే ఉద్దేశంతో జువ్వలదిన్నె వద్దకు వెళ్లి అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి వచ్చిన వారిని లేపేస్తాం, పంపేస్తా, చంపేస్తా' అంటూ జగన్ బెదిరింపులకు దిగుతున్నారని మంత్రి ఆరోపించారు. లూలు వంటి పెద్ద కంపెనీలు కూడా జగన్ దెబ్బకు భయపడి వెనక్కి వెళ్లిపోయాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికే జగన్ ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. జువ్వలదిన్నె ప్రాజెక్టును తన పాలనలో ఎందుకు అమలు చేయలేదని మంత్రి ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కే వస్తున్నాయని, అయినప్పటికీ ప్రతి నెలా మిగతా 2లో..





## మంత్రాలయం వద్ద
# ఘోర రోడ్డు ప్రమాదం

**బొలెరోను ఢీకొన్న రెడీమిక్స్ వాహనం**

**ప్రమాదంలో 8మంది మృతి.. పలువురికి గాయాలు**

**మృతులు కర్నాటక వాసులుగా గుర్తింపు**

**మంత్రాలయం ప్రమాద ఘటనపై ప్రధాని దిగ్భ్రాంతి**

**మృతుల కుటుంబాలకు 2లక్షల పరిహారం ప్రకటన**

**కర్నూలు, ఏప్రిల్16(ప్రజా ప్రతిభ):** కర్నూలు జిల్లాలో గురువారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మంత్రాలయం మండలం చిలకలడోన వద్ద బొలెరో వాహనం–రెడీమిక్స్ లారీ ఢీకొన్నాయి. ఈ ఘటనలో 8 మంది మృతిచెందగా.. 13 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఎమ్మిగనూరులోని ఆస్పత్రికి మిగతా 2లో..

## నిప్పుల కొలిమిలా
# తెలుగు రాష్ట్రాలు

**రోజురోజుకూ పెరుగుతున్న ఎండల తీవ్రత**

**భానుడి భగభగలతో ఇంటికే పరిమితం అయిన జనం**

**పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ**

02



https://prajaprathibha.com
RNI: APTEL 2013/54721
ప్రజా ప్రతిభ
ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక



# మహిళా బిల్లుతో చరిత్ర సృష్టిద్దాం

(మొదటిపేజీ తరువాయి)

ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్ బిల్లు అంశంలో క్రెడిట్ ఎవరిదన్న దానిపై ఆలోచించరాదు అన్నారు. కావాలంటే మీరు క్రెడిట్ తీసుకోవచ్చు అని ఆయన ప్రతిపక్షాలకు చెప్పారు. ముందుగా 33 శాతం మంది మహిళలు ఇక్కడకు రావాలన్నారు. భారతీయ సోదరీమణులను నమ్మండి అని, వారి ఇంటెలిజెన్స్‌ను గుర్తించాలన్నారు. నారీ శక్తి వికసిత్ భారత్‌కు ఉపయోపడుతుందన్నారు. మనం తీసుకోబోయే నిర్ణయాన్ని మహిళలు వీక్షిస్తున్నారని, మన ఉద్దేశాలను కూడా గమనిస్తున్నారన్నారు.మహిళా రిజర్వేషన్ పక్రియను మరింత ఆలస్యం చేయవద్దు అన్నారు. రాజ్యాంగ సవరణ బిల్లులతో ఏ రాష్ట్రాకి అన్యాయం జరగదు అని, ఎవర్నీ వివక్షపూరితంగా చూడబోమన్నారు. అలాగే దక్షిణాదికి అన్యాయం అంటున్న వాదనలో కూడా వాస్తవం లేదన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో తనకు క్రెడిట్ అవసరం లేదని మోదీ అన్నారు. ఒకవేళ బిల్లు పాసైన తర్వాత.. ఎవరైనా కావాలంటే వారి పేరు, ఫోటో మీద ఫుల్ పేజీ యాడ్ ఇవ్వనున్నట్లు చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అందరి అచీవ్‌మెంట్‌గా చూడాలన్నారు. ఇది ఏ ఒక్క వ్యక్తి, లేదా రాజకీయ పార్టీకి చెందిన సక్సెస్ కాదన్నారు. కానీ ఒకవేళ మూడు దశాబ్దాల తర్వాత కూడా ఈ సంస్కరణ చేపట్టకపోతే, అప్పుడు ఆ లబ్ధి ఏ పార్టీకి దక్కదని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించేవారు భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకుంటారన్నారు. డీలిమిటేషన్ అంశంలో గ్యారెంటీ ఇవ్వనున్నట్లు ప్రధాని తెలిపారు. గ్యారెంటీ, ప్రామిస్ పదాలు వాడమంటే వాడుతానని, ఒకవేళ తమిళంలో దీనికి తగిన పదం ఏదైనా ఉందంటే దాన్ని కూడా చెబుతానని, మన ఉద్దేశం స్వచ్ఛమైందైతే, అప్పుడు పదాలతో ఆడాల్సిన అవసరం ఉండదని ఆయన అన్నారు. దేశ చరిత్రలో ఇదో కీలక ఘట్టమని ఈ సందర్భంగా మోదీ వ్యాఖ్యానించారు. కాలానుగుణంగా మనం



కూడా మారాలన్నారు. వాస్తవానికి ఈ బిల్లును 30 ఏళ్ల క్రితమే ఆమోదించాల్సిందని చెప్పుకొచ్చిన ఆయన.. ఇది దేశ చరిత్రలోనే గొప్ప బిల్లు అని అభిప్రాయపడ్డారు.

ఈ బిల్లును ఆమోదించడం ప్రస్తుత పార్లమెంట్‌కు ఓ కీలక సువర్ణావకాశమని ఈ సందర్భంగా మోదీ పేర్కొన్నారు. 'దేశానికి సరికొత్త దిశను సూచించే ప్రయత్నం చేస్తున్నాం. దేశంలోని సగం జనాభాకు అధికారం ఇవ్వడం అద్భుత ఘట్టం. వికసిత్ భారత్ అంటే మౌలిక వసతుల కల్పనే కాదు.. మహిళలకు అధికారం ఇవ్వడం కూడా. వికసిత్ భారత్‌లో మహిళల భాగస్వామ్యమే లక్ష్యం. మహిళలకు అధికారమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు. మహిళలకు నిర్ణయాధికారం ఇవ్వడమే మా లక్ష్యం. ఇందులో ఎలాంటి రాజకీయ ప్రయోజనాలు లేవు. ఈ విషయంలో విపక్షాలను మహిళలు ఎప్పటికీ క్షమించరు' అని ప్రధాని చెప్పుకొచ్చారు. పంచాయతీల్లో రిజర్వేషన్లకు అందరూ అంగీకరించారు. లోక్‌సభలో మాత్రం బిల్లును అడ్డుకుంటున్నారు. ఈ బిల్లుకు మద్దతిచ్చే రాజకీయ పార్టీలకే మనుగడ ఉంటుంది. 30 ఏళ్లలో ఇదే అంశం రుజువైంది. మహిళల్లో రాజకీయ చైతన్యం పెరిగింది. అత్యున్నత చట్టసభల్లోనూ భాగస్వామ్యం కోరుతున్నారు. చీపురు పనికాదు.. పార్లమెంట్‌లో సీట్లు అడుగుతున్నారు. ఇప్పుడు బిల్లును వ్యతిరేకించిన వారిని మహిళలే శిక్షిస్తారు' అని మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతానికి 33 శాతం రిజర్వేషన్లు అమలుచేయని వ్వండని.. ఆ తర్వాత ఓబీసీ, ఇతర వర్గాల కోటాపై ఆలోచిద్దామని పార్లమెంట్ వేదికగా మోదీ కోరారు. 'పార్లమెంట్‌పై నాకు నమ్మకం ఉంది. అత్యంత వెనుకబడిన వర్గానికి చెందిన నాకు ప్రధాని పదవి దక్కింది. తప్పకుండా ఓబీసీలకు న్యాయం చేస్తాం. మహిళా రిజర్వేషన్‌కు రాజకీయ రంగు పులమొద్దు. ఈ బిల్లు రాజకీయ పార్టీల కోసం కాదు.. మహిళల కోసమే అంటూ.. రిజర్వేషన్లు మహిళల హక్కు. 2029లో రిజర్వేషన్లు అమలు చేయకపోతే మహిళలకు అన్యాయం జరిగినట్టవుతుంది. వికసిత్ భారత్ సాధనలో మహిళలదే కీలక పాత్ర. ఇప్పటికైనా మహిళా రిజర్వేషన్ ఆలస్యం కాకూడదు. దీనికి అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు. 'దేశమంతా ఒక్కటే.. ప్రాంతీయ భేదాలు ఉండకూడదు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అన్ని ప్రాంతాలూ సమానమే. ఉత్తర భారతం, దక్షిణ భారతం అనే తేడా మాకు లేదు. చిన్న రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగదు. దేశాన్ని ముక్కలు చేసే అధికారం మనకు లేదు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై నాకు ఎలాంటి క్రెడిట్ అవసరం లేదు. అన్ని పార్టీలకు ధన్యవాదాలు తెలుపుతూ శుక్రవారం ప్రకటన చేస్తా. నా స్వార్థం కోసం బిల్లు అంటూ తప్పుడు ప్రచారం చేయవద్దు' అని మోదీ తన ప్రసంగంలో వివరించారు. ఈ బిల్లులతో దేశానికి సరికొత్త దశ, దిశను ఇస్తున్నాం. వికసిత్ భారత్ అంటే రోడ్లు, రైళ్లు, మౌలిక సదుపాయాలు మాత్రమే కాదు. మహిళల స్వావలంబన కూడా ఉంటేనే అది సంపూర్ణ వికసిత్ భారత్ అవుతుంది. దేశ రాజకీయాల్లో, వికసిత్ భారత్ సాధనలో మహిళల పాత్ర కీలకం. మహిళలకు అవకాశమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు.

## తీర ప్రాంత భద్రతకు సాగర్ డిఫెన్స్ అవసరం



(మొదటిపేజీ తరువాయి)

సృష్టించడం పెద్ద సమస్యగా మారిందని చెప్పారు. జగన్ హయాంలో మెరైన్ పోలీసుల గస్తీ బలహీనపడిందని పేర్కొన్నారు. 144 గ్రామాలకు సంబంధించిన గ్రామ కాపుల సమావేశాలను కూడా రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. విశాఖపట్నం, కాకినాడ, జువ్వలదిన్నెలలో ఫిషింగ్ హార్బర్లు ఇప్పటికే పనిచేస్తున్నాయని, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జెట్టీలు నిర్మించామని తెలిపారు. వైఎస్ఆర్ నుంచి జగన్ వరకూ మత్స్యకారులను ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. సోంపేట ఘటనలో మత్స్యకారులపై కాల్పులు జరిగిన విషయాన్ని గుర్తుచేశారు. వేట నిషేధకాలంలో మత్స్యకారులకు ఇచ్చే పరిహారాన్ని రూ.4 వేల నుంచి రూ.20 వేల వరకు పెంచినట్టు తెలిపారు. మత్స్యకార సంక్షేమం కోసం కేంద్రం ఇచ్చిన నిధులను గత ప్రభుత్వం సరిగా వినియోగించలేదని, ఫిష్ ఆంధ్రా పేరుతో నిధులు మళ్లించారని ఆరోపించారు. ప్రధాని మత్స్య సంపద యోజన కింద మత్స్యకారుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు

## రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా కుట్ర



(మొదటిపేజీ తరువాయి)

ఏదో ఒక కార్యక్రమం పెట్టి జగన్ భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజావేదికను కూల్చివేశాడని, పూర్తి కాకముందే ప్రాజెక్టులకు రిబ్బన్ కటింగ్ చేయడం గత ప్రభుత్వ అలవాటని విమర్శించారు. సరైన ప్రణాళిక లేకుండా డీపీఆర్‌లు తయారు చేసి పంపించారని, దీంతో అనేక ల్యాండ్ ఇష్యూలు తలెత్తాయని అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక వాటిని పరిష్కరించి ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. తన హయాంలో జువ్వలదిన్నె ప్రాజెక్ట్ పనులను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. పీపీపీ మోడల్‌లో విద్యాసంస్థలపై వచ్చిన సమస్యలను పరిష్కరిస్తున్నామని, జగన్ చెప్పిన లెక్కలు తప్పని ప్రజల ముందు నిరూపిస్తామని అన్నారు. మత్స్యకారుల సమస్యలపై స్పందిస్తూ వారి హక్కులను గౌరవిస్తామని, అవసరమైతే ప్రభుత్వం జోక్యం చేసుకుంటుందని తెలిపారు. తమిళనాడు నుంచి వచ్చిన మత్స్యకారులు మెకనైజ్డ్ బోట్లతో వచ్చి ఇబ్బందులు సృష్టించారని, ఆ బోట్ల స్వాధీనంపై కూడా వివాదాలు ఉన్నాయని పేర్కొన్నారు. కళ్లు మూసుకుంటేనే మూడేళ్లు అయిపోతాయని చెప్పే జగన్, అయిదేళ్లు కళ్లు మూసుకుని రాష్ట్రాన్ని నాశనం చేశాడని మంత్రి మండిపడ్డారు. ఇప్పుడు మళ్లీ కళ్లు మూసుకుంటే రాజకీయంగా జగన్ కనిపించకుండా పోతాడంటూ బీసీ జనార్ధన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## ఏపీలో ఇంటింటి గణన ప్రారంభం...

(మొదటిపేజీ తరువాయి)

చంద్రబాబు వెబ్‌సైట్‌లోకి వెళ్లి తన వివరాలను నమోదు చేశారు. ఈ స్వీయ నమోదు ప్రక్రియలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని అధికారులు కోరారు. ప్రజలు తమ ఇళ్లకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో స్వయంగా నమోదు చేసుకునేందుకు ఈ నెల 30వ తేదీ వరకు అవకాశం కల్పించారు. దీనివల్ల జనగణన ప్రక్రియ మరింత సులభతరం, వేగవంతం అవుతుందని అధికారులు భావిస్తున్నారు.

## బోట్లు తయారీ కంపెనీని తరిమేస్తారా



(మొదటిపేజీ తరువాయి)

చెల్లిని గెంటేసిన జగన్‌కు దైవం అంటే భక్తి లేదు.దేశం అంటే ద్వేషం. రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటున్నారు. ఉద్యోగాలు వస్తున్నాయంటే దోపిడీ అని గగ్గోలు పెడుతున్నారు. నిలువెల్లా స్వార్థం, మనసంతా విధ్వంసం నిండి ఉన్నాయి. అమరావతిని మార్చేస్తాం.. కట్టినవన్నీ కూల్చేసి, కంపెనీలన్నీ వెళ్లగొడతామంటున్నారు. జగన్ మోహన్‌రెడ్డి సర్.. ఇవేం రాక్షస చేష్టలు అని లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగాలు వస్తాయంటే ఉసూరుమంటూ ఏడుస్తారని వ్యంగ్యంగా అన్నారు. రప్పా.. రప్పా నరుకుతాం.. అమరావతిని మార్చేస్తాం.. కట్టినవన్నీ కూల్చేస్తాం.. ఏమిటీ దుర్మార్గ పనులు జగన్‌రెడ్డి? అంటూ వైసీపీ అధినేతను మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా సూటిగా నిలదీశారు. దేశ రక్షణకు అధునాతన బోట్ల తయారీ కంపెనీ రాష్ట్రానికి వస్తే.. స్వాగతించాల్సింది పోయి తిరిమేస్తానంటారా? ఇదేం రాక్షస మనస్తత్వం? అంటూ జగన్ వైఖరిని మంత్రి లోకేశ్ ఎండగట్టారు. మత్స్యకారుల పిల్లలకు వెయ్యికిపైగా ఉద్యోగాలు వస్తాయంటే.. ఆనందించాల్సింది పోయి అడ్డుకుంటామనడం సైకోయిజమే అవుతుందంటూ జగన్ వ్యక్తిత్వాన్ని మంత్రి లోకేశ్ వివరించారు.

## దేశాన్ని నిర్మించే దిశగా 'శక్తి' స్ఫూర్తితో సాగాలి

(మొదటిపేజీ తరువాయి)

పోటీపడే అర్హత సాధించిన తొలి భారతీయ మహిళగా నిలిచారన్నారు. ఈ విజయం భారత మహిళల ప్రపంచ స్థాయి ప్రతిభను మరోసారి నిరూపించిందన్నారు. గౌరవనీయ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీ బలోపేతం చేసిన పరిపాలన, ప్రజా సేవ నుంచి నారీ శక్తి ప్రయాణం.. భారత అంతరిక్ష యాత్రల్లో రితు కరిధాల్ ప్రదర్శించిన శాస్త్రీయ నైపుణ్యం వరకు విస్తరించిందన్నారు. అలాగే ప్రపంచ బాక్సింగ్ వేదికపై ఆధిపత్యం చెలాయించి దేశ గౌరవాన్ని నిలబెట్టిన నిఖత్ జరీన్ క్రీడా నైపుణ్యం కూడా.. ఈ సాధికారత ప్రయాణం భారతదేశ రాజ్యాంగ పునాదులలో లోతుగా పాతుకుపోయిందని చెప్పారు. దాక్షాయణి వేలాయుధన్, హంసా మెహతా, దుర్గాబాయి దేశ్‌ముఖ్, విజయ లక్ష్మి పండిట్, రాజకుమారి అమృత్ కౌర్ వంటి రాజ్యాంగ వ్యవస్థాపక మాతృమూర్తులు ఈ పునాదులను తీర్చిదిద్దారన్నారు. వారి కృషి తరతరాల భారతీయ మహిళలకు న్యాయం, సమానత్వాన్ని అందించిందని పవన్ పేర్కొన్నారు. ప్రతిభకు అవకాశం లభిస్తే మహిళలు నాయకత్వం వహిస్తారని, రాణిస్తారని, దేశాలకు స్ఫూర్తినిస్తారని చరిత్ర చెబుతోందని డిప్యూటీ సీఎం అన్నారు. ఈ స్ఫూర్తితోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో 'నారీ శక్తి వందన అధినియమ్' సవరణ బిల్లు 2026ను ప్రవేశపెట్టారని తెలిపారు. శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం ద్వారా పరిపాలనలో వారికి న్యాయమైన స్థానం కల్పించే దిశగా ఇది చరిత్రాత్మక అడుగుగా నిలుస్తుందన్నారు. జనసేన పార్టీ మహిళా సాధికారత కోసం కేవలం మాటలతో కాకుండా చేతలతో ఎప్పుడూ దృఢంగా నిలబడిందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. 2019 ఎన్నికల్లో చేసిన వాగ్దానం మేరకు మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలనే నిబద్ధత, సమాన అవకాశాలు, న్యాయమైన ప్రాతినిధ్యం పట్ల జనసేనకు ఉన్న నమ్మకాన్ని ఇది ప్రతిబింబిస్తుందని తెలిపారు. మహిళలే సమాజానికి పునాది అని... కుటుంబాలను పోషించడం నుంచి దేశాన్ని తీర్చిదిద్దడం వరకు వారి పాత్రకు ప్రత్యామ్నాయం లేదని అన్నారు. ఒక మహిళ ఉన్నత స్థాయికి ఎదిగితే దేశం కూడా ఉన్నత స్థాయికి ఎదుగుతుందని అభిప్రాయపడ్డారు. ఇది కొత్త హక్కులు ప్రసాదించడం కాదని.. మహిళలకు న్యాయబద్ధంగా చెందాల్సిన వాటిని పునరుద్ధరించడమే అని స్పష్టం చేశారు. బలమైన మహిళలు బలమైన కుటుంబాలను, బలమైన కుటుంబాలు బలమైన దేశాన్ని నిర్మిస్తాయన్నారు. ఇకపై 'నారీ శక్తి' కేవలం నినాదంగా మిగిలిపోదని.. అది మన నాగరికతకు బలమైన శక్తిగా నిలుస్తుందన్నారు. న్యాయబద్ధమైన, సమానమైన, సాధికారత కలిగిన భారతదేశాన్ని నిర్మించే దిశగా 'శక్తి' స్ఫూర్తితో ముందుకు సాగాలి అంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## మంత్రాలయం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం



(మొదటిపేజీ తరువాయి)

తరలించారు. ఘటనాస్థలంలోనే ఐదుగురు మృతిచెందగా.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ముగ్గురు చనిపోయారు. మృతుల్లో ఐదుగురు మహిళలు, బాలిక ఉన్నారు. కర్ణాటకలోని చిక్‌మంగళూరుకు చెందిన భక్తులు మంత్రాలయంలోని శ్రీరాఘవేంద్రస్వామి దర్శనానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులు కుమార్ (60), దీపిక వీణ (35), సునీల్ (40), బెల్లి (3), పుట్టమ్మ (60), మీనాక్షి (50), తాయమ్మ (60), లోలాక్షిగా గుర్తించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందడంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన పట్ల విచారణ వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ప్రమాదంపై ఏపీ మంత్రులు భరత్, జనార్దన్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు.

### మంత్రాలయం ప్రమాద ఘటనపై ప్రధాని దిగ్భ్రాంతి

కర్నూలు జిల్లాలోని మంత్రాలయం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాద ఘటనపై భారత ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతితి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలతోపాటు క్షతగాత్రులకు ఆయన నష్ట పరిహారాన్ని ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షలు, క్షతగాత్రులకు రూ. 50 వేలు చొప్పున నష్టపరిహారాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి ఈ నష్ట పరిహారాన్ని అందజేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా వేదికగా ప్రధాని మోదీ స్పందించారు. మంత్రాలయంలో కొలువుదీరిన శ్రీరాఘవేంద్ర స్వామి వారిని దర్శించుకునేందుకు కర్ణాటక వాసులు బొలెరో వాహనంలో వెళ్తున్నారు. ఈ వాహనం ఎదురుగా వస్తున్న ట్యాంకర్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మరణించారు. 13 మంది గాయపడ్డారు. ఈ ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మరణించగా.. మరో ముగ్గురు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను ఎమ్మిగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల్లో ఐదుగురు మహిళలు, బాలికలు ఉన్నారు. వీరంతా కర్ణాటకలోని చిక్‌మంగళూరు వాసులని జిల్లా ఉన్నతాధికారులు తెలిపారు. ఘటనపై ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులు కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## 2024లోనే ఎందుకు అమలు చేయలేదు

**కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ అభ్యంతరం**

**కులగణన లేకుండా చేపట్టడంలో తొందరెందుకున్న అఖిలేశ్**

**విపక్షాల అభ్యంతరాలను తోసిపుచ్చిన అమిత్ షా**

**న్యూఢిల్లీ, ఏప్రిల్16(ప్రజా ప్రతిభ):** చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లకు తుది రూపం ఇచ్చేందుకు, డీలిమిటేషన్ ద్వారా నియోజకవర్గాలను పెంచేందుకు, పునర్విభజించేందుకు కేంద్ర ప్రభుత్వం 3 బిల్లులను లోక్‌సభ ముందుకు తీసుకొచ్చింది. ఈ సందర్భంగా విపక్షాలు తమ అభ్యంతరాలను లేవనెత్తగా.. వాటిని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తోసిపుచ్చారు. 2024లో మహిళా రిజర్వేన్లను ఎందుకు అమలు చేయలేదని లోక్‌సభలో బిల్లులు ప్రవేశపెట్టడానికి ముందు జరిగిన చర్చ సందర్భంగా కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ ప్రశ్నించారు. 2023లోనే ఆ బిల్లుకు సంపూర్ణ మద్దతు ఇచ్చామన్నారు. రాజ్యాంగాన్ని ప్రభుత్వం హైజాక్ చేస్తోందన్నారు. దీనిపై అమిత్‌షా స్పందిస్తూ.. బిల్లు ప్రవేశపెట్టకుండానే ఎలా ప్రశ్నిస్తారని అసహనం వ్యక్తంచేశారు. బిల్లు సభలో ప్రవేశపెట్టిన తర్వాత సభ్యులు తమ అభిప్రాయాలు చెప్పవచ్చన్నారు. ప్రజల్లో ఆందోళన కలిగించేలా విపక్షాల వ్యాఖ్యలు ఉన్నాయని, జనగణన ఎందుకు చేపట్టలేదని అఖిలేశ్ ప్రశ్నిస్తున్నారు. ఆ పక్రియ ఇప్పటికే మొదలైందన్న విషయం గుర్తించాలి. ప్రస్తుతం ఇళ్ల గణన జరుగుతోంది. ఇళ్లకు ఎలాంటి జాతి ఉండదు. సమాజ్‌వాదీ పార్టీ ఇళ్లకు కూడా జాతిని ఆపాదిస్తోంది. వ్యక్తుల జనగణన జరిగిన సమయంలోనే జాతి ప్రస్తావన ఉంటుందని కేంద్ర మంత్రి కౌంటర్ ఇచ్చారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లును సమాజ్‌వాదీ, ఎంఐఎం పార్టీలు వ్యతిరేకించాయి. దక్షిణాది ప్రాంతాలకు ప్రాతినిధ్యం లేకుండా ఈ బిల్లు చేస్తుందన్నారు. ఈ సవరణలు రాజ్యాంగ విరుద్ధమని, అవి శాండ్‌విచ్ బిల్లులని డీఎంకే ఆరోపించింది.మహిళా రిజర్వేషన్, రాజ్యాంగ సవరణ బిల్లులపై లోక్‌సభలో సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్, హోం మంత్రి అమిత్ షాల మధ్య వాడీవేడి చర్చ జరిగింది. ఈ పక్రియను జనగణనతో ప్రారంభించాలని అఖిలేశ్ యాదవ్ తొలుత సూచించారు. కులగణనను కేంద్రం పట్టించుకోవట్లేదని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్‌పై కేంద్రం దూకుడులో అర్థం ఏమిటని ప్రశ్నించారు. 'మహిళా రిజర్వేషన్ల అమలుపై కేంద్రం ఎందుకు అంత తొందర ప్రదర్శిస్తోంది. మొదటగా జనగణనతో ఈ పక్రియను స్టార్ట్ చేయాలి' అని ఆయన అన్నారు. మహిళా రిజర్వేషన్‌కు తన పార్టీ పూర్తి మద్దతు ఇస్తోందని ఆయన పునరుద్ఘాటించారు. కానీ డీలిమిటేషన్ ద్వారా రిజర్వేషన్ అమలును వ్యతిరేకిస్తున్నామని అన్నారు.ఈ వాదనపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఘాటుగా స్పందించారు. 'దేశంలో ప్రస్తుతం జనగణన ప్రారంభమైంది. ఆ తరువాత కుల ఆధారిత సెన్సెస్ కూడా ఉంటుంది. ప్రస్తుతం గృహ గణన జరుగుతోంది. ఇళ్లు కులాల వారీగా ఉండవు. కుదిరితే ఇళ్లకు కూడా సమాజ్‌వాదీ పార్టీ కులాన్ని జోడిస్తుంది. కులగణనతో పాటు జనగణన జరుగుతుందని నేను సభకు హామీ ఇస్తున్నాను' అని హోం మంత్రి అమిత్ షా అన్నారు.

## చారిత్రక ఘట్టానికి శ్రీకారం చుట్టిన కేంద్రం

(మొదటిపేజీ తరువాయి)


సమావేశమైంది. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లకు తుది రూపం ఇచ్చేందుకు, డీలిమిటేషన్ ద్వారా నియోజకవర్గాలను పెంచేందుకు, పునర్విభజించేందుకు కేంద్ర ప్రభుత్వం 3 బిల్లులను లోక్‌సభ ముందుకు తీసుకొచ్చింది. ఉదయం 11 గంటలకు లోక్‌సభ ప్రారంభమైన తర్వాత.. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్, హోంమంత్రి అమిత్ షా వీటిని ప్రతిపాదించారు. అనంతరం వీటిని సభలో ప్రవేశపెట్టేందుకు చర్చ చేపట్టారు. ఈ బిల్లులను వ్యతిరేకించిన విపక్షాలు.. డివిజన్ ఓటింగ్‌కు పట్టుబట్టాయి. అందుకు స్పీకర్ ఓం బిర్లా సమ్మతించారు. డివిజన్ ఓటింగ్ నిర్వహించగా.. బిల్లును ప్రవేశపెట్టేందుకు మద్దతుగా 251 ఓట్లు పోలయ్యాయి. 185 మంది దీనికి వ్యతిరేకంగా ఓటేశారు. మెజార్టీ సాధించిన అనంతరం మధ్యాహ్నం 12 గంటల సమయంలో కేంద్రం ఈ మూడు బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టింది. డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు చేసే బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాల పునర్విభజనకు అవకాశం కల్పించే బిల్లులను ఒకేసారి పరిశీలించి, ఆమోదించేలా లోక్‌సభ నిబంధన 66లోని ప్రొవైజోను సస్పెండు చేసి అనుమతించాలని కోరుతూ కేంద్ర మంత్రి మేఘ్‌వాల్ తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ బిల్లులు రాజ్యాంగ సవరణ బిల్లుతో ముడిపడి ఉన్నందున అనుమతించాలని అందులో కోరారు. ఈ బిల్లులపై చర్చకు స్పీకర్ ఓం బిర్లా అనుమతించారు. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు వీటిపై ఓటింగ్ నిర్వహించ నున్నట్లు సభాపతి తెలిపారు. ఈ మూడింటిలో లోక్‌సభ సీట్లను 550 నుంచి గరిష్ఠంగా 850కి పెంచడంతో పాటు 2011 జనాభా లెక్కల ప్రకారమే దేశంలో డీలిమిటేషన్ పక్రియ చేపట్టే 131వ రాజ్యాంగ సవరణ బిల్లు, లోక్‌సభ- అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనకు అవసరమైన డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటుకు సంబంధించిన మరో బిల్లు ఉన్నాయి. వీటిని కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ ప్రవేశపెట్టారు. ఇక, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాల పునర్విభజనకు అవకాశం కల్పించే ఇంకో బిల్లును హోంమంత్రి అమిత్ షా సభ ముందు ఉంచారు. వీటిపై లోక్‌సభలో సుదీర్ఘంగా చర్చించనున్నారు. ప్రధాని మోదీ ఈ సాయంత్రం లోక్‌సభలో ప్రసంగిస్తారు. ఇందులో ఒకటి రాజ్యాంగ సవరణ బిల్లు. మిగతా రెండూ చట్టపరమైన బిల్లులు. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే మూడింట రెండొంతుల మెజారిటీ కావాలి. మిగతా రెండింటికీ సాధారణ మెజారిటీ సరిపోతుంది. ప్రస్తుతం లోక్‌సభలో ఉన్న 540 మంది సభ్యుల్లో 2/3వ వంతు మెజారిటీతో రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే 360 మంది సభ్యుల మద్దతు అవసరం. అధికారిక ఎన్డీయే కూటమికి 292 మంది సభ్యుల మద్దతు ఉంది. బిల్లు ఆమోదానికి మరో 68 మంది మద్దతు అవసరం. డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని చెబుతున్న ఇండియా కూటమి ఆ బిల్లుకు వ్యతిరేకంగా ఓటేస్తామని చెప్పడంతో రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదంపై ఉత్కంఠ నెలకొంది.

## నిప్పుల కొలిమిలా తెలుగు రాష్ట్రాలు

**రోజురోజుకూ పెరుగుతున్న ఎండల తీవ్రత**

**భానుడి భగభగలతో ఇంటికే పరిమితం అయిన జనం**

**పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ**





**హైదరాబాద్/అమరావతి, ఏప్రిల్16(ప్రజా ప్రతిభ):** ఎండల తీవ్రతతో తెలుగు రాష్ట్రాలు నిప్పుల కొలిమిగా మారాయి. గత నెల రోజులుగా ఆయా ప్రాంతాల్లో విభిన్న వాతావరణం చోటు చేసుకుంది. కొన్నిచోట్ల అకాల వర్షాలు, పలుచోట్ల వడగళ్ల వర్షం, చూసాం. ఇప్పుడు ఉన్నట్టుండి వడగాడ్పులు చప్పుడు వింటున్నాం. భానుడి భగభగలతో జనం మిట్ట మధ్యాహ్నం బయటకు వెళ్ళ లేక ఉన్న చోటనే ఇంట్లోనో, కార్యాలయంలోనో ఉండిపోతున్నారు. తెలంగాణలో అన్ని జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. తెలంగాణ వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. పలు జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఈ నేపథ్యంలోఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్‌తో పాటు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. రానున్న మూడు రోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమేపి ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. మూడు రోజులు పలు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని, ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసిన జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల మేర నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం అవకాశం ఉందని పేర్కొంది. కొన్ని ప్రాంతాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. ఎండ వేడిమి నుండి తట్టుకోలేని పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఇప్పటికే రోడ్లు నిర్మానుష్యంగా ఉన్నాయి. ఏప్రిల్ 19 నుంచి మే 31 వరకు ప్రత్యేక వాతావరణం చూస్తామని ఈ కారణంగా కొన్ని కఠినమైన పరిస్థితులు ఎదురవుతా యని వాతావరణ శాఖ అలర్ట్ చేసింది. వడగాలులు సాధారణ రోజుల కన్నా ఎక్కువ ప్రభావం చూపుతాయి. ఆంధ్రప్రదేశ్‌లోని తీర ప్రాంతమైన కోస్తా జిల్లాల్లో వడగాలు పలు ప్రభావం నుంచి బయటపడే ఆలోచన చేయాల్సి ఉంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో కనీసం ఐదుగురు వడగాల్పులకు మృతి చెందినట్లు తెలుస్తోంది. ఉష్ణోగ్రత 45 డిగ్రీల నుండి 55 డిగ్రీల వరకు అత్యధిక వేడిమి ఉంటుందనే హెచ్చరికల నేపథ్యంలో డాక్టర్లు, శాస్త్రజ్ఞులు సైతం మానవ సహిత జీవజాలాన్ని, జంతు జాలాన్ని వేడివాతావరణంలో ఎలా రక్షించుకోవాలో, సూచిస్తున్నారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటలకు ఎవరూ బయటకు వెళ్లకూడదని వాతావరణశాఖ హెచ్చరించింది. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉక్కపోత అధికం గా ఉంటుందని, గాలిలో తేమ శాతం తగ్గిపోవడం వల్ల వడ దెబ్బ తగిలే అవకాశం ఉంది. వేసవి ఉష్ణోగ్రతలు 35డిగ్రీల నుంచి 40 డిగ్రీల వరకు ఉన్నప్పుడు బయట ఎక్కువసేపు తిరిగే వారిలో డీహైడ్రేషన్, తలనొప్పి, తల తిరగడంవంటి సమస్యలు తలెత్తే అవకాశాలు ఉంటాయి. ఎండల ధాటి 40-45 డిగ్రీలకు చేరుకుంటే, ప్రమాద స్థాయి మరింతగా పెరుగుతుంది. గడచిన పదేళ్లలో తెలుగు రాష్ట్రాల్లో సగటు గరిష్ఠఉష్ణోగ్రతలు 40 డిగ్రీల కంటే ఎక్కువగానే నమోదవుతున్నాయి. విజయవాడ, కర్నూలు, రామగుండం, భద్రాచలం వంటి కొన్ని ప్రాంతాల్లో వేసవి సగటు గరిష్ఠ ఉష్ణోగ్రతలు 45-47డిగ్రీల వరకు కూడా నమోదవుతున్నాయి. అందువల్ల గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలను తాకినప్పటి నుంచి తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించడం మంచిది. ఎల్నినో కాస్త ముందే పలుకరించినా భూమధ్య రేఖ వెంబడి పసిఫిక్ మహా సముద్రం వేడెక్కుతుంది. చివరిసరిగా ఎల్నినో పరిస్థితులు 2023లో ఏర్పడ్డాయి. ఈ ఏడాదిరుతుపవనాల సమయంలో అత్యల్ప వర్షపాతం నమోదవుతుందని వాతావరణశాఖ చెబుతోంది. ఎల్నినో ప్రభావంతో దేశంలో నీటి వనరులకు కొరత ఏర్పడుతుంది.

## ఇంటర్ ఫలితాల్లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సోషల్ వెల్ఫేర్ కాలేజీ విద్యార్థినిల ప్రతిభ



శృంగవరపుకోట ఏప్రిల్ 16. ( ప్రజా ప్రతిభ -ఎం.రమణ )

కొత్తవలస మండలంలో గల ప్రగతి జూనియర్ అండ్ డిగ్రీ కాలేజ్ లో కోమటి సౌమ్య, జన్ని మీనాక్షి సెకండ్ ఇయర్ ఇంటర్మీడియట్ చదువుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 16వ తేదీన ప్రకటించిన ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ ఫలితాల్లో దత్తిరాజేరు గ్రామము దత్తిరాజేరు మండలం కు చెందిన కోమటి సౌమ్య, సెకండ్ ఇయర్ ఇంటర్లో ఎంపీసీ గ్రూపులో 1000 /974 మార్క్స్ మరియు అనంతగిరి మండలము దండబూడి గ్రామానికి చెందిన మీనాక్షి సెకండ్ ఇయర్ ఇంటర్ గ్రూప్ ఫలితాల్లో బైపిసి 1000/913 గాను మార్కులు సాధించారని, వీరు ప్రగతి జూనియర్ అండ్ డిగ్రీ కాలేజ్ ఎంపీసీ, బైపీసీ గ్రూప్స్ టాపర్స్ గా నిలిచారని, కొత్తవలస ఏపీ సోషల్ వెల్ఫేర్ విద్యార్థినిల కాలేజ్ హాస్టల్ వార్డెన్ విజయనిర్మల పత్రికా పరంగా తెలియజేశారు

# ఈద్గా కూల్చివేత

**- బనగానపల్లె పట్టణం ఎస్సార్బీసీ కాలనీలో కల ఈద్గా ను రెండు రోజుల క్రితం టిడిపి నాయకులు కూల్చి**





నంద్యాల, ఏప్రిల్ 16,(ప్రజా ప్రతిభ )

సంఘటన స్థలానికి వెళుతున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ని వెళ్లకుండా పోలీస్ లు అడ్డుకున్నారు.బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నివాసం వద్ద ఉద్రిక్త పరిస్థితి.ఏర్పడింది.కాటసాని రామిరెడ్డి గారికి నోటీసులు అందచేసి హౌస్ అరెస్ట్ పోలీసులు చేసినారు.కూల్చివేసిన ఈద్గాను సందర్శించడానికి వెళుతుంటే పోలీసులు అడ్డుపడ్డరు.ఈద్గాను కూల్చివేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారు అని పోలీసుల పనితీరుపై బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు.ముస్లింలకు సంబంధించిన ధార్మిక ఆధ్యాత్మిక కేంద్రాలను కూల్చివేస్తున్న కూటమి ప్రభుత్వం.కూటమి ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం ఉందా అని అన్నారు.కూటమి ప్రభుత్వంలో ముస్లింలకు జరుగుతున్న అన్యాయానికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు.పాల్గొన్న అవుకు మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి గారు ,వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి అబ్దుల్ ఖైర్, వైఎస్ఆర్సిపి రాష్ట్ర మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి అత్తర్ జాహిద్ హుస్సేన్, బనగానపల్లి పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు అబ్దుల్ ఫైజ్,ఎంపిటిసి తాహెర్ ,వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి అంబటి రవికుమార్ రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి అనిల్, బనగానపల్లె కార్పెంటర్స్ అసోసియేషన్ మహమ్మద్ హుస్సేన్, పెద్దన్న, గాజులవలి, మెకానిక్ అబెద్, గౌండా కలాం, గౌండా మహబూబ్ బాషా,గౌండా వలి,అఖిల్,సుదర్శన్, వైఎస్ఆర్సిపి మైనార్టీ నాయకులు, కార్యకర్తలు

## ఉపాధి హామీ పనులో ముఖ హాజరు కష్టాలు

**- సిగ్నల్ లేక అవస్థలుపడుతున్న ఉపాధి కూలీలు**



ఆలూరి జిల్లా/ దుంబ్రిగూడ, ఏప్రిల్ 16(ప్రజా ప్రతిభ)

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న గసబ మాజీ సర్పంచ్ పాంగి. సురేష్ కుమార్ -ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులో ముఖ హాజరు రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతంలో సిగ్నల్ లేక కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారనీ తెలిపారు.సిగ్నల్ లేక కూలీలు పడుతున్న ఇబ్బందులను అడిగితెలుసుకున్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నూతన ఉపాధి చట్టం (జీ రాంజీ)చట్టం తీసుకొని రావడంతో ఉపాధి కూలీల కష్టాలు పెరిగిందని ఆందోళన చెందారు. ఉపాధి చట్టం మార్పు వెనకాల కుట్ర ఉందని ఆరోపించారు. భూస్వాములు, పెట్టుబడి దారుల ప్రయోజనం కోసమే జీరాంజీ చట్టం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తీసుకొని వచ్చిందని చెప్పారు. ఉపాధి కూలీల వేతనాలు సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు.అలాగే పని ముట్లు అందించాలని,పని ప్రదేశంలో తగు జాగ్రత్తలు చేపట్టాలని కోరారు.

# జనగణనతోనే అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన

**ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి**





శృంగవరపుకోట ఏప్రిల్ 16.(ప్రజా ప్రతిభ - ఎం.రమణ )

దేశాభివృద్ధిలోను, సంక్షేమ పథకాల రూపకల్పనలోను జనగణన ప్రక్రియ అత్యంత కీలకమని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. గురువారం ఎల్.కోట మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో ఆమె 'జనగణన' కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక తహశీల్దార్ (ఎమ్మార్వో) మరియు ఎంపీడీఓ సమక్షంలో ఆమె తన వివరాలను ఆన్‌లైన్ ద్వారా 'సెల్ఫ్ ఎన్రోల్మెంట్' (స్వయం నమోదు) చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి పౌరుడి వివరాలు ప్రభుత్వ రికార్డుల్లో ఉండటం వల్ల భవిష్యత్తులో పథకాల అమలు మరింత పారదర్శకంగా మారుతుందన్నారు. ఈ నెల 30వ తేదీ వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని, నియోజకవర్గ ప్రజలందరూ బాధ్యతగా తమ వివరాలను నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో తహసీల్దార్ టీ రమేష్, ఎంపీడీవో, ఎల్ కోట మండల పార్టీ అధ్యక్షుడు కరెడ్ల ఈశ్వరరావు, ఖాసాపేట మాజీ సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు, వేపాడ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోట్యాడ రమణమూర్తి, తూర్పటి రామారావు, పిన్నింటి రమేష్ నాయుడు, ముచ్చర్ల అప్పలరాజు, అల్లాడ ఎర్ని బాబు, బొబ్బిలి రమణ కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# న్యూక్లియస్ కళాశాల ప్రభంజనం






నంద్యాల,ఏప్రిల్ 16, (ప్రజాప్రతిభ )


గురువారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో న్యూక్లియస్ కళాశాల ప్రపంచం సాధించింది సీనియర్ ఎంపీసీ విభాగంలో వెయ్యిమార్కుల కు గాను బి పూజిత,దరని లక్ష్మి 989 మార్కులు, డి భాను 987, జి తన్మయిరెడ్డి 986,ఎస్ అశ్వక్ 985,ఎస్ అబ్దుల్ వహీద్,వి వెంకట నాగ తేజ, సి మధు సాహితీ 982, మార్కుల సాధించారు.మొత్తం మీద ఎంపీసీ విభాగంలో 980 మార్కులు పైగా పదిమంది విద్యార్థులు సాధించారు. సీనియర్ బైపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను ఎస్ రంసియా 985, బి మౌనిక 982, కే సురేష్ 978,దనుష్క 976,మార్కులు సాధించారు. మొత్తం మీద 970కి పైగా మార్కులు ఎనిమిది మంది విద్యార్థులు సాధించారు. సీనియర్ ఎం ఈ సి విభాగంలో 1000 మార్కులకు గాను ఆర్పి ఉత్తేజ 965 ఎస్ రోషిని 984 మార్కులు సాధించారు. సీనియర్ సిఇసి విభాగంలో 1000 మార్కులకు గాను సిఎల్ఆర్ గాయత్రి 950 మార్కులు సాధించారు ఈ విధంగా అత్యధిక మార్కులు కై చేసిన విద్యార్థులను కళాశాల అధ్యాపకులును నాన్ టీచింగ్ సిబ్బందిని కళాశాల కరస్పాండెంట్ మురళీధర్ రెడ్డి డైరెక్టర్ వాసుదేవ రెడ్డి అభినందించారు. జూనియర్ ఎంపీసీ భాగంలో అత్యధికంగా బీదరని మరియు కే సాయి ధరణి 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించారు. జి పూజిత,టీ నవిత కుమార్, ఎస్ అలీషా, ఎం పౌలు చక్ర 465 మార్కులు సాధించారు. మొత్తం మీద 31 మంది విద్యార్థులు 460 పై మార్కులు సాధించారు మొత్తం మీద ఎంపీసీ భాగంలో 84 మంది విద్యార్థులు 450 మార్కులు సాధించారు. జూనియర్ బైపీసీ విభాగంలో ఎస్ ఫౌజియా, సయ్యద్, సన, 450 మార్కులకు గాను 451 మార్కులు సాధించారు.

# పోలవరంలో జనగణన-2027 కార్యక్రమానికి శ్రీకారం

**- పోలవరం నియోజకవర్గంలో గృహ గణన కార్యక్రమ ప్రారంభం**

**- ఐటీడీఏ కార్యాలయంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభం**

**- స్వీయ గణనకు ఆన్‌లైన్ నమోదు సౌకర్యం**



**పోలవరం ప్రతినిధి, ఏప్రిల్ 16 (ప్రజా ప్రతిభ) :**

భారత జనగణన--2027 కార్యక్రమానికి సంబంధించి గృహ జాబితా మరియు గృహ గణన ప్రక్రియను పోలవరం నియోజకవర్గంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఐటీడీఏ కార్యాలయంలో అధికారికంగా ప్రారంభించారు. జనగణన ప్రక్రియను సక్రమంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో భాగంగా జీలుగుమిల్లి తాసిల్దార్ వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఫోన్ ద్వారా స్వీయ గణన నమోదు ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనగణన దేశ అభివృద్ధికి అత్యంత కీలకమని, ప్రభుత్వ విధానాల రూపకల్పనలో ఇది ప్రధాన పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి కుటుంబం నిజమైన, ఖచ్చితమైన సమాచారాన్ని అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్రవ్యాప్తంగా 2026 మే 1 నుండి 30 వరకు గృహ గణన కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. అలాగే 2026 ఏప్రిల్ 16 నుండి 30 వరకు ప్రజలు స్వీయ గణన విధానం ద్వారా తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. ఇందుకు ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్‌సైట్ మరియు క్యూఆర్ కోడ్ ద్వారా నమోదు చేసుకోవచ్చని సూచించారు.ప్రజలు కుటుంబ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, అవసరమైన పత్రాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని, గణన సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని ఎమ్మెల్యే సూచించారు. ఏవైనా సందేహాల కోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ 1855ను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీఓ రాములు నాయక్, డిటి పెద్దిరాజు, రెవెన్యూ సిబ్బంది, ఇతర అధికారులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పోలవరం నియోజకవర్గంలో భారీ జాబ్ మేళా


**- 1315 మందికి పైగా ఉద్యోగావకాశాలు కల్పించే జాబ్ మేళా**

**- 16కి పైగా ప్రముఖ కంపెనీల పాల్గొనడం**

**- 18--35 ఏళ్ల యువతకు మంచి అవకాశం**

జీలుగుమిల్లి, ఏప్రిల్ 16 (ప్రజా ప్రతిభ) :

పోలవరం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు భారీ జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏప్రిల్ 17వ తేదీన (శుక్రవారం) ఈ జాబ్ మేళా నిర్వహించబడనుంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్యాలయంలో జాబ్ మేళా కరపత్రాన్ని విడుదల చేసిన ఎమ్మెల్యే, ఈ కార్యక్రమం ద్వారా స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ మేళాలో 16కి పైగా ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొని సుమారు 1315 మందికి పైగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు.పదో తరగతి నుండి పీజీ, బీటెక్, ఐటీఐ, ఫార్మసీ తదితర అర్హతలు కలిగిన 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల అభ్యర్థులు ఈ మేళాకు అర్హులని వివరించారు. నియోజకవర్గంలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు తమ బయోడేటా, విద్యార్హత సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులు వెంట తీసుకురావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9652503799, 9666322032 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు. కమాండ్ కంట్రోల్ నంబర్లు 9988853335, 8712655686, 8790118349, 8790117279 ద్వారా కూడా సమాచారం పొందవచ్చని వెల్లడించారు.



## గన్నెల గ్రామంలో త్రాగునీటి సమస్య పై

# ఐటిడిఏ. పిఓ. ఆదిత్య వర్మ పరిశీలన







**అరకులోయ, ఏప్రిల్ 16 ( ప్రజా ప్రతిభ):**

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకువేలి మండలం గన్నెల పంచాయితీ గన్నెల గ్రామం లో నెలకొన్న తాగునీటి సమస్యను ఐక్య ప్రాజెక్ట్ అధికారి ఆదిత్య వర్మ ఐఏఎస్ స్వయంగా పరిశీలించారు గ్రామంలో సరైన త్రాగునీరు అందుబాటులో లేకపోవడంతో గ్రామస్తులు కాలుష్యంతో కూడిన మురికి నీటిని వినియోగిస్తున్నారని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు దీనిపై స్పందించిన ప్రాజెక్ట్ అధికారి వెంటనే సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి ఆర్డబ్ల్యూఎస్ గ్రామీణ సరఫరా విభాగం అధికారులకు సమాచారం అందించారు. స మాచారం త్వర తగితన. విస్కరించి గ్రామస్తులకు శుద్ధమైన తాగు నీరు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు గ్రామంలో నీటి సమస్యను త్వరలోనే పరిస్కారం అవుతుందని ఆశభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో. గన్నెల ప్రాథమిక ఆరోగ్య సిబంది ఆమలగూడ పెసా క్లస్టర్. కార్యదర్శి ఎస్. గురుమూర్తి. వైఎస్ఆర్సిపి. పంచాయతీ కమిటీకార్యదర్శి. శెట్టి ఆనందరావు. ముప్పిడి కోటి. శెట్టి.అప్పాలు. బాలరాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామరాజు జిల్లా జోన్-2 నుండి తొలగించాలి

- పాడేరు డివిజన్‌ను జోన్-1లో చేర్చాలి.
- రాష్ట్ర ప్రభుత్వం తక్షణం క్యాబినెట్‌లో తీర్మానం చేసి కేంద్రానికి సమర్పించాలని డిమాండ్?
- పొద్దు బాలదేవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదివాసి గిరిజన సంఘం.

**అరకులోయ, ఏప్రిల్ 16 ( ప్రజా ప్రతిభ):**

అల్లూరి సీతారామరాజు జిల్లాను జోన్-1 లోనే విలీనం చేయాలని రాబోయే ఆంధ్ర రాష్ట్ర కేబినెట్ సమావేశంలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేశారు.ఇటివల కేంద్ర ప్రభుత్వం జోనల్ వ్యవస్థ గెజిట్ జారీ చేసిందని అల్లూరి సీతారామరాజు జిల్లా ఏర్పాటు తరువాత జోన్-1లో ఉన్న పాడేరు డివిజన్‌ను జోన్-2లోకి మార్చడం అత్యంత తపిదమైన నిర్ణయమని జిల్లా విభజనకు ముందు నుండి జోన్-1లో ఉన్న పాడేరు డివిజన్‌ను తరువాత జోన్-2లో చేర్చి కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడం ఆదివాసీ ప్రజల హక్కులకు ప్రతికూలమని ఇప్పటికే చాలా సార్లు రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా, కేంద్రం ఆదివాసీ ప్రాంతాల 5వ షెడ్యూల్ భూములను విభజించడం ద్వారా ప్రజా హక్కులు, చట్టాలను రక్షించే కీలకమైన సాంవిధానిక నిబంధనలను ఉల్లంఘించిందని ఇది కేంద్ర ప్రభుత్వానికి తగిన చర్య కాదని ఐదవ షెడ్యూల్ నుంచి ఆరవ షెడ్యూల్‌కి ఆదివాసి ప్రాంతాలను మార్చాలని ఇప్పటికే ఆదివాసీ ఉద్యమ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి వాటిని పట్టించుకోని కేంద్, రాష్ట్ర ప్రభుత్వాలు అడ్డగోలుగా జోనల్ వ్యవస్థ పేరుతో ఆదివాసీ ప్రాంతాల్లో ఇతర ప్రాంతాల వారికి స్థానికత పేరుతో 95శాతం ఉద్యోగం కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని ఐదవ షెడ్యూల్ స్ఫూర్తి దెబ్బతీస్తుందని ఇప్పటికే 1/70 చట్టాలు నిర్వీర్యం అవుతున్నాయని టూరిజం పేరుతో బడా కార్పొరేట్ కంపెనీలంతా ఏజెన్సీ పై దృష్టి పెట్టి అడ్డగోలుగా ప్రభుత్వ భూములను ప్రజలు భూములను కొల్లగొడుతున్నారని మరో పక్క ఉపాధి ఉద్యోగ అవకాశాలు స్థానిక ఆదివాసులు కోల్పోతున్నారని ఆదివాసీ ప్రాంతాల హక్కులు చట్టాలు పరిరక్షణ కోసం పాడేరు అల్లూరు జిల్లాను జోన్-1 కొనసాగించవలసిన అవసరం ఉందని కూటమి ప్రభుత్వం 100% ఉద్యోగ ఉపాధ్యాయ రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పిన హామీ కూడా నేటి




నెరవేర్చకపోవడం ఆదివాసీ ప్రజల్లో మరి అంత నిరాశ, నిస్పృహకు దారితీస్తుందని ప్రభుత్వాలు ఉన్న చట్టలు రక్షించలేక అమలు చేయలేక వాటిని బలహీనంపరిచే కుట్రలకు పూనుకోవడం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు తగదన్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లాను జోన్-1లోనే ఉంచి, జోన్-2 నుండి తొలగించాలని వచ్చే క్యాబినెట్ సమావేశంలోనే పాడేరు జిల్లాను జోన్-1లో ఉంచేలా తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వానికి వెంటనే సమర్పించాలని ఆదివాసీ ప్రాంతాల్లో 5వ షెడ్యూల్ హక్కులను కాపాడటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి వ్యక్తిగత బాధ్యత తీసుకోవాలని ఈ అంశాలు ఆదివాసీ ప్రజల భూహక్కులు, సామాజిక-ఆర్థిక అభివృద్ధి మరియు సంవిధానిక రక్షణకు సంబంధించినదని రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి సానుకూల చర్యలు తీసుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేశారు.

## మన్యాన్ని కబళిస్తున్న మైనింగ్ మాఫియా

- అధికారుల తీరుపై మండిపడ్డ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను



**పోలవరం జిల్లా బ్యూరో :ఏప్రిల్ 16(ప్రజా ప్రతిభ )**

ఏజెన్సీ ప్రాంతంలో మైనింగ్ మాఫియా ఆగడాలు పెరిగిపోతున్నాయని, స్థానిక రెవెన్యూ మైనింగ్ అధికారుల అండదండలే కారణమని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను తీవ్రంగా ఆరోపించారు.గురువారం రంపచోడవరంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారుల ద్వంద్వ వైఖరిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. గత 15 ఏళ్లుగా చుప్పరిపాలెంలో నిబంధనలకు విరుద్ధంగా గ్రానైట్ క్వారీలు కొనసాగుతున్నప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక కారణాలపై ప్రశ్నించారు.ముడుపులు అందిన చోట ఒకలా, అందనప్పుడు మరోలా వ్యవహరించడం అధికారులకు అలవాటైందని ఆయన మండిపడ్డారు. నరసాపురం నల్లరాయి క్వారీల విషయంలో 'పెసా' చట్టాలు, గ్రామసభ తీర్మానాలను పక్కన పెట్టి అక్రమంగా కార్యకలాపాలు కొనసాగిస్తున్నారని మండిపడ్డారు.మైనింగ్ కారణంగా పంట పొలాలు నాశనం అవుతున్నాయని, పేలుళ్ల ధాటికి ఇళ్లు బీటలు వారుతున్నాయని, దీంతో ఆదివాసీలు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు మామూళ్లు అందితే నిబంధనల ఉల్లంఘనలు ఉన్నా అన్నీ సక్రమంగా ఉన్నట్లు తప్పుడు నివేదికలు ఇస్తున్నారని, ముడుపులు తగ్గితే కొంతమందితో పిటిషన్లు వేయించి నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు.షెడ్యూల్ ప్రాంత చట్టాలను ఉల్లంఘిస్తూ సాగుతున్న అక్రమ మైనింగ్‌పై ప్రభుత్వం తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని కుంజా శ్రీను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలొ జిల్లా నాయకులు బొరగ గంగరాజు, డివిజన్ కోఆర్డినేటర్ పీత ప్రసాద్, బల్లెం గంగాభవాని, బాపి రాజు, కాకురి రాంబాబు, శివాజీ, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో దిండి వెంకటేశ్వర ఆధ్వర్యంలో చలివేంద్రం






**గోకవరం ఏప్రిల్ 16 (ప్రజా ప్రతిభ న్యూస్)**



గోకవరం మండలం కొత్తపల్లి గ్రామంలో కామరాజుపేట రోడ్ లో గల వినాయకుడు గుడి వద్ద టిడిపి సీనియర్ నాయకులు దిండి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈరోజు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని చల్లా రాజ్యలక్ష్మి అన్నారు.. ఈ విషయంపై దిండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ. ఈ వినాయకుడు గుడి..కామరాజుపేట సూరంపాలెం కొత్తపల్లి వెళ్లే రోడ్లకు మధ్యలో ఉంటుందని.. అటుగా వెళ్లే బాటసారులు మండు వేసవి కావడం వల్ల ఆ గుడి దగ్గరకు వచ్చి కాసేపు సేదతీరి దాహం తీర్చుకొని వెళతారని. దాహార్తుల దాహం తీర్చడానికి ఈ గుడి దగ్గర చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు..ఈ కార్యక్రమంలో. (42 భూత్ ఇంచార్జ్ )ముని వెంకట్రావు. దిండి సూరిబాబు. మేడిపూడి బుజ్జి.దిండి ప్రసాద్ రావు.జనసేన నాయకులు పువ్వల రాజువడ్డే ఆనంద్ మెడబోయిన ఎంకన్న.దిండి బాబురావుతదితరులు పాల్గొన్నారు

## రకు నూతన ఎస్సైను కలిసినదండకారణ్య విమోచన సమితి డిఎల్ఓ కొర్రా ప్రసన్న కుమార్

**అరకులోయ, ఏప్రిల్ 16 ( ప్రజా ప్రతిభ):**





మండల కేంద్రంలోని నూతన సబ్ఇన్స్పెక్టర్ టి. మల్లేశ్వరరావు బాధ్యతలు స్వీకరించిన వెంటనే దండకారణ్య విమోచన సమితి డిఎల్ఓ కొర్రా ప్రసన్న కుమార్ పూల బొకేలు అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు.నూతన ఎస్ఐ మాట్లాడుతూ, "మండలాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా నేరుగా లేదా ఫోన్ ద్వారా సంప్రదించవచ్చు" అని ప్రజలకు హామీ ఇచ్చారు. మండలంలో మాదకద్రవ్యాల నిర్మూలన, వివిధ సమస్యల పరిష్కారం, స్టేషన్‌లో వచ్చిన ఫిర్యాదులపై ఇరు వర్గాలను సమన్వయం చేసి త్వరితంగా సమస్యలు పరిష్కరించడం కోసం అల్లూరి జిల్లా పోలీస్ అధికారుల ఆదేశాల మేరకు, స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సూచనలతో ముందుకు సాగుతానని తెలిపారు. శాంతి భద్రతలు కాపాడటంతో పాటు రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి, రోడ్డు ప్రమాదాలు జరగకుండా అందరి సహకారం కావాలని కోరారు.

## కమలబంధలో ఫేషియల్ అటెండెన్స్ కష్టాలు







**ఆలూరి జిల్లా/ దుంబ్రిగూడ, ఏప్రిల్ 16(ప్రజా ప్రతిభ)**

అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారుమూల గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలకు ఫేషియల్ అథెంటిఫికేషన్ విధానం ఇబ్బందులకు గురి చేస్తోంది. దుంబ్రిగుడ మండలంలోని సొవ్వ పంచాయితీ పరిధిలోని కమలబంధ గ్రామంలో కూలీలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నామని గురువారం ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం, మధ్యాహ్నం రెండు పూటలా ఫోటోలు తీయాల్సి రావడం, పని ప్రదేశంలో నెట్‌వర్క్ సమస్యల వల్ల ఫోటోలు సరిగా అప్లోడ్ కాకపోవడం ప్రధాన ఇబ్బందులుగా పేర్కొన్నారు. ఎండ తీవ్రత మధ్య ఈ ప్రక్రియ మరింత కష్టతరంగా మారిందని తెలిపారు. సాంకేతిక లోపాల కారణంగా పనికి వచ్చినా హాజరు నమోదు కాకపోవడం వల్ల వేతనాలు కోల్పోతున్నామని కూలీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం అమలు చేస్తున్న ఫేషియల్ అటెండెన్స్ విధానం స్థానంలో పాత హాజరు విధానాన్ని కొనసాగించాలని కోరుతున్నారు.అధికారులు ఈ సమస్యలను పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని కూలీలు విజ్ఞప్తి చేశారు.

## ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రథమస్తానం కైవసం చేసుకున్న దూరిపల్లి సునంద



**ఏప్రిల్ 16 రాజవొమ్మంగి (ప్రజాప్రతిభ న్యూస్)**

రాజవొమ్మంగి మండలం కొండలింగంపర్తి గ్రామానికి చెందిన ప్రతిభావంతురాలు దూరిపల్లి సునంద ఇంటర్మీడియట్ పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో గర్వకారణంగా నిలిచింది. వైరామవరం మండలంలోని గురుకుల పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన ఆమె, ఈ ఏడాది జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షల్లో 1000 మార్కులకు గాను 986 మార్కులు సాధించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 42 గురుకుల పాఠశాలల్లో ప్రథమ స్థానం కైవసం చేసుకుంది.ఈ విశిష్ట విజయాన్ని గుర్తించిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు విద్యార్థిని స్వగ్రామమైన కొండలింగంపర్తికి వెళ్లి ఆమెను ఘనంగా సన్మానించారు. సునందకు సాలువా కప్పి, పళ్ళు మరియు స్వీట్స్ అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దిరాజు, సునంద తన కళాశాలకే కాకుండా తల్లిదండ్రులకు, గ్రామానికి, మొత్తం మండలానికి మంచి పేరు తీసుకొచ్చిందని కొనియాడారు. ఆమె భవిష్యత్ విద్యాభ్యాసానికి అవసరమైన ఆర్థిక సహాయం అందించేందుకు తాను అన్ని విధాలుగా తోడ్పడతానని హామీ ఇచ్చారు. అదేవిధంగా, వెంటనే ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యుల సమక్షంలో అందజేశారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జట్టి మధు, మరి చర్ల గోపి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శబరి నదిలో గుర్తుతెలియని మృతదేహం



**వరరామచంద్రపురం, ఏప్రిల్ 16(ప్రజా ప్రతిభ ):**

పోలవరం జిల్లా విఆర్ పురం మండలం శబరినది బ్రిడ్జి సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఎస్ఐ సాదిక్ తెలిపారు. మృతుని వయస్సు సుమారు 30 నుంచి 35 ఏళ్ల మధ్య ఉంటుందని.. చింతపిక్క రంగు షర్ట్, ఖాకీ ప్యాంట్ ధరించి ఉన్నాడని వెల్లడించారు. నదిలో కొట్టుకొచ్చిన ఈ మృతదేహంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వివరాలు తెలిసిన వారు పోలీసులను సంప్రదించాలని కోరారు.

# అడవి గేదె దాడిలో గిరిజనుడు మృతి

మారేడుమిల్లి, ఏప్రిల్ 16(ప్రజా ప్రతిభ )



అడవి దున్న దాడిలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మారేడుమిల్లి మండలం ఉత్తలూరు గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఆదిరెడ్డి కొండ సమీపంలోని తన జఫ్రా తోటలో పని చేస్తుండగా ఆకస్మికంగా అడవి దున్న దాడి చేయడంతో ఆదిరెడ్డి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడని సీఐ నరేంద్ర ప్రసాద్ తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.ఇటీవల మారేడుమిల్లి మండలంలో అడవి దున్నలు మందలుగా సంచరిస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ హెచ్చరించారు.

# టిడిపి రాష్ట్ర కార్యదర్శి కన్నబాబుకు శుభాకాంక్షలు తెలిపిన ప్రెస్ క్లబ్ సభ్యులు



గోకవరం ఏప్రిల్ 16 (ప్రజా ప్రతిభ న్యూస్)

సుదీర్ఘ చరిత్ర కలిగిన తెలుగుదేశం పార్టీలో పార్టీ రాష్ట్ర కార్యదర్శిగాకృష్ణుని పాలెంగ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కన్నబాబు నియమితు లవడం పట్ల గోకవ రం ప్రెస్ క్లబ్ అభినందనలు తెలియజేసింది. తెలుగుదేశం పార్టీ అధికారంలో లేన ప్పుడు పార్టీ ప్రతిష్టత కోసశీకృషి చేసిన కన్నబాబు పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం పట్ల ప్రెస్ క్లబ్ సభ్యులు ఆయనకు గృహానికి వెళ్లి ఆయనకు బొ కే ఇచ్చిఅభినందనలు తెలియజేసా రు. భవిష్యత్తులో ఆయన తెలుగుదేశం పార్టీలో మరెన్నో ఉన్నత పదవులు సాధించాలని ప్రెస్ క్లబ్ సభ్యులుఆకాంక్షించారు

# ఘనంగా కందుకూరి వీరేశలింగం జయంతి వేడుకలు...






గోకవరం ఏప్రిల్ 16 (ప్రజా ప్రతిభ న్యూస్)

తూర్పుగోదావరి జిల్లా, జగ్గంపేట నియోజకవర్గం, గోకవరం గ్రామం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్దసంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి కందుకూరి వీరేశలింగం పంతులు గారి జయంతి వేడుకలువిశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆదేశాల మేరకురామసేన సభ్యులు, బీజేపీ నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. కందుకూరి వీరేశలింగం చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారుఈ కార్యక్రమంలో బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, కరిబండి వెంకటేశ్వరావు, పసల గణేష్, తాటికొండ సురేష్, నెల్లి శ్రీను, తుమ్మల బుజ్జి, గని రాజు, సోషల్ మీడియా కన్వీనర్ ఆదం మణికంత, సుబ్బారావు, రామసేన సిబ్బంది పాల్గొన్నారు

# రాష్ట్ర టిడిపి కార్యదర్శికి కన్నబాబుకి అభినందన వెల్లువ

## - పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తా : కన్నబాబు



గోకవరం ఏప్రిల్ 16 (ప్రజా ప్రతిభ న్యూస్)

ఏఎంసీ చైర్మన్ అడపా భరత్ కుమార్ సూరంపాలెం ప్రాజెక్టు చైర్మన్ ఉంగరాల రాము సొసైటీ చైర్మన్, సొసైటీ చైర్మన్ గాజంగం సత్తిబాబు, మండల పార్టీ అధ్యక్షులు పిల్లా అర్జున సారథి ,మాజీ జడ్పిటిసి పాలూరి బోసు బాబు, మండల ప్రధాన కార్యదర్శి గునిపే భరత్, తంటికొండ దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర. బదిరెడ్డి బాబి.దాసరి సీతారాం, మండిగ గంగాధర్ , ఉంగరాల గణేష్, మలిరెడ్డి సిరి,మండిగ బాలాజీ. సత్యం పెద్దబ్బులు, నారా ప్రసాద్, బాదంపూడి ప్రకాష్, మల్లి రెడ్డి శ్రీకృష్ణ. పైలా శ్రీనివాసరావు,సాలాపు నలమహారాజు. పోసిన ప్రసాద్. బదిరెడ్డి రవి, పోతబత్తుల శ్రీను, గెడ్డం బాబు, రాయవరపు శ్రీనివాసరావు,అల్లాడ అరుణ, మచ్చ మోహన్, పాలాటి శ్రీనివాసరావు, చోడిశెట్టి గోపీనాథ్ గుప్త, మార్త చిట్టిబాబు,చీకట్ల రాజు మొదలగు వారు పాల్గొన్నారు

# విజయోత్సవాల్లో అడివి శేష్ ఆనందం వ్యక్తం

రాజమహేంద్రవరం, ఏప్రిల్ 16 (ప్రజా ప్రతిభ) :




అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో, నిర్మాత సుప్రియ యార్లగడ్డ నిర్మించిన "డెకాయిట్" చిత్రం ఈ నెల 10న విడుదలై విశేష ప్రేక్షకాదరణ పొందుతున్న నేపథ్యంలో హీరో అడవి శేషు తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. చిత్రం విజయయాత్రలో భాగంగా ఆయన గురువారం రాజమండ్రి విచ్చేశారు.స్థానిక షెల్టన్ హోటల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో అడివి శేష్ మాట్లాడుతూ, "డెకాయిట్" తన సినీ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ఓపెనింగ్స్ సాధించిన చిత్రంగా నిలిచిందని తెలిపారు. ప్రస్తుతం ఈ విజయాన్ని ఆస్వాదిస్తున్నానని, రెండు కళాశాలలు మరియు రెండు థియేటర్లలో అభిమానులతో కలిసి సినిమా వీక్షించడం ఎంతో ఆనందంగా ఉందని చిత్రాన్ని ఆదరించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు.
గతంలో "హిట్-2", "మేజర్" చిత్రాల విజయాల తర్వాత కూడా మొదటిసారిగా రాజమండ్రిలోనే వేడుకలు జరుపుకున్నానని, ఇప్పుడు "డెకాయిట్" విజయోత్సవాలను కూడా ఇక్కడే నిర్వహించడం ప్రత్యేకంగా, ఆనవాయితీగా అనిపిస్తోందని అన్నారు. ఈ చిత్రం ప్రేక్షకులను నవ్వించి, కవ్వించి, భావోద్వేగాలకు గురిచేసిందని, కొన్ని థియేటర్లలో తనే స్వయంగా ప్రేక్షకుల స్పందన చూసానని పేర్కొన్నారు.ఇక, "డెకాయిట్" షూటింగ్ విరామాల్లో "గూఢచారి-2" సినిమా షూటింగ్ కూడా సగానికి పైగా పూర్తయిందని వెల్లడించారు. వ్యక్తిగత విషయాలపై మాట్లాడుతూ, తన సోదరికి అమెరికాలో కుమారుడు పుట్టాడని, అతనికి "కేశవ్" అని పేరు పెట్టారని తెలిపారు. త్వరలో తాను అక్కడికి వెళ్లనున్నట్టు, అదేవిధంగా అక్కడ కూడా చిత్రం యొక్క సక్సెస్ మీట్ నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ చిత్రంలో తన పాత్ర "హరి" మనస్తత్వం తన వ్యక్తిగత జీవితానికి దగ్గరగా ఉందని అడివి శేష్ తెలిపారు. ఈ సందర్భంగా అభిమానులు భారీగా తరలివచ్చి ఆయనతో ఫోటోలు, సెల్ఫీలు దిగి అభినందనలు తెలిపారు.

# టిడిపి పార్టీ బలోపేతానికి కన్నబాబు కృషి ఎనలేనిది

- రాష్ట్ర కార్యదర్శిగా పదవి దక్కడంపై కన్నబాబుకు అభినందనల వెల్లువ.
- పెద్ద ఎత్తున తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు.
- శాలువలు కప్పి, పుష్పగుచ్ఛలు అందించిన తెదేపా శ్రేణులు.
- తెదేపాలో నూతన ఉత్సాహం

గోకవరం ఏప్రిల్ 16 (ప్రజా ప్రతిభ న్యూస్)

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన కన్నబాబుకు అభినందనలు వెల్లువిత్తాయి. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో గురువారం ఉదయం నుంచి కృష్ణునిపాలెం గ్రామంలో గల ఆయన కార్యాలయం వద్ద సందడి నెలకొంది. పుష్పగుచ్చాలు అందించడంతో పాటు శాలువాలు కప్పి, పూలదండలు వేసి ప్రతి ఒక్కరు ఆయనకు అభినందనలు తెలిపారు. అనంతరం అందరి సమక్షంలో ఆయన కేక్ కట్ చేశారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏ ఆపద వచ్చిన ఆదుకునే కన్నబాబు వంటి నాయకునికి రాష్ట్రస్థాయి పదవి దక్కడం తమ అదృష్టం అంటూ కొందరు భావోద్వేగంతో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ శాసనసభ్యులు, టిటిడి బోర్డు జ్యోతుల నెహ్రూ సారధ్యంలో టిడిపి పార్టీని మరింత బలోపేతం దిశగా కృషి చేస్తానని, కాకినాడ పార్లమెంటరీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ సారధ్యంలో పార్టీ విధివిధానాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.
ఏఎంసీ చైర్మన్ అడపా భరత్ కుమార్ సూరంపాలెం ప్రాజెక్టు చైర్మన్ ఉంగరాల రాము సొసైటీ చైర్మన్



గాజంగం సత్తిబాబు గారు మండల పార్టీ అధ్యక్షులు పిల్లా అర్జున సారథి పాలూరి బోసు బాబు..గునిపే భరత్ . మండిగ గంగాధర్. బద్దిరెడ్డి అచ్చన్న దొర. బదిరెడ్డి బాబి.దాసరి సీతారాం. మండిగ బాలాజీ. మల్లి రెడ్డి శ్రీకృష్ణ. సాలాపు నలమహారాజు. ఉంగరాల గణేష్. పోసిన ప్రసాద్. బదిరెడ్డి రవి. మొదలగు వారు పాల్గొన్నారు

# వార్షిక రుణ జీవనోపాదుల సర్వే 2026- 27 పైన శిక్షణ కార్యక్రమం



మార్కాపురం జిల్లా ప్రతినిధి / కొండ్రు వెంకటేశ్వర్లు, ఏప్రిల్ 16( ప్రజా ప్రతిభ)

పొదిలి వెలుగు , డి ఆర్ డి ఏ ఆఫీస్ నందు వార్షిక రుణ ప్రణాళిక మరియు జీవనాపాదులు 2026-27 పైన గ్రామ సంఘము ఓబీలకు, వివోఏ లకు , ఈ నారీలకు ట్రైనింగ్ ఏర్పాటు చేశారు.2026 -27 ఆర్థిక సంవత్సరంలో గ్రూపు సభ్యులకు బ్యాంకు రుణాలు, శ్రీనిధి ,ఉన్నతి ,సిఐఎఫ్ రుణాలు కావాల్సిన వారికి ఈ జీవనోపాధిలా సర్వేలో నమోదు చేసుకోవాలి, ఇందులో నమోదు చేసుకున్న వారికి ఈ ఆర్థిక సంవత్సరంలో రుణాలు ఇవ్వడం జరుగుతుందని ఏపిఎం గోపాలకృష్ణ తెలిపారు.ఏప్రిల్ 20వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ప్రతి గ్రూపు సభ్యురాల వారీగా సర్వే నిర్వహించడం జరుగుతుందని , ప్రతి గ్రామంలో కనీసం 20 జీవనోపాదులు ఏర్పాటు చేయాలని తెలపడం జరిగింది. ఇందులో ఏపిఎం గోపాలకృష్ణ, సీసీలు దాసు, రాజయ్య , వెంకట రెడ్డి మండల సమైక్య అధ్యక్షురాలు మెహరున్నిషా బేగం,సెక్రెటరీ అరుణ, ట్రెజరీ సులోచన అకౌంటెంట్ శ్రీదేవి,శ్రీనిధి మేనేజర్ బాలు నాయక్ తదితరులు పాల్గొనడం జరిగింది...

# ఆవుల బెడద, నిర్లక్ష్యానికి బలైన మహిళ

మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 16, (ప్రజా ప్రతిభ):

మార్కాపురం పట్టణంలో ఆవుల బెడదపై వరుసగా, వార్తాపత్రికల్లో కథనాలు వెలువడుతున్నా మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం, కొనసాగుతుండటంతో చివరకు ప్రమాదం చోటుచేసుకుంది. గురువారం మున్సిపల్ కార్యాలయం సమీపంలో సంచరిస్తున్న ఆవులు ఒక్కసారిగా, పరిగెత్తుకుంటూ



వచ్చి అక్కడి నుంచి వెళ్తున్న ఓ గుర్తుతెలియని మహిళను ఢీకొట్టాయి. ఈ ఘటనలో మహిళ తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆమె అక్కడికక్కడే కుప్పకూలింది. సంఘటనను గమనించిన స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్ ద్వారా ఆమెను సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.పట్టణంలో ప్రధాన రహదారులు, బస్టాండ్ పరిసరాలు, మార్కెట్ ప్రాంతాల్లో ఆవులు గుంపులుగా తిరుగుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. గతంలో కూడా పలుమార్లు ప్రమాదాలు తృటిలో తప్పించుకున్నా, అధికారులు పట్టించుకోకపోవడం వల్ల ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో రోడ్లపై ఆవులు అకస్మాత్తుగా పరిగెత్తడం వల్ల వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. పాదచారులకు కూడా ప్రమాదం పొంచి ఉందని ప్రజలు చెబుతున్నారు. పశు వులను నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యంగా వదిలేసిన యజమానులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి ప్రధాన రహదారులపై సంచరిస్తున్న ఆవులు, కుక్కలను నియంత్రించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పట్టణ వాసులు కోరుతున్నారు. ప్రజల ప్రాణ భద్రతపై దృష్టి సారించాలని, ఇలాంటి ఘటనలు మరలా జరగకుండా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మార్కాపురం పట్టణంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

## - పన్ను వసూళ్ల నిర్లక్ష్యంపై మున్సిపల్ సిబ్బంది పై మండిపాటు



మార్కాపురం జిల్లా ప్రతినిధి / కొండ్రు వెంకటేశ్వర్లు, ఏప్రిల్ 16 ( ప్రజా ప్రతిభ)

మార్కాపురం పట్టణంలో జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముందుగా మున్సిపాలిటీ కార్యాలయానికి వెళ్ళి కౌన్సిల్ ఛాంబర్, కార్యాలయ ఆవరణను పరిశీలించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఛాంబర్ కు వెళ్లి రికార్డులను పరిశీలించి, పన్ను వసూళ్ల తీరు పై అసహనం వ్యక్తం చేశారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం వసూలు పూర్తిగా తగ్గిపోయాయన్నారు. ఈ విషయంలో మున్సిపల్ సిబ్బంది నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. ప్రతినెల సచివాలయం సిబ్బంది కి టార్గెట్లు ప్రకటించి తనకు రిపోర్టు పంపాలని కమిషనర్ ను ఆదేశించారు. అనంతరం పట్టణంలోని 16వ సచివాలయానికి చేరుకొని అక్కడ సైతం రికార్డులు పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. పన్ను వసూళ్ల లో నిర్లక్ష్యం చేయకుండా ముందుకు సాగాలన్నారు. అక్కడి నుంచి ఎస్ వి కె పి కళాశాల నుంచి మార్కెట్ యార్డ్ వరకు రోడ్డు మధ్యలో నాటిన మొక్కలను పరిశీలించారు. మొక్కలు ఎండిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అదేవిధంగా ఎండిపోయిన మొక్కలు స్థానంలో కొత్త వాటి నాటాలన్నారు. అనంతరం తర్లుపాడు రోడ్డు లోని నీటి ట్యాంక్ వద్దకు వచ్చి... నీటి శుద్ధి కేంద్రాలు లు, ఫిల్టర్ బెడ్ల ను పరిశీలించారు. నీటి పంపింగ్, నీటి నాణ్యత పరీక్షల విధానాన్ని మున్సిపల్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వేసవి లో లీకేజి ల సమస్యలు లేకుండా స్వచ్ఛమైన నీటిని పట్టణ ప్రజలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, ఏఈ భూపాల్ రెడ్డి, సర్వేయర్ సంజీవయ్య, ఇతర మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన అన్నా రాంబాబు

ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 16,(ప్రజా ప్రతిభ):



మార్కాపురం పట్టణంలోని, ఏకలవ్య కాలనీలో నివాసముండే షేక్ మహబూబ్ దౌల అనారోగ్యంతో మృతిచెందిన విషయం స్థానికంగా విషాదాన్ని నింపింది. ఈ సమాచారం తెలుసుకున్న మార్కాపురం వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు అక్కడికి వెళ్లి మృతుడి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మహబూబ్ దౌల మరణం బాధాకరమని తెలిపారు. కుటుంబానికి ఈ లోటు తీరనిదని, ఇలాంటి సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. పార్టీ తరఫున కుటుంబానికి అవసరమైన సహాయం అందిస్తామని తెలిపారు.స్థానిక నాయకులు, కార్యకర్తలు కూడా సంఘటనా స్థలానికి చేరుకుని మృతుడికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరై మృతుడి చివరి దర్శనం చేసుకున్నారు

https://prajaprathibha.com
RNI: APTEL 2013/54721
ప్రజా ప్రతిభ
ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ జిల్లాలు
AndhrapradeshDistricts



# పోలీసుల విస్తృత తనిఖీలు.





**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 16, (ప్రజా ప్రతిభ):**

ప్రకాశం జిల్లా, నేర నియంత్రణకు ప్రకాశం జిల్లా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట విరుద్ధ కార్యకలాపాల అరికట్టడమే లక్ష్యంగా విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించారు. లాడ్జీలు, హోటళ్లు, బస్టాండ్‌లు, ప్రధాన కూడళ్ల లక్ష్యంగా ప్రత్యేక బృందాలు కదిలాయి.జిల్లా పోలీసు అధికారి ఆదేశాల మేరకు, కందుకూరు పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టారు. పట్టణంలోని అనుమానిత ప్రాంతాలు, వ్యక్తుల గృహాలు, పార్సెల్ కార్యాలయాల్లో సోదాలు నిర్వహించారు. గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల నిల్వ, రవాణా, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించారు.ప్రజలు అధికంగా రాకపోకలు చేసే ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండ్ మరియు ముఖ్య కూడళ్ల వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పద వ్యక్తుల వివరాలను సేకరించి, ఫింగర్ ప్రింట్ గుర్తింపు విధానం ద్వారా పరిశీలించారు. ఈ చర్యల ద్వారా నేరాలను ముందుగానే అరికట్టే ప్రయత్నం కొనసాగుతోంది.పట్టణంలోని లాడ్జీలపై కూడా పోలీసులు దృష్టి సారించారు. బస చేసే వారి ఆధార్ కార్డు వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని యజమానులకు సూచించారు. సరైన రిజిస్టర్ నిర్వహించని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తులకు గదులు ఇవ్వకుండా జాగ్రత్తలు పాటించాలని స్పష్టం చేశారు.అలాగే, పట్టణానికి వచ్చే ప్రధాన రహదారులపై వాహనాల తనిఖీలు చేపట్టారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, సరైన పత్రాలు లేకపోవడం వంటి నిబంధనల ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సుమారు 25 వేల రూపాయల జరిమానా విధించారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించిన వెంటనే డయల్ 112 కు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు. ప్రతి ఇంటి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, భద్రతకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.జిల్లాలో శాంతి భద్రతలను కాపాడటంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పోలీసులు పేర్కొన్నారు.

## హెల్ప్ స్వచ్ఛంద సంస్థకు 25 కుర్చీల పంపిణీ



**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 16,(ప్రజా ప్రతిభ ):**

ప్రకాశం జిల్లాలో,హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులు, సెక్స్ వర్కర్స్, ట్రాన్స్‌జెండర్స్ సంక్షేమం కోసం పనిచేస్తున్న హెల్ప్ స్వచ్ఛంద సంస్థకు ఒంగోలు వన్ టౌన్ సిఐ వై నాగరాజు 25 కుర్చీలను ఉచితంగా పంపిణీ చేశారు. అద్దంకి, మార్టూరు, కొరిశపాడు, నాగులప్పలపాడు మండలాల్లో నిర్వహిస్తున్న డ్రాప్ ఇన్ సెంటర్లలో సమావేశాలు నిర్వహించేందుకు కుర్చీల కొరత ఉందని సంస్థ ప్రతినిధులు తెలియజేయగా వెంటనే స్పందించి ఈ సహాయం అందించారు.ఈ సందర్భంగా హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి వి సాగర్ మాట్లాడుతూ, హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులు, సెక్స్ వర్కర్స్, ట్రాన్స్‌జెండర్స్ పట్ల సమాజంలో ఉన్న వివక్షతను పూర్తిగా తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. వారి హక్కులకు ఎక్కడా భంగం కలగకుండా గౌరవప్రదమైన జీవనం గడపడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వారు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించడం అత్యంత ముఖ్యమని తెలిపారు.హెల్ప్ స్వచ్ఛంద సంస్థ గత రెండు దశాబ్దాలుగా హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులు, సెక్స్ వర్కర్స్, ట్రాన్స్‌జెండర్స్ కోసం సేవలందిస్తూ వారి పిల్లలకు విద్య, వైద్యం వంటి రంగాల్లో మద్దతు అందిస్తున్నట్లు వివరించారు. గ్రామ స్థాయిలో డ్రాప్ ఇన్ సెంటర్ల ద్వారా సమావేశాలు నిర్వహించి వారికి అందుబాటులో ఉన్న పథకాలు, హక్కులపై చర్చలు కొనసాగిస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో హెల్ప్ యు ప్రోగ్రామ్ మేనేజర్ డి దుర్గా సురేంద్ర, ఎం ఈ ఏ పి మహేష్, ఓవర్డబ్ల్యూలు వి మల్లేశ్వరి, ఎం మాలేశ్వరి, టీ దుర్గ భవాని, ఆర్ కృష్ణవేణి, ఫమీద తదితరులు పాల్గొన్నారు.కుర్చీలను అందజేసిన సిఐ వై నాగరాజును హెల్ప్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది అభినందించారు.

## మార్కాపురంలో భూకబ్జాల హంగామా

**- 240 మంది యజమానుల 11**

**ఎకరాల భూమి అక్రమ ఆక్రమణ ఆరోపణలు**



**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 16, (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం పట్టణంలో భూకబ్జాల వ్యవహారం మరోసారి తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సుమారు 240 మంది యజమానులకు చెందిన 11 ఎకరాల విలువైన భూమిని అక్రమంగా ఆక్రమించారని బాధితులు ఆరోపిస్తున్నారు.ఈ భూముల మొత్తం విలువ దాదాపు రూ.20 కోట్లకు పైగా ఉంటుందని వారు పేర్కొంటున్నారు.బాధితుల వివరాల ప్రకారం, ఈ భూములు సంవత్సరాలుగా తమ ఆధీనంలో ఉండగా ఇటీవల కొందరు వ్యక్తులు అక్రమంగా ప్రవేశించి ఆక్రమించుకున్నారని చెబుతున్నారు. పత్రాలు, రికార్డులు ఉన్నప్పటికీ తమకు న్యాయం జరగడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థలాలను కంచెలు వేసి, నిర్మాణాలు చేపట్టే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయని ఆరోపించారు.ఈ అంశంపై ఇప్పటికే జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వినతి పత్రం సమర్పించినట్లు సమాచారం.అదేవిధంగా ఆర్డీవో కార్యాలయం, డీఎస్పీ కార్యాలయాల్లో కూడా ఫిర్యాదులు ఇచ్చినట్లు బాధితులు తెలిపారు. పలుమార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు సరైన చర్యలు తీసుకోలేదని వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.జిల్లా ఏర్పాటు అనంతరం భూకబ్జాలు మరింతగా పెరిగాయని బాధితులు ఆరోపిస్తున్నారు. భూముల విలువలు పెరగడంతో అక్రమ ఆక్రమణలు అధికమయ్యాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తమ భూములను తిరిగి అందజేసేలా తక్షణ చర్యలు తీసుకోవాలని వారు అధికారులను డిమాండ్ చేస్తున్నారు.ప్రస్తుతం ఈ వ్యవహారం స్థానికంగా తీవ్ర ఉద్రిక్తతకు దారితీస్తోంది. పరిస్థితి అదుపులోకి తీసుకురావడానికి సంబంధిత శాఖలు సమన్వయం చేసి విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకుంటేనే భూకబ్జాలకు చెక్ పడుతుందని ప్రజలు అంటున్నారు.

## జనగణన కార్యక్రమాన్ని గ్రామీణ ప్రజలు విజయవంతం చేయాలి

**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 16, (ప్రజా ప్రతిభ):**



మార్కాపురం రూరల్ ప్రాంతంలో 2027 జనగణన కార్యక్రమం రేపటి నుండి మే 30 వరకు నిర్వహించనున్నట్లు మార్కాపురం తాసిల్దార్ చిరంజీవి తెలిపారు. ఈ మేరకు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సూచనలు, జిల్లా కలెక్టర్ విజయ సునీత ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి కుటుంబం సరైన సమాచారం నమోదు చేయడం అత్యంత కీలకమని ఆయన చెప్పారు. ఇప్పటికే సెల్ఫ్ మేనేజ్మెంట్ విధానంలో ప్రత్యేక యాప్ అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఆ యాప్ ద్వారా ప్రతి ఇంటి యజమాని తమ కుటుంబ సభ్యుల వివరాలను ముందుగానే నమోదు చేసుకునే అవకాశం కల్పించామని పేర్కొన్నారు.ఇంటి యజమానులు తమ కుటుంబ వివరాలను ముందుగానే నమోదు చేసి, కుటుంబానికి కేటాయించిన సంఖ్యను సంబంధిత ప్రతినిధికి తెలియజేస్తే జనగణన ప్రక్రియ వేగంగా పూర్తవుతుందని ఆయన సూచించారు. ఈ విధానం ద్వారా సమయం ఆదా అవుతుందని, సిబ్బందికి కూడా సౌలభ్యం కలుగుతుందని అన్నారు.జనగణనలో సేకరించే ప్రతి సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎటువంటి అనుమానాలు అవసరం లేదని ప్రజలకు హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన విధానాల ప్రకారం సమాచార భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొని 2027 జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తాసిల్దార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్న బాల చెన్నయ్య పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పోలీసుల చర్యలు





**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 16,(ప్రజా ప్రతిభ ):**

ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు పోలీసు శాఖ ముందడుగు వేసింది. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి, అక్కడ ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టింది. ముఖ్యంగా బ్లాక్ స్పాట్‌లుగా గుర్తించిన ప్రదేశాలు, గ్రామాల నుంచి నేషనల్ హైవేకు కలిసే జంక్షన్లు, ప్రమాదకర మలుపుల వద్ద కుంభాకార దర్పణాలు ఏర్పాటు చేయడం ప్రారంభించింది.జిల్లా పోలీస్ శాఖ ఆదేశాల మేరకు, రహదారులపై ప్రమాదకరంగా మారిన ప్రాంతాలపై సమగ్ర పరిశీలన చేపట్టారు. టి జంక్షన్లు, వై జంక్షన్లు, యూ టర్న్లు, అలాగే విజిబిలిటీ తక్కువగా ఉండే మలుపులను గుర్తించారు. ఈ ప్రదేశాల్లో ఎదురుగా వచ్చే వాహనాలు ముందుగానే కనిపించేలా కుంభాకార దర్పణాలను అమర్చారు. ఈ చర్యలతో వాహనదారులు అప్రమత్తంగా ఉండి ప్రమాదాలను నివారించవచ్చని అధికారులు పేర్కొన్నారు.దర్పణాల ఏర్పాటు మాత్రమే కాకుండా, వాటిని సరైన విధంగా ఎలా అమర్చాలి అనే అంశంపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టారు. ఎత్తు, కోణం, స్థానం వంటి అంశాల్లో ఖచ్చితమైన ప్రమాణాలను పాటించాలని సూచించారు. ఇందుకోసం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రతకు సంబంధించిన పలు ముఖ్య సూచనలు వివరించారు.ఫీల్డ్ స్థాయిలో పనిచేసే సిబ్బందికి ప్రత్యక్షంగా మార్గదర్శకాలు ఇచ్చారు. దర్పణాల వినియోగం, ట్రాఫిక్ నియంత్రణ పద్ధతులు, ప్రమాదాల నివారణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ చర్యలు అమలులోకి వస్తే రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశం ఉందని తెలిపారు.ప్రమాదాలను పూర్తిగా నివారించడం కోసం ప్రజల సహకారం కూడా అవసరమని సూచించారు. వాహనదారులు వేగ నియంత్రణ పాటించాలి. మలుపుల వద్ద జాగ్రత్తగా వాహనాలు నడపాలి. ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలి. రోడ్డు పరిస్థితులను గమనిస్తూ బాధ్యతగా ప్రయాణించాలి.జిల్లా పోలీస్ శాఖ చేపట్టిన ఈ చర్యలు ప్రజల ప్రాణ భద్రతకు దోహదపడతాయని భావిస్తున్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని ప్రదేశాల్లో ఇలాంటి భద్రతా చర్యలు విస్తరించనున్నాయి.

## వస్తున్నాయి వస్తున్నాయి జగన్నాథ రథచక్రాలు.

**- ప్రజల ఆశలతో ముందుకు సాగుతున్న ప్రచారం.**

**- మార్కాపురం వైస్సార్సీపీ టౌన్ సెక్రటరీ కుందురు శ్రీనివాసరెడ్డి.**

**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 16, (ప్రజా ప్రతిభ):**





రాష్ట్ర రాజకీయాల్లో ఉత్కంఠ రోజు రోజుకీ పెరుగుతున్న తరుణంలో, వైఎస్సార్‌సీపీ శ్రేణులు ప్రజల్లో విస్తృత ప్రచారంతో ముందుకు సాగుతున్నాయి. "వస్తున్నాయి వస్తున్నాయి, జగన్నాథ రథచక్రాలు వస్తున్నాయి" అనే నినాదంతో గ్రామాలు, పట్టణాల్లో ప్రచారం జోరుగా కొనసాగుతోందని మార్కాపురం టౌన్ సెక్రటరీ కుందురు శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ఈ జగనన్న రథచక్రాలు ముందుకు కదులుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఇంటికీ చేరుకుని ప్రభుత్వం అమలు చేసిన పథకాలను వివరించడం, ప్రజల సమస్యలు తెలుసుకోవడం ప్రధాన ఉద్దేశ్యంగా కార్యకర్తలు కృషి చేస్తున్నారని చెప్పారు.ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, రైతులు వైస్సార్సీపీ పై విశ్వాసంతో ఉన్నారని తెలిపారు. జగనన్న పాలనలో అమలైన సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో, విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చాయని ఆయన అన్నారు. రైతులకు రైతు భరోసా, విద్యార్థులకు విద్యా దీవెన, అమ్మ ఒడి వంటి పథకాల ద్వారా కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించబడిందని పేర్కొన్నారు. సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటానికి,ఈ పథకాలు కీలక పాత్ర పోషించాయని తెలిపారు. కరోనా కాలాన్ని గుర్తు చేస్తూ, ఆ క్లిష్ట సమయంలో ప్రజలకు అండగా నిలిచింది జగనన్న ప్రభుత్వం మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా సంక్షోభం నెలకొన్న సమయంలో కూడా రాష్ట్రంలో, సంక్షేమ కార్యక్రమాలు ఆగిపోకుండా కొనసాగించడం గొప్ప విషయం అని అన్నారు. గ్రామ, వార్డు వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికీ సేవలు అందించడం, ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగించిందని వివరించారు. రాష్ట్రానికి ఆదాయం లేని పరిస్థితుల్లో, కూడా జగనన్న ప్రభుత్వం వెనుకడుగు వేయకుండా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించిందని చెప్పారు. రహదారులు, నీటి వనరులు, విద్య, వైద్య రంగాల్లో చేపట్టిన పనులు రాష్ట్ర పురోగతికి దోహదపడ్డాయని పేర్కొన్నారు. సంక్షేమం మరియు అభివృద్ధి రెండు చక్రాలపై ప్రభుత్వం సమానంగా దృష్టి పెట్టిందని తెలిపారు. ఇంటి వద్దకే రేషన్ సరుకులు అందించడం, వృద్ధులు, వికలాంగులకు పింఛన్లు, ఇంటికి వెళ్లి, అందించడం వంటి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పును తీసుకువచ్చాయని అన్నారు. ప్రభుత్వ సేవలు ప్రజల వద్దకే చేరడం వల్ల అవినీతి తగ్గిందని, పారదర్శకత పెరిగిందని పేర్కొన్నారు. ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, భవిష్యత్తు కోసం సరైన నిర్ణయం తీసుకోవాల్సిన సమయం ఇదేనని తెలిపారు. రాష్ట్రానికి జగనన్నను,మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ అన్నా రాంబాబు ను, గెలిపిస్తేనే సంక్షేమం కొనసాగుతుందని, అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అబద్ధపు హామీలకు లోబడకుండా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. మన కోసం ఎంతో చేసిన, జగనన్న నాయకత్వానికి మద్దతు ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, "మన కోసం పనిచేసిన నాయకుడికి మనం అండగా నిలబడాలి" అని ప్రజలను కోరారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు మరోసారి ఆశీర్వదించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల నమ్మకం, కార్యకర్తల కృషి, నాయకత్వంపై విశ్వాసం కలిసొచ్చి, విజయవంతం అవుతుందని కుందురు శ్రీనివాసరెడ్డి తెలిపారు.రాబోయే రోజుల్లో ప్రచారం మరింత విస్తరించి ప్రతి ఇంటికీ చేరేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

## బద్వీడులో పర్యటించిన కొండారెడ్డి, కార్యకర్తలతో ఆత్మీయ భేటీ

**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 16, (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం జిల్లా, పెద్దారవీడు మండలం, బద్వీడు గ్రామంలో సీనియర్ రాజకీయ నాయకుడు, కె.పి కొండారెడ్డి ఈరోజు విస్తృతంగా పర్యటించారు. గ్రామంలో అడుగుపెట్టిన వెంటనే స్థానిక నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని పలువురు నాయకులను, కార్యకర్తలను వ్యక్తిగతంగా కలుసుకుని వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మమేకమై కొండారెడ్డి పాతకాల రాజకీయాలను స్మరించుకున్నారు. గతంలో రాజకీయాలు విలువల ఆధారంగా నడిచేవని, నాయకులు ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను పరిష్కరించేవారని గుర్తుచేశారు. ప్రస్తుతం రాజకీయాల్లో మారుతున్న పరిస్థితులపై కూడా ఆయన తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ప్రజలతో నమ్మక సంబంధం పెంచుకోవడం ద్వారా మాత్రమే నాయకత్వం బలపడుతుందని అన్నారు.తన రాజకీయ జీవితంలో ఎదురైన అనుభవాలు, పోరాటాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో వచ్చిన సవాళ్లను కార్యకర్తలతో పంచుకున్నారు. గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి వారికి అండగా నిలవాలని సూచించారు. యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొని సమాజానికి ఉపయోగపడే విధంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.బద్వీడు గ్రామ అభివృద్ధి, ప్రస్తుత సమస్యలపై కూడా ఆయన నాయకులతో చర్చించారు. తాగునీరు, రహదారులు, విద్య, ఆరోగ్య రంగాల్లో ఇంకా మెరుగుదల అవసరముందని స్థానికులు వివరించగా, ఆ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. గ్రామ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు కొండారెడ్డిని ఘనంగా సన్మానించారు. పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు. గ్రామంలో పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ పర్యటనతో గ్రామంలో రాజకీయ చైతన్యం మరింత పెరిగిందని స్థానిక నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. కొండారెడ్డి సందర్శన కార్యకర్తలకు ఉత్సాహాన్ని నింపిందని, పార్టీ బలోపేతానికి ఇది దోహదపడుతుందని తెలిపారు.



# బేస్తవారిపేటలో విషాదాలు.

## - మృతుల కుటుంబాలను పరామర్శించిన కేపీ నాగార్జున రెడ్డి





మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 16,(ప్రజా ప్రతిభ):

మార్కాపురం జిల్లా, బేస్తవారిపేట మండలంలో, చోటుచేసుకున్న విషాద ఘటనలు స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపాయి. మూడు వేర్వేరు సంఘటనల్లో ముగ్గురు మృతి చెందగా, వారి కుటుంబాల్లో ఆవేదన నెలకొంది. ఈ నేపథ్యంలో గిద్దలూరు నియోజకవర్గ ఇంచార్జి కె.పి. నాగార్జున రెడ్డి మృతుల కుటుంబాలను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. మొదటగా, బేస్తవారిపేట మండలం మోక్షగుండం గ్రామానికి చెందిన కర్నాటి గురువా రెడ్డి రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన విషయం తెలిసిన వెంటనే నాగార్జున రెడ్డి కంభం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. అక్కడ ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ప్రమాదం జరగడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. తదుపరి, బేస్తవారిపేట పట్టణంలోని జగన్నాయకుల బజార్ ప్రాంతానికి చెందిన,దూదేకుల మౌలాలి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకుని వారి నివాసానికి వెళ్లి నివాళులు అర్పించారు. మౌలాలి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి బాధను పంచుకున్నారు. కుటుంబానికి అవసరమైన సహాయం అందించేందుకు తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు. బేస్తవారిపేట పట్టణంలోని రెడ్డి నగర్ ప్రాంతానికి చెందిన మిట్టా కోటిరెడ్డి మరణం పట్ల కూడా నాగార్జున రెడ్డి, సంతాపం వ్యక్తం చేశారు. ఆర్మీ మరియు ఆర్టీసీ విభాగాల్లో సేవలందించి పదవీ విరమణ పొందిన కోటిరెడ్డి, అనంతరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటూ స్థానికంగా గుర్తింపు పొందిన నాయకుడిగా ఉన్నారు. వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన నాగార్జున రెడ్డి, కోటిరెడ్డి సేవలను స్మరించారు. సమాజానికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరవలేనివని పేర్కొన్నారు. ఈ మూడు సంఘటనలు బేస్తవారిపేట ప్రాంత ప్రజలను తీవ్రంగా కలచివేశాయి. గ్రామాల్లో విషాద వాతావరణం నెలకొంది. మృతుల కుటుంబాలను పరామర్శించిన నాగార్జున రెడ్డి, ప్రతి కుటుంబానికి ధైర్యం చెబుతూ వారి వెంట నిలబడతామని హామీ ఇచ్చారు.ఈ పరామర్శ కార్యక్రమాల్లో స్థానిక మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబాలకు ధైర్యం కలగాలని ప్రార్థనలు చేశారు.

## గొట్లగట్టు జెడ్పీ హైస్కూల్‌లో ఘనంగా 'మన బడి - జ్ఞాన బాట



మార్కాపురం జిల్లా ప్రతినిధి / కొండ్రు వెంకటేశ్వర్లు, ఏప్రిల్ 16( ప్రజా ప్రతిభ)

మండల పరిధిలోని గొట్లగట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'మన బడి - జ్ఞాన బాట' విద్యా వారోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థుల నమోదును పెంచడమే లక్ష్యంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు గ్రామ పెద్దలు కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా "నేస్తం బడికిరా..." అనే నినాదంతో గ్రామంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి నరసింహారావు మరియు ప్రధానోపాధ్యాయులు ఆదినారాయణ మాట్లాడుతూ 2026-27 విద్యా సంవత్సరానికి గాను అర్హులైన పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యా కానుక వంటి పథకాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో నారాయణ, ఆలీ , మైఖేల్, సరోజ, జానీ, శ్రీను, భాస్కర్ రెడ్డి, వెంగళరెడ్డి, జోబు, నాయబ్ రసూల్, హైమావతి, జ్యోతి, సూజత, బేగం, గౌసియ బేగం, కిషోర్, ఝాన్సీ,గీత,శివ శ్రీను విద్యార్థులు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## గంగమ్మతల్లి,పోతురాజు దేవస్థానం తృతీయ వార్షికోత్సవానికి ఆహ్వానం

### - గిద్దలూరు నియోజకవర్గ ఇంచార్జి కె పి నాగార్జున రెడ్డి



మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 16, (ప్రజా ప్రతిభ):

మార్కాపురం జిల్లా, రాచర్ల మండలం రాచర్ల గ్రామంలో ఈ నెల 19వ తేదీ ఆదివారం నిర్వహించనున్న గంగమ్మతల్లి పోతురాజు దేవస్థానం తృతీయ వార్షికోత్సవ కార్యక్రమానికి మార్కాపురం మాజీ ఎమ్మెల్యే , గిద్దలూరు నియోజకవర్గ ఇంచార్జి కె పి నాగార్జున రెడ్డిని గ్రామ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువ నాయకులు కలిసి ఆయన నివాసానికి వెళ్లి కార్యక్రమానికి సంబంధించిన వివరాలను తెలియజేశారు. వార్షికోత్సవాన్ని గ్రామస్థుల సహకారంతో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయని తెలిపారు. భక్తుల కోసం ప్రత్యేక పూజలు, హోమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు.గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలిచిన ఈ దేవస్థానం ఉత్సవం ప్రతి ఏడాది భక్తులను ఆకర్షిస్తోందని నాయకులు పేర్కొన్నారు. ఈసారి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనే అవకాశం ఉందని, అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు.ఆహ్వానం స్వీకరించిన కేపీ.నాగార్జున రెడ్డి కార్యక్రమానికి హాజరయ్యేలా ప్రయత్నిస్తానని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తానని, ప్రజలతో కలిసి ఉండటం తన బాధ్యతగా భావిస్తున్నానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమానికి పరిసర గ్రామాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు హాజరుకానున్నారని నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాన్ని విజయవంతం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## రాష్ట్ర అధికార ప్రతినిధిగా మంచా నాగ మల్లేశ్వరి నియామకం

ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 16,(ప్రజా ప్రతిభ ):

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్థాయిలో కీలకమైన నిర్ణయం తీసుకుంది. పార్టీ అధ్యక్షుడు వై.యస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, విశాఖపట్నం జిల్లాకు చెందిన డా మంచా నాగ మల్లేశ్వరిని పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం తాడేపల్లిలో ఏప్రిల్ 14న పత్రికా ప్రకటన విడుదల చేసింది.రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యం కలిగిన అధికార ప్రతినిధి పదవికి మంచా నాగ మల్లేశ్వరి ఎంపిక కావడం పార్టీ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ప్రజలతో నేరుగా మమేకమై పనిచేసిన అనుభవం, సామాజిక సమస్యలపై స్పష్టమైన అవగాహన, చురుకైన స్పందన వంటి లక్షణాలు ఈ బాధ్యతకు ఆమెను తగిన వ్యక్తిగా నిలబెట్టాయని పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం దిశగా ఆమె మరింత కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో పార్టీ అభిప్రాయాలను ప్రజలకు చేరవేయడంలో ఆమె పాత్ర కీలకంగా ఉంటుందని భావిస్తున్నారు.మంచా నాగ మల్లేశ్వరి నియామకం పార్టీకి కొత్త ఉత్సాహాన్ని తీసుకువస్తుందని తెలిపారు. సమాజ సేవలో ఆమె చూపుతున్న అంకితభావం, ప్రజల సమస్యలపై స్పందించే తీరు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఈ బాధ్యతల ద్వారా పార్టీ ప్రతిష్టను మరింత పెంచే దిశగా ఆమె ముందుకు సాగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్ర రాజకీయాల్లో మహిళలకు ప్రాధాన్యం పెరుగుతున్న తరుణంలో, మంచా నాగ మల్లేశ్వరి నియామకం ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రజల ఆశలు నెరవేర్చే దిశగా, పార్టీ విధానాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ఇప్పుడు ఆమె భుజాలపై పడింది.ఈ నియామకం ద్వారా పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడమే కాకుండా, ప్రజలతో అనుబంధాన్ని పెంపొందించుకోవడంలో కీలక ముందడుగు పడినట్లుగా రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. మీ బ్రదర్, కుందురు శ్రీనివాసరెడ్డి.



## రాష్ట్ర వైఎస్సార్సీపీ అధికార ప్రతినిధి మంచా నాగ మల్లేశ్వరి ఘన సన్మానం



ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 16,(ప్రజా ప్రతిభ ):

వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన మంచా నాగ మల్లేశ్వరికి, బేస్తవారిపేటలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ఆమెను మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. నియామకం అనంతరం మొదటిసారిగా నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర రాజకీయాల్లో కీలకమైన బాధ్యతగా భావించే అధికార ప్రతినిధి పదవిని మంచా నాగ మల్లేశ్వరి స్వీకరించడం, పార్టీకి ఒక శక్తివంతమైన ముందడుగని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై ఆమెకు ఉన్న అవగాహన, ప్రజలతో కలిసిమెలిసి పనిచేసే తత్వం, సమర్థవంతమైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం ఈ బాధ్యతను మరింత సమర్థంగా నిర్వహించడానికి దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. మంచా నాగ మల్లేశ్వరి ఇప్పటివరకు చేపట్టిన సేవలను గుర్తు చేసుకుంటూ, సమాజ సేవలో ఆమె చూపిన అంకితభావం, బలహీన వర్గాల పట్ల చూపిన మమకారం, మహిళల సాధికారత కోసం చేసిన కృషి విశేషమని నాయకులు వివరించారు.ప్రజల సమస్యలను సమీపంగా అధ్యయనం చేసి వెంటనే స్పందించే నాయకత్వ లక్షణం ఆమెను ప్రత్యేకంగా నిలబెట్టిందని అన్నారు.రాష్ట్ర స్థాయిలో పార్టీ అభిప్రాయాలను స్పష్టంగా ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ఇప్పుడు ఆమె భుజాలపై ఉందని, ఈ బాధ్యతను విజయవంతంగా నిర్వర్తిస్తూ పార్టీ ప్రతిష్టను మరింత పెంచుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ విధానాలు, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ఆమె కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా, మార్కాపురం వైఎస్సార్సీపీ టౌన్ సెక్రటరీ కుందూరు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, మంచా నాగ మల్లేశ్వరి నియామకం పార్టీకి కొత్త ఉత్సాహాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. ఆమె నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, ప్రజలతో అనుబంధం మరింత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మండల దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు లుంజల శేఖర్ మాట్లాడుతూ, సామాజిక న్యాయం కోసం కృషి చేసే నాయకత్వం అవసరమైన ఈ సమయంలో మంచా నాగ మల్లేశ్వరి వంటి నాయకురాలు ఈ పదవిలో ఉండటం సంతోషకరమని అన్నారు. కలం తీర్పు స్టేట్ బ్యూరో సాజారావు రామారావు మాట్లాడుతూ, ఆమెకు ఉన్న ప్రజాదరణ, మాట్లాడే తీరు, సమస్యలను అర్థం చేసుకునే విధానం పార్టీకి మేలు చేస్తాయని పేర్కొన్నారు. షైక్ అయూబ్ కూడా మాట్లాడుతూ, ఆమె సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నాయకులు కలిసి మంచా నాగ మల్లేశ్వరిని శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా అభినందనలు తెలిపారు. కార్యక్రమం మొత్తం స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగింది. పాల్గొన్న ప్రతి ఒక్కరూ ఆమె భవిష్యత్తు ప్రయాణం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. పార్టీ నాయకత్వంపై విశ్వాసం, ఐక్యత స్పష్టంగా ప్రతిబింబించిందని, భవిష్యత్తులో పార్టీ కార్యక్రమాలు మరింత ఉత్సాహంగా కొనసాగుతాయని నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో మహిళల పాత్రను మరింత బలపరిచే దిశగా, ఈ నియామకం ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచిందన్నారు.


## టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా జి. యన్. ఆర్ ...

వెంకటగిరి, ఏప్రిల్ 16(ప్రజా ప్రతిభ ):



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా,నెల్లూరు జిల్లా డి. సి. యం. యస్ చైర్మన్ గా జి. యన్. ఆర్ సోషల్ సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ గంగోటి నాగేశ్వరావు (జి. ఎన్. ఆర్ )ను ఎంపిక చేస్తూ పార్టీ అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది.నెల్లూరు జిల్లా డి. సి. యం. యస్ చైర్మన్ గా వ్యవహరిస్తూ రైతు సహకార సంఘ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగింది.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియామకం పట్ల గంగోటి నాగేశ్వరావు (జి. ఎన్. ఆర్ ) అభిమానులు, మిత్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బీసీ సెల్ సెక్రటరీగా పి.వి. అనిల్ కుమార్ బాధ్యతలు



Yuvajana Sramika Rythu Congress Party

తాడేపల్లి
తేది: 15.04.2026

పత్రికా ప్రకటన

పార్టీ అధ్యక్షులు శ్రీ వై.యస్. జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, "ప్రకాశం జిల్లాకు చెందిన దిగువ పేర్కొన్న వారిని వివిధ హోదాలలో" నియమించడమైనది.

PRAKASAM DISTRICT

STATE AFFILIATED WING COMMITTEES

| S.No. | Designation | Name | Constituency |
|---|---|---|---|
| 1 | State Legal Cell Secretary | Nallapu Subbareddy | Darsi |
| 2 | State Intellectuals Forum Secretary | Peddireddy China Obulakonda Reddy (O.K. Reddy) | Kanigiri |
| 3 | State Artisan Cell Secretary | Daggumati Buchi Reddy | Kondepi |

DISTRICT AFFILIATED WING COMMITTEES

| S.No. | Designation | Name | Constituency |
|---|---|---|---|
| 1 | District SC Cell Vice-President | Melam Guruvaiah (Madhu) | Ongole |
| 2 | District SC Cell Secretary | Rayapati China Subba Rao | Kondepi |
| 3 | District Social Media Wing Vice-President | Mannem Mahesh Babu | Kondepi |
| 4 | District Social Media Wing General Secretary | CH. Mahendra Reddy | Ongole |
| 5 | District Intellectuals Forum Vice-President | Manam Sai Dileep Kumar Reddy | Giddalur |
| 6 | District Intellectuals Forum Executive Member | Velupula Venkateswarlu | Giddalur |
| 7 | District Intellectuals Forum Executive Member | Swarna Anjaneyulu | Giddalur |
| 8 | District IT Wing General Secretary | Chittala Srikanth | Kondepi |
| 9 | District IT Wing General Secretary | Vaka Chandra Reddy | Santhanuthalapadu |
| 10 | District BC Cell General Secretary | Tanniru Venkata Krishna | Kondepi |
| 11 | District BC Cell Secretary | Palem Venkata Anil Kumar | Markapuram |

- పార్టీ కేంద్ర కార్యాలయం

#47, Bharatha Matha Road, Tadepalli, Guntur District, Andhra Pradesh – 522501.
Phone: 08645 295551, Fax: 08645 295553, www.ysrcongress.com, Email ID: centralofficeysrcp@gmail.com

ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 16,(ప్రజా ప్రతిభ ):

వైఎస్సార్‌సీపీ ప్రకాశం జిల్లా బీసీ సెల్ సెక్రటరీగా, పి.వి. అనిల్ కుమార్ ఎంపిక కావడం పట్ల జిల్లా రాజకీయ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది. పార్టీ పట్ల నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేస్తూ వచ్చిన అనిల్ కుమార్‌కు ఈ బాధ్యతలు రావడం విశేషంగా భావిస్తున్నారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ తనకు అప్పగించిన బాధ్యతపై స్పందిస్తూ, తనపై నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యతను అప్పగించిన మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ అన్నా రాంబాబు, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి, యువ నాయకుడు అన్నా కృష్ణ చైతన్యలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ బాధ్యత తనపై మరింత బాధ్యతను పెంచిందని, పార్టీ బలోపేతానికి కట్టుదిట్టంగా పనిచేస్తానని పేర్కొన్నారు.ప్రత్యేకంగా బీసీ వర్గాల సంక్షేమం, పార్టీ విస్తరణపై దృష్టి సారిస్తూ గ్రామస్థాయి నుంచి కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, ప్రభుత్వ పథకాలను అర్హులైన వారికి చేరవేయడం తన ప్రధాన లక్ష్యంగా ఉండనుందని వెల్లడించారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు అనిల్ కుమార్ నియామకంపై స్పందిస్తూ, ఆయన నాయకత్వంలో బీసీ సెల్ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా పార్టీ కార్యక్రమాలను చురుకుగా నిర్వహిస్తూ, కార్యకర్తలకు మరింత ఉత్సాహం నింపుతారని తెలిపారు.ఈ నియామకం ద్వారా ప్రకాశం జిల్లాలో వైఎస్సార్‌సీపీ మరింత బలపడే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ కు వాకాడు టిడిపి నాయకులు అభినందనలు, ఘన సన్మానం



వాకాడు ఏప్రిల్ 16 ప్రజా ప్రతిభ

తిరుపతి జిల్లా. వాకాడు: గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాసిం సునీల్ కుమార్ రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శిగా నియమితులు కావడంతో గురువారం సాయంత్రం వాకాడు మండలం టిడిపి నాయకులు అభినందనలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ, గజమాల, శాలువా తో ఘనంగా సత్కరించారు. రాబోవు రోజుల్లో పార్టీలోనూ రాజకీయ అత్యున్నత పదవులు, రాజ్యాంగ అత్యున్నతపదులను అధిరోహించి గూడూరు నియోజకవర్గం ఎమ్మెల్యేలోనే ఓ ట్రెండ్ సెట్టర్ ఎమ్మెల్యే గా చిరకాలం గుర్తుండిపోయే విధంగా ఉండాలని తమ అభిలాషను ప్రియతమ నాయకుడు కు తెలిపారు. అభిమాన ప్రియతమ నాయకుల అభినందనలకు ఎమ్మెల్యే సునీల్ కుమార్ వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# టీడీపీ సోషల్ మీడియా ద్వంద్వ వైఖరి

## - పోలీసుల అత్యుత్సాహంపై వైస్సార్సీపీ తీవ్ర ఆగ్రహం
## - శ్రీ హరి అరెస్ట్ ఘటనపై మండిపాటు
## - మార్కాపురం సోషల్ మీడియా, షైక్ అయూబ్

**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 16,(ప్రజా ప్రతిభ):**

రాష్ట్ర రాజకీయాల్లో సోషల్ మీడియా వేదికగా పెరుగుతున్న వ్యక్తిగత దాడులు, వాటిపై అమలు అవుతున్న చట్టపరమైన చర్యల్లో కనిపిస్తున్న అసమానతలపై వైస్సార్సీపీ నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా టీడీపీ అధికారిక సోషల్ మీడియా పేజీలలో ప్రత్యర్థి నాయకులపై వ్యక్తిగత విమర్శలు, దూషణలు జరుగుతున్నా ఎలాంటి చర్యలు లేకపోవడం ఒకవైపు ఉండగా, మరోవైపు ప్రభుత్వాన్ని ప్రశ్నించే వైస్సార్సీపీ కార్యకర్తలపై పోలీసులు కేసులు నమోదు చేసి అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారిందని ఆరోపిస్తున్నారు.మాజీ సిఎం వైఎస్ జగన్ మోహనరెడ్డి పై అసభ్యకర వ్యాఖ్యలు, వ్యక్తిగత దూషణలు చేస్తూ పోస్టులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోకపోవడం ద్వంద్వ వైఖరికి స్పష్టమైన ఉదాహరణగా నిలుస్తుందని వైస్సార్సీపీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో చట్టం అందరికీ సమానంగా అమలవ్వాలి అనే నమ్మకం ప్రజల్లో క్రమంగా క్షీణిస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మార్కాపురం వైస్సార్సీపీ సోషల్ మీడియా ప్రతినిధి షైక్ అయూబ్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో అభిప్రాయ స్వేచ్ఛకు ఉన్న ప్రాధాన్యతను అధికారులు విస్మరిస్తున్నారని అన్నారు. అధికార పార్టీని ప్రశ్నించడం తప్పా అనే పరిస్థితి నెలకొన్నదని, ప్రభుత్వంపై విమర్శలు చేస్తే వెంటనే కేసులు పెట్టి అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. ఇటువంటి చర్యలు కొనసాగితే ప్రజలు పోలీసు వ్యవస్థపై నమ్మకం కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఇటీవల వైస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరి అరెస్ట్ ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. మఫ్టీలో వచ్చిన పోలీసులు నడిరోడ్డుపై




వాహనాన్ని అడ్డగించి బలవంతంగా తీసుకెళ్లడం చట్టబద్ధమా అని ప్రశ్నించారు. అధికారిక విధానాలు, నోటీసులు, ప్రక్రియలు పాటించకుండా ఇలా వ్యవహరించడం న్యాయపాల నకు విరుద్ధమని అన్నారు. ఈ చర్యలు జంగిల్ రాజ్ ను తలపిస్తున్నాయని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.ఇది కేవలం ఒక వ్యక్తి అరెస్ట్ మాత్రమే కాదని, విభిన్న అభిప్రాయాలను అణచివేయడానికి జరుగుతున్న పెద్ద కుట్రలో భాగమని అయూబ్ ఆరోపించారు. ప్రభుత్వంపై విమర్శలు చేసే వారిని లక్ష్యంగా చేసుకుని కేసులు పెట్టడం, అరెస్టులు చేయడం ద్వారా భయానక వాతావరణం సృష్టించాలనే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు.అక్రమ అరెస్టులు, రాజకీయ వేధింపులు ఎదురైనా వెనక్కి తగ్గబోమని, మరింత ధైర్యంగా ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు వైస్సార్సీపీ కట్టుబడి ఉందని, ప్రజల మద్దతుతో ఈ విధానాలను ఎదిరిస్తామని తెలిపారు.రాష్ట్రంలో చట్ట పరిపాలన సమానంగా అమలు కావాలని, రాజకీయ ప్రభావం లేకుండా పోలీసులు వ్యవహరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజల్లో అసంతృప్తి మరింత పెరిగే అవకాశం ఉందని, ఇది ప్రభుత్వానికి తీవ్ర ప్రతికూల పరిస్థితులను తీసుకువస్తుందని హెచ్చరించారు.సోషల్ మీడియా వేదికగా పెరుగుతున్న ద్వేషపూరిత ప్రచారాలను అరికట్టడానికి స్పష్టమైన విధానాలు అవసరమని, అందరికీ సమానంగా చట్టం అమలు కావాలని వైస్సార్సీపీ నాయకులు కోరుతున్నారు.ప్రజాస్వామ్యంలో విమర్శలను అణచివేయడం కాకుండా స్వీకరించే ధోరణి అవసరమని, అప్పుడే ప్రజల నమ్మకం నిలుస్తుందని పేర్కొన్నారు.

## కీటక జనిత వ్యాధులపై అవగాహన



**పలమనేరు ఏప్రిల్ 16( ప్రజా ప్రతిభ)**

కీటక జనిత వ్యాధులపై ఆరోగ్య కార్యకర్తలకు అవగాహన కల్పించినట్లు వైద్య సబ్ యూనిట్ అధికారి జయశంకర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు పురుష కార్యకర్తలకు ఆరోగ్య విషయాల పట్ల నెలసరి రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. ముఖ్యంగా కీటక జనిత వ్యాధులు ,దోమల ద్వారా వచ్చే వ్యాధులు మలేరియా, చికెన్ గున్యా, డెంగ్యూ, బోధకాలు, జ్వరాలు వ్యాధుల గురించి ముందస్తు జాగ్రత్తగా ప్రజలకు తెలియజేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. అదేవిధంగా పట్టణ ,గ్రామాల్లో ప్రజలు కలుషిత నీరు ఆహారం ద్వారా వచ్చే వ్యాధులు గురించి క్లుప్తంగా వివరించడం జరిగిందన్నారు. గ్రామాల్లో పైపులైన్లు లీకేజీ కావడంతో అందులో వివిధ రకాల క్రిములు చేరి ప్రజల ఆరోగ్యం పై ప్రభావం చూపుతాయన్నారు. అటువంటి లీకేజీ లేనప్పుడు వెంటనే గుర్తించి వాటిని మరమ్మతులు చేపట్టడానికి సంబంధిత అధికారులను సంప్రదించాలన్నారు. అనంతరం కీలక జనత వ్యాధులు గురించి సూచించే కరపత్రాలను వైద్య సబ్ యూనిట్ అధికారి జయశంకర్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు రాజారెడ్డి, బలరాం, ఎర్రపరెడ్డి, వెంకటరమణ, నాగార్జున పాల్గొన్నారు.

## స్వయం గణనలో పాల్గొన్న గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్






**నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 16(ప్రజా ప్రతిభ):**

గూడూరు రాబోయే జనగన ( జనాభా గణన 2027) లో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వయం గణన (స్వయం గణన) ప్రక్రియలో గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ నేడు చురుగ్గా పాల్గొన్నారు. గురువారం ఉదయం తన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, ఎమ్మెల్యే స్వయంగా ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా తన కుటుంబ వివరాలను నమోదు చేసుకుని స్వయం గణనను పూర్తి చేశారు.ప్రజలకు అవగాహన మరియు పిలుపు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశాభివృద్ధికి మరియు భవిష్యత్తు ప్రణాళికల రూపకల్పనకు జనగణన అత్యంత కీలకమని పేర్కొన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకుని ప్రభుత్వం కల్పించిన ఈ 'స్వయం గణన' విధానాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు. ముఖ్యంగా రాజకీయ నాయకులు మరియు ప్రజా ప్రతినిధులు,వ్యాపారవేత్తలు మరియు ఉద్యోగులు,క్రీడాకారులు మరియు యువత,సామాన్య ప్రజలుఅందరూ బాధ్యతగా ఈ పోర్టల్‌లో తమ వివరాలను అప్‌డేట్ చేయాలని, తద్వారా ప్రభుత్వానికి ఖచ్చితమైన గణాంకాలు అందుతాయని ఆయన అవగాహన కల్పించారు.పాల్గొన్న అధికారులుఈ కార్యక్రమంలో గూడూరు మున్సిపల్ కమిషనర్ (చార్జ్ ఆఫీసర్), సంబంధిత సూపర్‌వైజర్లు మరియు ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు. ఎమ్మెల్యే స్వయంగా పోర్టల్‌లో వివరాలు నమోదు చేసే ప్రక్రియను వారు పర్యవేక్షించారు.డిజిటల్ పద్ధతిలో జరుగుతున్న ఈ జనగణన ప్రక్రియలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, ఎన్యుమరేటర్లకు పూర్తిస్థాయిలో సహకరించాలని ఈ సందర్భంగా అధికారులు విజ్ఞప్తి చేశారు.

## రామకుప్పం మండల హెడ్‌క్వార్టర్‌లో ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**రామకుప్పం ఏప్రిల్ 16 (ప్రజా ప్రతిభ)**



రామకుప్పం మండల హెడ్‌క్వార్టర్‌లో ప్రాథమిక సౌకర్యాల కొరత కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మార్పీఎస్ నాయకులు పి. వెంకటేష్ మాదిగ తెలిపారు. ముఖ్యంగా బ్యాంక్, అన్నా క్యాంటీన్ పరిసర ప్రాంతాల్లో పబ్లిక్ సౌచాలయం లేకపోవడం వల్ల మహిళలు, వృద్ధులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు.ప్రతిరోజూ ఈ ప్రాంతంలో ప్రయాణికులు, ప్రజల రాకపోకలు అధికంగా ఉన్నప్పటికీ అవసరమైన మౌలిక వసతులు లేకపోవడం బాధాకరమని అన్నారు. ఇది ప్రజల గౌరవం, ఆరోగ్యానికి సంబంధించిన కీలక అంశమని ఆయన స్పష్టం చేశారు.అందువల్ల సంబంధిత అధికారులు ఈ సమస్యను అత్యవసరంగా పరిగణించి, తక్షణమే పబ్లిక్ సౌచాలయం నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజల సౌకర్యం, గౌరవం కాపాడే దిశగా అధికారులు వెంటనే స్పందించాలని కోరుతున్నాను.

## ఇంటర్ పరీక్షల్లో విశేష ప్రతిభ కనబరిచిన దళిత ఆణిముత్యాలు

**రామకుప్పం ఆగస్టు 16, (ప్రజా ప్రతిభ)**





ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో రామకుప్పం మండలంలో నిరుపేద కుటుంబాల్లో జన్మించి దాదాపు తొమ్మిది వందల పై మార్కులు సాధించిన దళిత కుటుంబాల ఆడబిడ్డలు సాధించిన ప్రతిభకు పలువురు తమ అభినందనలు తెలియజేశారు. మండల పరిధిలోని 90 బంధార్లపల్లి పంచాయతీ లింగాపురం గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం మాదిగ కుమార్త హారిక పరమ సముద్రం బాలికల కళాశాలలో చదివింది మరో విద్యార్థిని ఇదే పంచాయతీ నేర్ణల్లి గ్రామానికి చెందిన రాజన్న కుమార్తె హర్షిని తిరుపతి పద్మావతి కళాశాలలో ద్వితీయ సంవత్సరం పూర్తి చేసుకుని ఉత్తమ ఫలితం సాధించడంపై మండలంలోని పలువురు ప్రజా సంఘాలు దళిత సంఘాలు తమ అభినందనలు తెలియజేస్తూ విద్యకు పేదరికం అడ్డు కాదని పేదింటి విద్యా కుసుమాలు మున్ముందు ఉన్నత స్థానాలకు చేరుకొని తమ కుటుంబాలతో పాటు ప్రజాసేవ చేయడానికి అవకాశం ఇవ్వాలని ఆకాంక్షిస్తున్నట్లు వారి పేర్కొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాల్లో వివేకానంద స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 16(ప్రజా ప్రతిభ):**

అగ్నిమాపక వారోత్సవాలు లో భాగముగా మూడవ రోజు గూడూరు అగ్నిమాపక కేంద్రము నకు వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు వచ్చి అగ్నిమాపక పరికరములు మరియు రెస్క్యూ పరికరములు పని చేయు విధానములు తెలుసుకున్నారు. మరియు వారికి కరపత్రములు పంచి కేంద్రము నుంచి ర్యాలీ గా బయలు దేరి వెల్లడమైనది. మరియు సొసైటీ లో ఉన్నటువంటి కె ఎం కె అపార్ట్ మెంట్,



సాయి రామ్ అపార్ట్ మెంట్, పార్క్ అవెన్యూ అపార్ట్ మెంట్ నందు కేంద్రాధికారి డి.వి.రమణయ్య ఫైర్ సేఫ్టీ గురించి తెలుపుతూ అపార్ట్ మెంట్ లో అగ్ని ప్రమాదాలు జరిగినపుడు లిఫ్ట్ ను ఉపయోగించరాదు. మెట్లు మార్గమున మాత్రమే కిందకు రావలెను, ఫ్లాట్ ల యందు ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ జరిగినపుడు ప్రాథమిక దశలోనే గుర్తించి మీ దగ్గరలోని ఉన్నటువంటి డి సి పి ను ఉపయోగించుకొని పై ప్రమాదమును కంట్రోల్ చేసుకొనవచ్చును . ఏదయినా ఇండ్ల యందు గ్యాస్ లీక్ అయిన ఎటువంటి భయం లేకుండా రెగ్యులేటర్ ను అపుకోనవచ్చును అలాగే ఎటువంటి ఎలక్ట్రికల్ స్విచ్ ల ను ఆన్ అండ్ ఆఫ్ చేయకూడదు. ఏదయినా అగ్ని ప్రమదము జరిగినపుడు బయటకు వచ్చే మార్గము లేనపుడు సెల్లార్ నుండి రోప్ ద్వార గాని లేదా గట్టి చీరలను ముడి వేసుకొని జాగ్రతగా దిగవలెను . ప్రతి మూడు నెలలకు ఒకసారి ఫైర్ సేఫ్టీ ఎక్విప్మెంట్ ను తనిఖీ చేసుకోవలెను, అగ్ని ప్రమాదమును తోలి దశలో గుర్తించినట్లయితే ఎక్కువ నష్టం జరగకుండా నివారించవచ్చు, అలాగే అపార్ట్ మెంట్ నివాసులకు ఫైర్ ఎక్విప్మెంట్ పరికరములు చూపించడం జరిగినది. ఈ కార్యక్రమములో సిబ్బంది డి. విజయ్ కుమార్ ఏ ఎస్ ఎఫ్ఓ.పి.ప్రదీప్ ఎల్ ఎఫ్, ఈ.శ్రీహరి డి ఓ పి మరియు కె.రవీంద్ర రెడ్డి పాల్గొన్నారు.

## శ్రీ జగద్గురు ఆదిశంకరాచార్య జయంతి

### - మహోత్సవాలకు ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ.



**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 16,(ప్రజా ప్రతిభ):**

మార్కాపురం పట్టణంలో నిర్వహించనున్న శ్రీ శ్రీ శ్రీ జగద్గురు ఆదిశంకరాచార్య జయంతి మహోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను భక్తి, శ్రద్ధల మధ్య ఘనంగా ఆవిష్కరించారు. ఏప్రిల్ 20 మరియు 21 తేదీలలో నిర్వహించనున్న ఈ మహోత్సవాల కోసం ఏప్రిల్ 15 సాయంత్రం మార్కాపురంలోని శ్రీ శ్రీ శ్రీ జగద్గురు ఆది శంకరాచార్య దేవస్థానంలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి ఆహ్వాన పత్రికను విడుదల చేశారు.ఈ సందర్భంగా దేవస్థానం ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. వేదమంత్రాల నినాదాల మధ్య సంప్రదాయ పద్ధతిలో ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ జరగడం విశేషంగా నిలిచింది. పట్టణానికి చెందిన బ్రాహ్మణ ప్రముఖులు, అర్చక పురోహితులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి మరింత గౌరవాన్ని తీసుకొచ్చారు.పట్టణ అర్చక పురోహిత అధ్యక్షుడు రెంటచింతల మధుసూదన శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తంగిరాల నాగ జగన్నాథ్, దేవస్థానం ప్రధాన అర్చకుడు సోమయాజుల హరిప్రసాద్ శర్మ, పురాణం సుబ్రహ్మణ్యం, కమలపురి శ్రీనివాసరావు, సోమయాజుల రామకృష్ణ, సోమయాజుల భాస్కర్, సోమయాజుల మల్లయ్య, ప్రసాద్ స్వామి, బి గోపాలకృష్ణ, వి శేష సాయి, మార్కండేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకుడు ఆంజనేయ శర్మ, తేజ శర్మ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు, ఆదిశంకరాచార్యులు భారతీయ ఆధ్యాత్మిక చరిత్రలో అగ్రగామి స్థానాన్ని సంపాదించుకున్న మహానుభావుడు అని తెలిపారు. ఆయన బోధనలు, అద్వైత సిద్ధాంతం సమాజానికి మార్గదర్శకంగా నిలిచాయని పేర్కొన్నారు. ఇటువంటి మహానుభావుడి జయంతిని ఘనంగా నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.మహోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. రెండు రోజులపాటు జరిగే ఈ వేడుకల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, వేదపారాయణాలు, హోమాలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు నిర్వహించనున్నారు. వివిధ ప్రాంతాల నుండి పండితులు, అర్చకులు పాల్గొని భక్తులకు ఆధ్యాత్మిక సందేశాలను అందించనున్నారు.అలాగే భక్తులకు అన్నదానం, తీర్థప్రసాదాల పంపిణీ వంటి కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు.మహోత్సవాల సందర్భంగా దేవస్థానం పరిసరాల్లో ప్రత్యేక అలంకరణలు, దీపాలంకరణలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ మహోత్సవాలకు పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని, ఆదిశంకరాచార్యుల ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు.

## ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన వివేకానంద విద్యార్థులు





**గంగవరం ఏప్రిల్ 16 ( ప్రజా ప్రతిభ)**



గంగవరం మండల పరిధిలో వివేకానంద కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఇంటర్, మొదట, ద్వితీయ సంవత్సరాల ఫలితాల్లో మంచి మార్కులతో ప్రభంజనం సృష్టించారని కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు నాయుడు, అకాడమీ డైరెక్టర్ నీరజ్ ప్రసాద్ నాయుడు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మంచి ఫలితాలు సాధించిన విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థుల కోసం మా ఉపాధ్యాయ సిబ్బంది చేసిన సాహసమే ఇంటర్ పరీక్షల్లో మంచి ఫలితాలు వచ్చాయని పేర్కొన్నారు. పిల్లలు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అనుభవం కలిగిన ఉపాధ్యాయుల చేత నాణ్యమైన విద్యను అందించమన్నారు. అదేవిధంగా అప్పుడప్పుడు అదనపు తరగతులు నిర్వహించి విద్యార్థులకు మంచి జ్ఞానోదయం కలిగించామన్నారు. మంచి ఫలితాలు రావడానికి ప్రయత్నించిన ఉపాధ్యాయులకు వారు చెప్పిన పాఠాలను దృష్టిలో పెట్టుకొని పరీక్షల్లో క్షుణ్ణంగా రాసి ఎక్కువ మార్కులతో పాటు పాఠశాలకు మంచి పేరు తెచ్చినందుకు విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఫలితాల్లో ఎస్. తబసుం,(461/470, ఎంపీసీ) (టీజీ. రోహిత456/470 ఎంపీసీ) ,(ఎస్ .పూజ 474)500 సీఈసీ) ఇంటర్ రెండవ సంవత్సరంలో (ఎస్ .అప్స అంజూం 982/1000 ఎంపీసీ) (ఎస్. నూర్ షావలి 942/1000 ఎంపీసీ) (ఎస్. పస్మినా 940/1000 బై పిసి) , మార్కులు సాధించారన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మార్కులు సాధించడానికి ఇక్కడ చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన చదువును అందించి పాఠశాలకు మంచి పేరు తెస్తామన్నారు.

## పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీ నగర్,దండూరా కాలనీలో కార్డన్, సెర్చ్ కార్యక్రమం

**నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 16(ప్రజా ప్రతిభ):**

ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 60 ఇళ్లను తనిఖీ చేయగా, సరైన పత్రాలు లేని 10 ద్విచక్ర వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో గూడూరు టు టౌన్, వన్ టౌన్ మరియు రూరల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ చర్యలు ఉన్నతాధికారుల పర్యవేక్షణలో నిర్వహించబడినవి.అలాగే ప్రజలతో అవగాహన సమావేశం నిర్వహించి గంజాయి వినియోగం దుష్ప్రభావాలు, అత్యవసర సేవల కోసం 112 నంబర్ వినియోగం, రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై జాగ్రత్తలు, దొంగతనాల నివారణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు.



## డాక్టర్ పాశం సునీల్ కుమార్ నియామకంపై హర్షం

### - ఈశ్వరవాకలో మిన్నంటిన టీడీపీ సంబరాలు



**చిట్టమూరు ఏప్రిల్ 16 ప్రజా ప్రతిభ**

తిరుపతి జిల్లా చిట్టమూరు .తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ పాశం సునీల్ కుమార్ నియమితులవ్వడం పట్ల గూడూరు నియోజకవర్గవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో చిట్టమూరు మండలం ఈశ్వరవాక గ్రామంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా సంబరాలు నిర్వహించాయి.చిట్టమూరు మండల పార్టీ అధ్యక్షులు వనపర్తి కిషోర్ నాయుడు సూచన మేరకు, సొసైటీ చైర్మన్ గుండుబోయిన కస్తూరయ్య సలహాతో ఈ వేడుకలు జరిగాయి. పార్టీ కార్యకర్తలు, నాయకులు భారీగా తరలివచ్చి బాణసంచా కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు.

**ఎమ్మెల్యే ఆశయాలకు అనుగుణంగా పదవి: ఎల్లసిరి నాగార్జున**

ఈ సందర్భంగా గూడూరు నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎల్లసిరి నాగార్జున మాట్లాడుతూ, పాశం సునీల్ కుమార్ కష్టానికి, పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధతకు ఈ పదవి దక్కిందని కొనియాడారు. స్థానిక ఎమ్మెల్యే ఈ నియామకం పట్ల ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ, సునీల్ కుమార్ కి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి సునీల్ కుమార్ మరింత కృషి చేస్తారని, ఎమ్మెల్యే నాయకత్వంలో నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడిపిస్తామని నాగార్జున ధీమా వ్యక్తం చేశారు.ఈ సంబరాల్లో టీడీపీ యువ నాయకులు రవి, మురళి, శ్రీను, సీనియర్ నాయకులు సుబ్బయ్య, సురేష్ పాల్గొన్నారు. అలాగే గ్రామస్తులు ఈశ్వర్, మనీ మరియు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్యార్థులకు వస్తువుల పంపిణీ



**వాకాడు ఏప్రిల్ 16 ప్రజా ప్రతిభ**

తిరుపతి జిల్లా వాకాడు..భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేత్కర్ జయంతిని పురస్కరించుకొని, మదర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వల్లమేడు పాఠశాలలో సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. సంస్థ అధ్యక్షులు వాకాటి సంపత్ కుమార్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఆరోగ్యం, పాఠశాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పలు ఉపయోగకరమైన వస్తువులను పంపిణీ చేశారు. ముఖ్యంగా బట్టా సునీల్ కుమార్ - ప్రతిమ దంపతులు తమ ఉదారతను చాటుకుంటూ పాఠశాల అవసరాల నిమిత్తం వాటర్ కాన్, కుళాయి పాత్రతో పాటు విద్యార్థుల ఆరోగ్య పర్యవేక్షణ కోసం వెయిట్ మిషన్‌ను విరాళంగా అందజేశారు. అదేవిధంగా, ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని 40 మంది విద్యార్థినీ విద్యార్థులకు వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు.?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ, అంబేత్కర్ ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులకు సేవ చేయడం అభినందనీయమని కొనియాడారు. విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని, విద్యార్థులు అంబేత్కర్‌ను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంత పాఠశాలల్లో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల పేద విద్యార్థులకు ఎంతో ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొంటూ, మదర్ సొసైటీ సేవలను అభినందించారు.?బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వర రావు మాట్లాడుతూ, విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు వాటర్ బాటిల్స్, ఇతర సామగ్రిని అందజేయడం మదర్ సొసైటీకి విద్యార్థుల ఆరోగ్యంపై ఉన్న బాధ్యతను తెలియజేస్తుందని అన్నారు. విద్యార్థుల కోసం ముందుకు వచ్చిన దాతలు బట్టా సునీల్ కుమార్ - ప్రతిమ దంపతులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్నవారు ఇలాంటి పాఠశాలలను ఆదుకోవాలని ఆయన సూచించారు.?ఈ కార్యక్రమంలో బిజెపి మండల మాజీ అధ్యక్షులు కాల వల్లిప్రసాద్, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు తీపలపూడి రమణయ్య, వల్లమేడు నీటి సంఘం అధ్యక్షులు మీజూరు వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైన వస్తువులను అందించినందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మదర్ సొసైటీకి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## 16 వ తారీకు నుంచి ఏప్రిల్ 30వ తారీకు వరకు స్వీయ గణనను నమోదు



**నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 16(ప్రజా ప్రతిభ):**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనగణన 2027లో భాగంగా ఈరోజు నుంచి ఏప్రిల్ 30వ తారీకు వరకు స్వీయ గణనను ప్రారంభించడం జరిగింది. అందులో భాగంగా ఈరోజు శ్రీశ్రీశ్రీ పెనుశీల లక్ష్మీనరసింహస్వామి ఆలయ ట్రస్ట్ మాజీ చైర్మన్ తానంకి నానాజీ ,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిల్లకూరు నీరజ మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కొండా రామ చంద్రా రెడ్డి నాయకులు పట్టాభి రెడ్డి మరియు దాసరి రామ్ ప్రసాద్ స్వీయ నమోదు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్యూమరేటర్ అమ్రుల్, వార్డు ఇంచార్జ్ పరిపాలనా కార్యదర్శి శివ కృష్ణ తదితరులు ఉన్నారు.

# ప్రజల దాహార్తికిచ్చేందుకు శీతల చలివేంద్రం ఏర్పాటు

### - చలివేంద్రం ప్రారంభం.

**వాకాడు ఏప్రిల్ 16. ప్రజా ప్రతిభ**




తిరుపతి జిల్లా వాకాడు..వివిధ పనుల మీద మండల కాంప్లెక్స్ కు వచ్చే ప్రతి వ్యక్తికి ఈ వేసవికాలంలో చల్లని నీటిని అందించే నిమిత్తం ఎం వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ శీతల చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం దానిని నేను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని వాకాడు మండల తహసిల్దార్ ఎస్ డి ఇక్బాల్ అన్నారు. గురువారం కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన విద్యా ప్రదాత స్వర్గీయ ముప్పవరపు వెంకటేశ్వరరావు శ్రీమతి ఆదిలక్ష్మి జ్ఞాపకార్థం ఎం వి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ 18 వ వార్షికోత్సవం సందర్భంగా ప్రజల దాహార్తిని తీర్చే నిమిత్తం శీతల చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని వాకాడు తాసిల్దార్ ప్రారంభించి కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ఆయనే స్వయంగా చల్లని నీటిని అందించడం విశేషం. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో ప్రజలకు అవసరమైన ఈ చలివేంద్రం ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని శీతల చలివేంద్రశీ ద్వారా వేసవి దాహార్తిని తీర్చుకోవాలని ఇలాంటి మంచి కార్యక్రమాన్ని తన చేతుల మీదగా ప్రారంభించడం ఎంతో అభినందించదగ్గ విషయమని ఈ కార్యక్రమంలో నన్ను భాగస్వామ్యం చేయడం చాలా ఆనందదాయకమన్నారు. ఇప్పటికే పలు పర్యాయాలు వాగాడులో జరిగిన కార్యక్రమాలకు నన్ను ఆహ్వానించడం జరిగిందని నేటికీ ఈ చలివేంద్రం ప్రారంభించడం ద్వారా ఎంత మంచి కార్యక్రమాలను తాను మిస్ అయ్యానని వివిధ పనుల కారణంగానే ఎంవి రావు ఫౌండేషన్ సేవా కార్యక్రమాలకు హాజరు కాలేయకపోయానని నేటితో ఆ సమస్య తీరిందన్నారు. ఎంవి రావు ఫౌండేషన్ గత 18 సంవత్సరాలలో 11027 కార్యక్రమాలు చేయడం ఇది ఒక గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ అని ఆయన కొనియాడారు. తమ ఫౌండేషన్ చేసే ఈ కార్యక్రమానికి తహసిల్దారు గారు ముఖ్యఅతిథిగా రావడం అభినందనీయమని లీలామోహన్ కృష్ణ అన్నారు. తన తండ్రి దగ్గర విద్యను అభ్యసించిన చిన్నారులు ఇద్దరు ఈ కార్యాలయంలో ఉండటం వల్ల వారి అభ్యర్థన మేరకు ఈ చలివేంద్రాన్ని ప్రారంభించామని ప్రతి ఒక్కరూ ఈ చల్లని నీటిని తాగి సేద తీరాలని ఆయన కోరారు. అనంతరం తాసిల్దార్ శీతల చలివేంద్రాన్ని ప్రారంభించి అక్కడ ఉన్న ప్రతి ఒక్కరికి తాగునీటిని అందించారు. ఈ వేసవి చలివేంద్రం ఆగస్టు వరకు కొనసాగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంవీ రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ కార్యదర్శి ఎం విజయలక్ష్మి, తహసిల్దార్ ఎస్ డి ఇక్బాల్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పామంజి కృష్ణయ్య ఎన్ఎంయు వాక్యాలు డిపో అధ్యక్షులు ప్రశాంత్,ఆరోగ్య కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## పిల్లల్లో విజ్ఞానాన్ని పెంపొందించేందుకు కౌన్ బనేగా ఛాంపియన్ కార్యక్రమం





**నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 16(ప్రజా ప్రతిభ):**

రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా గూడూరు విద్యాశాఖ అధికారులు పిల్లల్లో ఉండే విజ్ఞానాన్ని పెంపొందించేందుకు కౌన్ బనేగా ఛాంపియన్ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని పిల్లలు ఓటమిని ఛాలెంజ్గా తీసుకొని మరల గెలుపొందేందుకు కష్టపడాలని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణ సమీపంలోని చవటపాలెం ప్రభుత్వ పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో కౌన్ బనేగా ఛాంపియన్ క్విజ్ పోటీల మెగా ఫైనల్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి పోటీల్లో పాల్గొని పలు ప్రశ్నలకు సమాధానాలు తెలియజేసి ఎమ్మెల్యే అందరిని ఉత్సాహపరిచారు విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులను ఎమ్మెల్యే అందజేశారు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా గూడూరు విద్యాశాఖ అధికారులు మండల స్థాయిలో కౌన్ బనేగా ఛాంపియన్ ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాల విద్యార్థులతో నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. దీనివల్ల పిల్లల్లో ఉండే విజ్ఞానం పెరుగుతుందని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాదయాత్రలో చెప్పిన విధంగా గెలిచిన వెంటనే టీచర్ పోస్టులు భర్తీ చేశారని గుర్తు చేశారు. ఇటువంటి కార్యక్రమాలను విద్యార్థుల ఉపయోగించుకొని తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో సంపత్ కుమార్ ,ఎంఈఓ కాంచన ,దశరథ రామిరెడ్డి ,పవన్ కుమార్ పెంచలయ్య ,సురేంద్ర,నాగరాజు, చెంచురామయ్య ,శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

## ఐ.ఎన్.టి.ఎస్.ఓ సెకండ్ లెవెల్ ఒలంపియాడ్ పరీక్షలో ప్రతిభ కనుపరిచిన శ్రీ చైతన్య విద్యార్థులు



**నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 16(ప్రజా ప్రతిభ):**

గూడూరులోని సనత్ నగర్ లో ఉన్న శ్రీ చైతన్య ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్దులు ఐ.ఎన్.టి.ఎస్.ఓ సెకండ్ లెవెల్ ఒలంపియాడ్ పరీక్షలో ప్రతిభ కనపరిచారు.ఒక్క శ్రీ చైతన్య గూడూరు బ్రాంచ్ నుంచే అత్యధిక సంఖ్యలో 330 మంది విద్యార్దులు ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ కోటా శ్రీనివాసులు తెలిపారు. బహుమతులు సాధించిన విద్యార్దులకు పాఠశాల ప్రాంగణంలో అభినందన సభ నిర్వహించారు.అనంతరం పురపాలక కార్యాలయంలో కమిషనర్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా విద్యార్దులకు బహుమతులు అందజేశారు.అనంతరం కమిషనర్, తదితరులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎజిఎం శ్రీకాంత్,పాఠశాల డీన్లు శ్రీహరి బాబు,హరి బ్రహ్మ యాదవ్,గాంధీ, ఒలంపియాడ్ ఇంచార్జిలు మల్లీ సింగ్,సాయి చందన, ప్రైమరీ ఇంచార్జి చందన,ప్రీ ప్రైమరీ ఇంచార్జి కిరణ్మయి, మల్లికార్జున సింగ్,శేషమ్మ, భవ్య శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## బి. సి. కాలనీలో పోషణ పక్వడా కార్యక్రమం...



**వెంకటగిరి, ఏప్రిల్ 16(ప్రజా ప్రతిభ ):**

వెంకటగిరి ఐ. సి. డ్. యస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో బంగారుపేట బి. సి కాలనీలో గురువారం పోషణ పక్వాడా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా పి. డి వసంత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల సమగ్ర అభివృద్ధికి తల్లి దండ్రులు ప్రతిరోజు కొంత సమయం కేటాయించాలని తెలిపారు. పిల్లలకు సంప్రదాయం ఆహారపు అలవాట్లు నేర్పించాలని తెలిపారు. సి. డి . పి. వో శంషాద్ బేగం మాట్లాడుతూ తల్లులకు బిడ్డల సంరక్షణ, గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన పౌష్టిక ఆహారంపై అవగాహనా కల్పించడం జరిగింది.నోడల్ ఆఫిసర్ వాసంతి మాట్లాడుతూ పిల్లలకు ఆహార విషయంలో జాగ్రత్తలు పాటించాలని,జంక్ ఫుడ్ ఆహారం ద్వారా కలిగే నష్టాలను వివరించడం జరిగింది . తల్లి బిడ్డ పుట్టిన ఆరు నెలల వరకు తల్లి పలు మాత్రమే ఇవ్వాలన్నారు. తరువాత మాత్రమే అనుబంధ పోషక ఆహారం ఇవ్వాలని తెలిపారు. రేణిగుంట సి. డి. పి. వో కృష్ణవేణి మాట్లాడుతూ సభ్యులు ప్రతి ఒక్కరికి వి. ఓలు పోషణ విషయంలో అవగాహనా కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ వినిషా, టీ. వి. యస్ ట్రస్ట్ లక్ష్మి, టీ. వి. యస్ ట్రస్ట్ ప్రతినిధి రవి, అంగన్వాడీ కార్యకర్తలు,ఏ. యన్. యంలు, ఆశ లు పాల్గొన్నారు.

## కార్యకర్తల స్థాయి నుండి టి డి పి రాష్ట్ర కార్యదర్శిగా శ్రావణి రెడ్డి నియామకం



**నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 16(ప్రజా ప్రతిభ):**



ఉమ్మడి నెల్లూరు జిల్లా, గూడూరు మండలం,ప్రస్తుతం గూడూరు మునిపాలిటీ పరిధిలోని చెన్నూరు టీడీపీ సీనియర్ నాయకురాలు, తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు మట్టం శ్రావణి రెడ్డి ని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గా టీడీపీ పార్టీ అధిష్టానం నియమించిన సంగతి తెలిసిందే.శ్రావణి రెడ్డి మాట్లాడు తూ,ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆశయాలు ఆలోచనలు నచ్చి టీడీపీ లో చేరడం, అప్పటి నుండి ఇప్పటి దాకా సునీల్ కుమార్ వెంట నడుస్తూ, పార్టీ కి సేవలు చేస్తున్నాను అని, ఈరోజు రాష్ట్ర కార్యదర్శి పదవి రావడానికి కూడా ఎమ్మెల్యే సునీల్ కుమార్ ప్రోత్సాహం కూడా ఉందని, అందుకు ఎమ్మెల్యే సునీల్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. గతంలో టీడీపీ ఎంపీటీసీ గా గెలుపొందిన ఆమె గూడూరు మండలం వైస్ ఎంపీపీ గా పదవి చేపట్టి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. ప్రస్తుతం చెన్నూరు లో సిమెంట్ రోడ్లు, నీటి సౌకర్యం, పారిశుధ్యం విషయం లో చాలా అభివృద్ధి చేస్తున్నారు. శ్రావణి రెడ్డి మాట చెబితే కచ్చితంగా నెరవేరుస్తారు అని గూడూరు మండలం లో ఎవరిని అడిగినా చెబుతారు.సమస్య అని ఏ సమయంలో ఫోన్ చేసినా కచ్చితంగా స్పందించి కార్యకర్తలకోసం పనిచేసే శ్రావణి రెడ్డి కి, ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉత్తమ కార్యకర్తగా బహుమతి కూడా తీసుకున్నారు.పలువురు పెద్దలు, అభిమానులు ఆమెకి అభినందనలు తెలియజేసారు.టీడీపీ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి కచ్చితంగా గుర్తింపు ఉంటుందని మట్టం శ్రావణి రెడ్డి తెలియజేసారు. నాకు రాష్ట్ర కార్యదర్శి పదవి వచ్చేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే కి, పార్టీ పెద్దలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానుఅని శ్రావణి రెడ్డి అన్నారు.నాయకురాలు శ్రావణి రెడ్డి. పార్టీ కోసం అహర్నిశలు పనిచేస్తూ,లక్షలు ఖర్చుపెట్టిన నాయకురాలు శ్రావణి రెడ్డి.శ్రావణి రెడ్డి మాట చెబితే కచ్చితంగా నెరవేరుస్తారు అని గూడూరు మండలం లో ఎవరిని అడిగినా చెబుతారు.సమస్య అని ఏ సమయంలో ఫోన్ చేసినా కచ్చితంగా స్పందించి కార్యకర్తలకోసం పనిచేసే శ్రావణి రెడ్డి కి, ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉత్తమ కార్యకర్తగా బహుమతి కూడా తీసుకున్నారు.పలువురు పెద్దలు, అభిమానులు ఆమెకి అభినందనలు తెలియజేసారు.టీడీపీ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి కచ్చితంగా గుర్తింపు ఉంటుందని మట్టం శ్రావణి రెడ్డి తెలియజేసారు. నాకు రాష్ట్ర కార్యదర్శి పదవి వచ్చేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే కి, పార్టీ పెద్దలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానుఅని శ్రావణి రెడ్డి అన్నారు.

# ఘనంగా "మనబడి... జ్ఞాన బాట" ర్యాలీ






**నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 16(ప్రజా ప్రతిభ):**
కావలి మండలంలోని సర్వాయపాలెం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల పరిధిలో ప్రధానోపాధ్యాయులు తోట. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 2026-2027 విద్యా సంవత్సరానికి గాను నూతన విద్యార్థుల చేరికలను ప్రోత్సహిస్తూ, ప్రతి గ్రామంలోని పాఠశాలకు మరియు ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి, ప్రతి బిడ్డను బడిలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలోని నిపుణులైన ఉపాధ్యాయుల సేవలను వినియోగించుకోవాలని ఈరోజు మనబడి... జ్ఞాన బాట ర్యాలీని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వారోత్సవాల సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తోట. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... "విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలలు పునాదని, మా పాఠశాలలో అత్యాధునిక వసతులు, నాణ్యమైన బోధన అందుబాటులో ఉన్నాయని, 2026-2027 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పిల్లలను సర్వాయపాలెం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించాలని"...విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తోట. వెంకటేశ్వర్లు, పాఠశాల విద్యా కమిటీ వైస్ చైర్మన్ సంపూర్ణమ్మ, ఉపాధ్యాయులు సి. హెచ్. చెంచయ్య, పి. సువర్ణలక్ష్మి, పి. శివరామయ్య, యు. విజయలక్ష్మి, ఎం. అరుణకుమారి, పి. ఫిరోజ్ ఖాన్, జి. అనిత, కె.వి. రత్నం, డి. సుబ్బారావు, సి. హెచ్. అన్నపూర్ణ, కె.మాధవి, బోధనేతర సిబ్బంది ఎ. సాయికుమార్, ఐ. కిరణ్, కుమార్, బి. పద్మ, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## అనధికార లేఔట్లను క్రమబద్ధీకరించుకోండి

**- మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు.**



**నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 16(ప్రజా ప్రతిభ):**
రాష్ట్ర ప్రభుత్వం అనధికార లేఔట్లు, ప్లాట్లను క్రమబద్ధీకరించుకునేందుకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డెవలప్మెంట్ విభాగము జీవో నెంబర్ 134 ప్రకారం ప్రజలు సద్వి చేసుకోవాలని గూడూరు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుఓ సూచించారు. గూడూరు రెండు పట్టణంలోని ఎగువ వీరారెడ్డిపల్లి రెవెన్యూ పరిధి సర్వే నంబర్ 1810 ఏ, బీ,సీ 1811ఏ, బి1,బి2,బి3సి 1812 - 1, 1ఏ విస్తీర్ణంలో ఏ .5.14 సెంట్లలో అనధికారికంగా వేసిన లేఔట్ ను ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 134 ప్రకారం క్రమబద్ధీకరించుకున్నారని కమిషన్ తెలిపారు. గూడూరు పట్ల పరిధిలోని ప్రజలు 30-06-2025 వరకు వేసిన అనధికార లేఅవుట్లు ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం క్రమబద్ధీకరించుకోవాలని ఆయన తెలిపారు.

## గూడుపుమ్మ తల్లిని దర్శించుకున్న టీడీపీ కన్వీనర్ దంపతులు



**నక్కపల్లి, ఏప్రిల్ 16, (ప్రజా ప్రతిభ) :**
మండలంలో కొలువైన ప్రసిద్ధ శ్రీ రేబాక గూడుపుమ్మ తల్లి అమ్మవారిని గురువారం నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ దంపతులు సతీసమేతంగా దర్శించుకున్నారు. గురువారం ఉదయం ఆలయానికి విచ్చేసిన వెంకటేష్, ఆయన సతీమణి హేమలత దంపతులకు ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. నియోజకవర్గ ప్రజల సుఖసంతోషాలు, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు కన్వీనర్ తెలిపారు. పూజా కార్యక్రమం అనంతరం ఆలయ మర్యాదలతో వెంకటేష్, హేమలత దంపతులను అమ్మవారి శేష వస్త్రంతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ గూడుపుమ్మ తల్లి దయతో నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ నాయకులు గంట్యాడ రమేష్‌తో పాటు కూటమి నాయకులు, స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దర్శనానంతరం ఆలయ ప్రాంగణంలో ఉన్న భక్తులతో వెంకటేష్ కాసేపు ముచ్చటించారు.

## శ్రీ ప్రకాష్‌లో వ్యక్తిత్వ వికాస సదస్సు

**- నాయకత్వానికి 10 సూత్రాలు**





**నక్కపల్లి, ఏప్రిల్ 16, (ప్రజా ప్రతిభ) :**
శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల ఆధ్వర్యంలోని స్పేసెస్ డిగ్రీ కళాశాలలో గురువారం వ్యక్తిత్వ వికాసంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. బెంగళూరు మాస్టర్ బిజినెస్ స్కూల్ కోచ్‌లు రమేష్ బటావియ, ఆశాజైన్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. డిగ్రీ, జూనియర్ కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేశారు. ఈ సందర్భంగా రమేష్ బటావియ మాట్లాడుతూ నాయకత్వ లక్షణాల ఆవశ్యకతను వివరించారు. ధైర్యం, ఆత్మవిశ్వాసం, సరైన భావవ్యక్తీకరణ, ఇతరులను అర్థం చేసుకునే తత్వం, నైపుణ్యాలను పెంపొందించుకోవడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మంచి నాయకుడిగా ఎదగడానికి 10 సూత్రాలు మంచి నాయకుడిగా రూపుదిద్దుకోవడానికి పాటించాల్సిన 10 కీలక సూత్రాలను ఆయన వివరించారు: 1. ఇతరులను మెచ్చుకోవడం 2. మంచిగా స్పందించడం 3. ప్రశ్నించే అలవాటు పెంచుకోవడం 4. మర్యాదగా ప్రవర్తించడం 5. అందరినీ గౌరవించడం 6. సరైన భావవ్యక్తీకరణ కలిగి ఉండడం 7. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడం 8. ఇతరులను అర్థం చేసుకోవడం 9. మంచి ఆరోగ్యం, క్రమశిక్షణ పాటించడం 10. నిరంతరం కొత్త విషయాలు నేర్చుకోవడం ఈ సూత్రాలను వివిధ ఉదాహరణలు, సాధన కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సంయుక్త కార్యదర్శి సి. హెచ్ విజయ ప్రకాష్, ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా స్పందించి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## ఇంటర్ ఫలితాల్లో 'తక్షశిల' విద్యార్థుల సత్తా

**- ప్రభుత్వ బడి విద్యార్థిని శిరీష అకాడమీ టాపర్**

**- అనకాపల్లి జిల్లా ఉద్దండపురం గ్రామానికి చెందిన విద్యార్థినికి ఘనత**

**- ప్రభుత్వ పాఠశాల నుంచే మెరుగైన ప్రతిభ**

**- గ్రామీణ విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచిన శిరీష**

**నక్కపల్లి, ఏప్రిల్ 16 (ప్రజా ప్రతిభ):**



గురువారం విడుదలైన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో విశాఖపట్నంలోని తక్షశిల ఐఏఎస్ అండ్ ఐఐటీ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అకాడమీ ఖ్యాతిని మరింత పెంచారు. ఈ ఫలితాల్లో అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉద్దండపురం గ్రామానికి చెందిన పాలూరి శిరీష అకాడమీ టాపర్‌గా నిలిచి అందరి ప్రశంసలు అందుకుంది.

శిరీష ఉద్దండపురం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసి, అనంతరం ఇంటర్మీడియట్ విద్య కోసం విశాఖపట్నంలోని తక్షశిల అకాడమీలో చేరింది. ప్రభుత్వ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు కూడా కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులతో సమానంగా పోటీపడగలరని శిరీష తన ప్రతిభతో నిరూపించింది. ఈ సందర్భంగా శిరీష తల్లిదండ్రులు, బంధువులతో పాటు పలువురు ప్రముఖులు, గ్రామస్థులు ఆమెను అభినందించారు. ఆమె సాధించిన విజయం గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పలువురు పేర్కొన్నారు. ఇలాంటి విజయాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు, ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్టను మరింతగా చాటుతున్నాయని విద్యావేత్తలు అభిప్రాయపడ్డారు.

## విద్యార్థుల భవిష్యత్తు ఉన్నత శిఖరాలకు చేరాలంటే ఉపాధ్యాయులు నిరంతరం శ్రమించాలి

**- ఇంటర్మీడియట్ ఫలితాలపై కళాశాలల ప్రధానోపాధ్యాయులతో జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయ క్రిష్ణన్ సమీక్ష**



**అనకాపల్లి,ఏప్రిల్ 16 ప్రజా ప్రతిభ:**



విద్యార్థుల భవిష్యత్తు ఉన్నత శిఖరాలకు చేరాలంటే ఉపాధ్యాయులు నిరంతరం శ్రమించాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయ క్రిష్ణన్ తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ఫలితాలు తక్కువగా వచ్చిన సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఫలితాల నేపథ్యంలో గురువారం ఉదయం కలక్టరేట్ సమావేశ మందిరంలో కస్తూరీభా గాంధీ బాలికల విద్యాలయాలు (కేజీబీవీ), మోడల్ స్కూల్స్ , సాంఘిక , గిరిజన, వెనుకబడిన తరగతుల, సంక్షేమ రెసిడెన్షియల్ కళాశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించారులి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంచి ఫలితాలు సాధించిన పాఠశాలలను అభినందించారు. తక్కువ ఉత్తీర్ణత నమోదైన కళాశాలల పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ, అందుకు గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో నమోదైన ఉత్తీర్ణత శాతాన్ని గత ఏడాదితో పోల్చి చూశారు. ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం త్వరలో జరగనున్న సప్లిమెంటరీ పరీక్షల దృష్ట్యా ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షల్లో ఆశించిన ఫలితాలు సాధించని విద్యార్థులు ఒత్తిడికి లోనవ్వకుండా, వారికి మానసిక, మనో ధైర్యాన్ని ఇచ్చేందుకు కౌన్సెలింగ్ సెషన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. రాబోయే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ కళాశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని, 100% ఉత్తీర్ణత లక్ష్యంగా పని చేయాలని ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు మరియుఅధికారులకు దిశానిర్దేశం చేశారు.లి ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ , ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు జి.అప్పారావు నాయుడు, వినోద్ బాబు, జిల్లా సాంఘిక , గిరిజన, వెనుకబడిన తరగతుల, సంక్షేమ శాఖ అధికారులు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, సంబంధిత అదికారులు తదితరులు పాల్గొన్నారు.

## డి.సురవరం కేజీబీవీలో శతశాతం ఉత్తీర్ణత

**మాడుగుల, న్యూస్ ఏప్రిల్ 16 ప్రజా ప్రతిభ:**



మండలంలోని డి. సురవరం కేజీబీవీలో శతశాతం ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంత్సరంలో 40 మంది, రెండవ సంవత్సరంలో 19 మంది శతశాతం ఫలితాలు సాధించారు. కోట్ని వెంకటలక్ష్మీ 436/455,రోతు నిహారిక 436/455 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. ద్వితీయ సంవత్సరంలో బళ్ల జ్యోతి 978/1000 మార్కులు సాధించి ప్రధమ స్థానం నిలిచారు. పేదింటి విరిసిన కుసుమం మాడుగుల రావిచెట్టు జంక్షన్ ప్రాంతానికి చెందిన రౌతు ధర్మరాజు దేవి దంపతుల కుమార్తె రౌతు నిహారిక మాడుగుల సమీపంలో ఉన్న డి. సురవరం గ్రామంలో కస్తూరిబా పాఠశాలలో ఇంటర్మీడియట్ ఫస్టియర్ బైపిసిలో 436 మార్కులు సాధించింది. నిరుపేద కుటుంబానికి చెందిన రౌతు నిహారిక తండ్రి చనిపోవడంతో తల్లి దేవి సహకారంతో చదువుకొని మంచి మార్కులు సాధించడంపై కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపాల్ విజయతో పాటు ఉపాధ్యాయులు సిబ్బంది అభినందనలు తెలిపారు.

## గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా ప్రకటన

**- మాడుగుల పంచాయతీలో అధిక ఓటర్లు ..వీజే.పురంలో కనిష్టం**



**మాడుగుల, ఏప్రిల్ 16 ప్రజా ప్రతిభ:**
రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మాడుగుల మండలం 29 గ్రామపంచాయతీల్లో గ్రామ పంచాయతీ ఎన్నికల ఓటర్ జాబితాల ఫైనల్ పబ్లికేషన్ చేయడంజరిగిందని మాడుగుల ఎంపీడీవో కొంకి అప్పారావు తెలిపారు. మండలంలో మొత్తం ఓటర్లు 56,538 ఉండగా, 10,069 ఓటర్లతో మాడుగుల ఎక్కువ ఓటర్లున్న పంచాయతీగా మండలంలో టాప్లో ఉండగా, వి.జె. పురం 671 ఓటర్లతో మండలంలో తక్కువ ఓట్లున్న పంచాయతీ మిగిలింది. మాడుగుల మండలంలో స్త్రీ ఓటర్లు 29, 064 మంది పురుషులు ఓటర్లు 27,473 మంది ఉన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆయా పంచాయతీల ఓటర్ల జాబితాలను వేలాడదీసిన నేపథ్యంలో తమ పేరు ఉందో లేదో ఓటర్లంతా చెక్ చేసుకోవాలని ఎంపీడీవో కొంకి అప్పారావు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో షేక్ హుస్సేన్, సాగరం సచివాలయం వద్ద ఓటర్ లిస్టు పెట్టినట్టు తెలిపారు.

## పౌష్టికాహారంపై అవగాహన

**మాడుగుల, ఏప్రిల్ 16 ప్రజా ప్రతిభ:**
పిల్లల ఆరోగ్యం, అభివృద్ధిపై తల్లులుదృష్టిసారించాలని మాడుగుల ఐసీడీఎస్ సూపర్వైజర్ వి.రమణి అన్నారు. గురువారం మాడుగుల మండలంలో ఓమ్మలి గ్రామం అంగన్వాడీ కేంద్రంలో సీడీపీవో జి. ఎర్రయ్యమ్మ ఆదేశాల మేరకు పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడి సూపర్వైజర్ రమణి మాట్లాడుతూ, పుట్టబోయే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారాన్ని గూర్చి వివరించారు. అలాగే బిడ్డ పుట్టిన తర్వాత బాలింతలు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలనే అంశాలపై ప్రతి అంగన్వాడీ కేంద్రంలోనూ అవగాహన కల్పిస్తున్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పౌష్టికాహారాలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, పిల్లలకు అందిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు పి. లక్ష్మీబాయి, డి.పార్వతి, పి.మేరీ చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.



# ఘనంగా గంధమావాస్య వేడుకలు

### అచ్చుతాపురంలో స్వీయ గణన చేసుకున్న ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



అనకాపల్లి జిల్లా బ్యూరో/అచ్యుతాపురం ప్రజా ప్రతిభ ఏప్రిల్ 16: ?

భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనగణన-2027 ప్రక్రియలో భాగంగా, ఆంధ్రప్రదేశ్ ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ గురువారం అచ్యుతాపురం మండలం మూసాయిపేట గ్రామంలో .జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయంగా స్వీయ గణన చేసుకున్నారు. దేశవ్యాప్తంగా నేటి నుండి (ఏప్రిల్ 16) న ప్రారంభమైన ఇళ్ల జాబితా మరియు ఇళ్ల గణన తొలి విడత కార్యక్రమంలో భాగంగా, ఆయన అధికారిక వెబ్‌సైట్ ఓపెన్ చేసి తన కుటుంబ వివరాలను స్వయంగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎలమంచిలి నియోజవర్గం ఎమ్మెల్యే మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఈ గణనలో పాల్గొని దేశాభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు.?ప్రజలే తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునేలా కేంద్ర ప్రభుత్వం కల్పించిన ఈ 'స్వీయ గణన' అద్భుతమైన అవకాశమని, దీనివల్ల సమయం ఆదా అవ్వడమే కాకుండా కచ్చితమైన వివరాలు నమోదవుతాయని ఆయన పేర్కొన్నారు. ఏప్రిల్ 16 నుండి 30వ తేదీ వరకు అందుబాటులో ఉండే ఈ డిజిటల్ విధానాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, నమోదు పూర్తి చేసిన తర్వాత వచ్చే ఐడీ ని భద్రపరుచుకోవాలని సూచించారు. మే 1వ తేదీ నుండి ఎన్యుమరేటర్లు క్షేత్రస్థాయి పరిశీలనకు వస్తారని, ఆ సమయంలో ఈ ఐడీని వారికి చూపించాల్సి ఉంటుందని తెలిపారు. తప్పుడు సమాచారం నమోదు చేయకుండా, వాస్తవ వివరాలతో ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అధికారులు తదితరులు .పాల్గొని స్వీయ గణన ప్రక్రియను పర్యవేక్షించారు.


## గొలుగొండ మండల కార్యాలయంలో జల ధార జల హారతి కార్యక్రమం



గొలుగొండ , ఏప్రిల్ 16 (ప్రజా ప్రతిభ)

గొలుగొండ మండల కార్యాలయంలో గురువారం జలధార జల హారతి కార్యక్రమం ఎంపీడీవో ఉలబాల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. గొలుగొండ మండలంలో గల అన్ని చెరువులు వాటి యొక్క స్థితిగతులు , 2026-27 సంవత్సరమునకు చేపట్టవలసిన పనులు ఎన్ ఆర్ జె ఎస్ పనులు వేతనము ద్వారా చేయవలసిన పనులు , మెటీరియల్ ద్వారా చేయవలసిన పనులు గుర్తించడమైనది అన్నారు.ఈ పనులు యొక్క అంచనా తయారుచేసి గౌరవ జిల్లా కలెక్టర్కు మంజూరు చేయుటకు ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నీటి సంఘం యాజమాన్యం ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ,ఇరిగేషన్ జేఈ, ఏపీఓ అందరూ పాల్గొని ఈ ప్రతిపాదనలు తయారు చేశామన్నారు.

## పర్యాటక ప్రాంతమైన కొండకర్ల ఆవ వద్ద సెల్ఫీ పాయింట్ ఐ లవ్ కొండకర్ల పాయింట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ్ కుమార్






అనకాపల్లి జిల్లా బ్యూరో/అచ్యుతాపురం ( జర్నలిస్ట్ నాగేశ్వరావు )ప్రజా ప్రతిభ: ఏప్రిల్ 6:

అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం మండలం కొండకర్ల ఆవలో గురువారం ఏషియన్ పెయింట్స్ వారి సౌజన్యంతో పర్యాటకంగా అభివృద్ధి చేసిన సెల్ఫీ పాయంట్,ఐ లవ్ కొండకర్ల వంటి వాటిని ప్రారంభించిన నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ ఏషియన్ పెయింట్స్ యాజమాన్యం నియోజకవర్గ వ్యాప్తంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని,వారి సేవలను కొనియాడారు. అదే విధంగా నియోజకవర్గంలో పర్యాటక ప్రాంతంగా కొండకర్లను ఇప్పటికే జిల్లా ఉత్సవాలను ఇక్కడే ప్రారంభించామని, అదే విధంగా నేడు అనేక అభివృద్ధి పనులను ప్రారంభించడం హర్షణీయమన్నారు.నియోజకవర్గంలో తంతడి,రాంబిల్లి, సీతపాలెం వంటి ప్రాంతాలను పర్యాటక ప్రదేశాలను మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఏషియన్ పెయింట్స్ యాజమాన్యం, కూటమి నాయకులు వీర మహిళలు..తదితరులు పాల్గొన్నారు...

### - అమ్మవారిని దర్శించుకున్న వారిలో మాజీ వైస్ ఎంపీపీగొన్నాబత్తుల నాగేశ్వర పలువురు ప్రజా ప్రతినిధులు
### -ఆలయ ప్రాంగణంలో భారీ అన్న సమారాధన

అనకాపల్లి జిల్లా బ్యూరో /ఎలమంచిలి(జర్నలిస్ట్ నాగేశ్వరావు) ఏప్రిల్ 16



: నియోజకవర్గ కేంద్రమైన ఎలమంచిలి మండలంలో బయ్యవరం గ్రామ పంచాయతీ పరిధిలో వెలసిన గ్రామ దేవత నూకాలమ్మతల్లి గంధమావాస్య వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమములో భాగంగా ఉత్సవ కమిటీ పెద్దలు నూకాలమ్మ తల్లి యూత్ కమిటీ, పేరంటాలమ్మ యూత్ కమిటీ పలువురు యువకులు పాల్గొని తెల్లవారుజాము నుండి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారి పండగ సందర్భంగా సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఇది సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ గొన్నా బత్తుల నాగేశ్వరరావు తో పాటు పలువురు పెద్దలు మహిళలు అత్యధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణ వద్ద



భారీ అన్న సమరాధన కార్యక్రమం ఏర్పాటు చేయడంతో పాటు సంస్కృతిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గొన్నబత్తుల తెలిపారు. ఏటా ఘనంగా నిర్వహించే ఉత్సవాలు లో భాగంగా భారీ విద్యుత్ దీపాలంకరణ తోపాటు మందు గుండు బాణాసంచా కాలుస్తామని తెలిపారు.

## అపార్ట్మెంట్లలో అగ్నిప్రమాదాలు పై అవగాహన...
### - జాతీయ అగ్నిమాపక వారోత్సవాల్లో బాగంగా మూడో రోజు కార్యక్రమాలు



అనకాపల్లి జిల్లా బ్యూరో/ ఎలమంచిలి (జర్నలిస్ట్ నాగేశ్వరావు)

జాతీయ అగ్నిమాపక వారసులలో భాగంగా 3వ రోజు ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రవరం వద్ద టిడ్కో అపార్ట్మెంట్ వద్ద మరికొన్ని అపార్ట్మెంట్ల వద్ద అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించడంతోపాటు కరపత్రాలు పంపిణీ చేపట్టమని అగ్నిమాపక అధికారి డి రాంబాబు తెలిపారు. అంతేకాకుండా మహిళలకు గ్యాస్ అగ్ని ప్రమాదాలపై తీసుకోవాల్సిన చర్యలు వివరించామని తెలిపారు. కార్యక్రమంలో ఎలమంచిలి అగ్నిమాపక సిబ్బంది పలువురు మహిళలు పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వంలో అన్న క్యాంటీన్లు సేవలు అద్భుతం



ఏపీ గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళసురేంద్ర.

అనకాపల్లి జిల్లా బ్యూరో ప్రజా ప్రతిభ (జర్నలిస్ట్ నాగేశ్వరావు) ఏప్రిల్ 16: అనకాపల్లి పట్టణం ఎన్టీఆర్ హాస్పిటల్ దగ్గర అన్న క్యాంటీన్ లో ఏపీ గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర,82 టీడీపీ ఇంచార్జ్ పోలవరపు త్రినాథ్ తో కలిసి పరిశీలించారు అక్కడ ఉన్న అందరని భోజనం సదుపాయాలు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు,అక్కడ ఉన్న వారితో కలిసి భోజనం చేశారు,అనంతరం భోజనం చేసినవారు అందరు హాస్పిటల్ పని మీద వచ్చామని దగ్గర లో అన్నా క్యాంటీన్ వుండడం వల్ల మంచి భోజనం చేసే అవకాశం వచ్చిందనిఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తున్నందుకు కూటమి ప్రభుత్వం కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చదరం శివ,భానుచందర్,ఎండపల్లి శేఖర్,నంద్యాల గణేష్,మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## శాఖ గ్రంథాలయం మరమ్మత్తులుకు ప్రతిపాదనలు



నాతవరం, ఏప్రిల్,16, ప్రజా ప్రతిభ

నాతవరం శాఖా గ్రంథాలయం శిధిలావస్థకు చేరడంతో. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశాల మేరకు మరమ్మత్తులకు చర్యలు చేపట్టారు. ఈ మేరకు గురువారం పంచాయతీరాజ్ శాఖ ఏఈ పీ.వెంకటేశ్వరమ్మ, ఎస్ఐ వై.తారకేశ్వరరావు, మండల టీడీపీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ శిధిలావస్థకు చేరిన గ్రంథాలయాన్ని పరిశీలించి కొలతలు తీసుకున్నారు. ప్రతిపాదనలను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు అందజేస్తామని పీఆర్ ఏఈ తెలిపారు.

## పవన్‌పై విమర్శలు సహించం
### - అంబర్‌పేట శ్రీనివాస్‌పై జనసేన నేత బోడపాటి శివ దత్ ఫైర్
### - 'నోరు అదుపులో పెట్టుకో.. లేకపోతే మూల్యం చెల్లించుకోక తప్పదు' అంటూ ఘాటు హెచ్చరిక

నక్కపల్లి, ఏప్రిల్ 16 (ప్రజా ప్రతిభ):



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. బీసీ ధర్మదీక్ష పేరుతో బోడె రామచంద్ర యాదవ్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష నాలుగు రోజులకే ముగిసిందని గురువారం మీడియాతో మాట్లాడుతూ ఆయన వెల్లడించారు.

**అంబర్‌పేట శ్రీనివాస్‌పై నిప్పులు**

దీక్షా శిబిరానికి విచ్చేసిన అంబర్‌పేట శ్రీనివాస్ యాదవ్ వ్యవహరించిన తీరుపై శివ దత్ మండిపడ్డారు. ఘాటు వ్యాఖ్యలు: "అడుక్కుతినే ఎదవలా మాట్లాడకు. నోరు అదుపులో పెట్టుకో. నీకేమైనా మూలశంక ఉందేంటిరా!" అంటూ శ్రీనివాస్ యాదవ్‌ను ఉద్దేశించి ఆయన ధ్వజమెత్తారు.

**పవన్‌పై ఆరోపణలు:**

పవన్ కళ్యాణ్‌పై శ్రీనివాస్ యాదవ్ ఇష్టానుసారం, నిరాధార ఆరోపణలు చేశారని శివ దత్ ఆరోపించారు.

**పవన్ సేవలు:**

"పవన్ కళ్యాణ్ అంటేనే ఒక పవర్. ఆయన బీసీల అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేస్తున్నారు. అలాంటి నాయకుడిపై నోటికి వచ్చినట్లు మాట్లాడితే జనసేన శ్రేణులు సహించవు" అని స్పష్టం చేశారు. దీక్ష ముసుగులో రాజకీయ విమర్శలు బోడె రామచంద్ర యాదవ్ దీక్షకు సంఘీభావం తెలిపే ముసుగులో శ్రీనివాస్ యాదవ్ రాజకీయ విమర్శలకు దిగారని శివ దత్ విమర్శించారు. దీక్షల పేరుతో కొందరు నాయకులు పబ్లిసిటీ కోసం పాకులాడుతున్నారని, నాలుగు రోజులకే దీక్షను విరమించడం దీనికి నిదర్శనమని ఎద్దేవా చేశారు.

**'మనోభావాలు దెబ్బతీస్తే ఊరుకోం'**

"ప్రజా సమస్యలపై మాట్లాడాలి తప్ప వ్యక్తిగత దూషణలకు దిగకూడదు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం రాజకీయ సంస్కారానికి నిదర్శనం కాదు" అని శివ దత్ పేర్కొన్నారు. జనసేన కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానుల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

## నేడు గ్రంథ అమావాస్య వేళ ఉద్దండపురంలో అంగరంగ వైభవంగా మరిడిమాంబ జాతర
### - విద్యుత్ కాంతుల్లో మెరిసిన ఆలయం, భక్తుల కోసం క్యూలైన్లు, చలివేంద్రాలు, అన్నప్రసాద ఏర్పాట్లు పూర్తి: ఆలయ ఛైర్మన్ "పొడగట్ల రమణ"





నక్కపల్లి, ఏప్రిల్ 16, (ప్రజా ప్రతిభ) :

నేడు గ్రంథ అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని ఉద్దండపురంలోని నూకాలమ్మ, కనకమహాలక్ష్మి, మరిడిమాంబ అమ్మవారి ఆలయ ప్రాంగణం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఏటా భక్తజనం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే మరిడిమాంబ జాతర మహోత్సవాన్ని ఈ ఏడాది మరింత వైభవోపేతంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది.

**విద్యుత్ వెలుగుల్లో వెలిగిపోతున్న ఆలయం**జాతర నేపథ్యంలో ఆలయ ప్రాంగణమంతా రంగురంగుల విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. ప్రధాన గోపురం నుంచి ఆలయ పరిసరాల వరకు వేసిన విద్యుత్ అలంకరణలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. రాత్రివేళ ఆలయం కాంతులీనుతూ కనువిందు చేస్తోంది.

**భక్తులకు అసౌకర్యం కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు**ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పొడగట్ల రమణ మాట్లాడుతూ, "మరిడిమాంబ అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల కోసం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశాం. ఎండ తీవ్రత దృష్ట్యా భక్తులకు ఎలాంటి ఇబ్బందీ కలగకుండా, పలువురు దాతలు చలివేంద్రాలు, శీతల పానీయాలు అందుబాటులో ఉంచాం" అని తెలిపారు.

**భారీగా అన్నప్రసాద వితరణ**నక్కపల్లి మండల పరిధిలోని పలు గ్రామాల నుంచే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కూడా భారీ సంఖ్యలో భక్తులు అమ్మవారికి పసుపు కుంకుమలు మొక్కుబడులు చెల్లించేందుకు తరలివచ్చే అవకాశం ఉందని చైర్మన్ పేర్కొన్నారు. వచ్చే భక్తులందరికీ భారీ ఎత్తున అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

**సమిష్టి కృషితో జాతర**"గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు, ఆలయ కమిటీ సభ్యుల సంపూర్ణ సహాయ సహకారాలతో గ్రంథ అమావాస్య మరిడిమాంబ జాతర మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నాం. అమ్మవారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని కోరుకుంటున్నాం" అని పొడగట్ల రమణ తెలిపారు. జాతర సందర్భంగా ఆలయ పరిసరాల్లో పోలీస్ బందోబస్తు, వైద్య శిబిరాలు కూడా ఏర్పాటు చేసినట్లు సమాచారం. భక్తుల రద్దీ దృష్ట్యా ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు.

# జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు

ఎలమంచిలి అగ్నిమాపక కేంద్రం అధికారి డి. రాంబాబు






**నక్కపల్లి, ఏప్రిల్ 16(ప్రజా ప్రతిభ):**

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని, ఎలమంచిలి అగ్నిమాపక కేంద్రం అధికారి డి. రాంబాబు సూచించారు అగ్నిమాపక వారోత్సవాలు ప్రతి సంవత్సరం 14 నుంచి 20 తేదీ వరకు జాతీయ అగ్ని మాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నామని దీనిలో భాగంగా గురువారము ఎర్రవరం లో ప్రజలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు అనుకోని పరిస్థితుల్లో అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను గ్రామ ప్రజలకు వివరించారు ఇందుకు సంబంధించి కరపత్రాలు ప్రజలకు అందించారు విపత్తులు సంభవించినప్పుడు అగ్నిమాపక శాఖ తరపున సహాయక చర్యలు ఎలా చేపడతారో అందుకు ఉపయోగించే వస్తువులు, యంత్రాలను చూపించారు. అగ్ని ప్రమాదం సంభవిస్తే 101 టోల్ ఫ్రీ నెంబర్ కు, కాల్ చేయాలని రాంబాబు సూచించారు.

## అమలాపురంలో అమ్మవార్ల పండగ

- దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

కంబాల "జోగులు, వీసం రామకృష్ణ"





**నక్కపల్లి, ఏప్రిల్ 16, (ప్రజా ప్రతిభ) :**

నక్కపల్లి మండలం అమలాపురం గ్రామంలో గురువారం భక్తిశ్రద్ధలతో కూడిన వాతావరణం నెలకొంది. శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారు, బంగారమ్మ తల్లి, నూకాలమ్మ తల్లి పండగ సందర్భంగా గ్రామంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు వైభవంగా నిర్వహించారు. ఈ పండగ కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు కంబాల జోగులు ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆయనతో పాటు రాష్ట్ర వైసీపీ కార్యదర్శి వీసం రామకృష్ణ, వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు గొర్ల గోవిందరావు, మండల వైస్ ఎంపీపీ వెలగా ఈశ్వరరావు, సురకాసుల గోవిందు, తాళ్ల భార్గవ్, తిరపతయ్య, తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు బోనాలతో, పసుపు కుంకుమలతో ఆలయానికి చేరుకుని భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. గ్రామంలో పండగ వాతావరణం నెలకొనడంతో భక్తుల సందడి కనిపించింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు మాట్లాడుతూ, గ్రామ దేవతల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, రైతుల పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవార్లను ప్రార్థించినట్లు తెలిపారు. నాయకులు గ్రామ పెద్దలు, వైసీపీ శ్రేణులతో కలిసి ఆలయ పరిసరాలను పరిశీలించారు. అమ్మవార్ల పండగను పురస్కరించుకుని గ్రామంలో అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు. వందలాది మంది భక్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## జలధార జలహారతి 100 రోజుల సమీక్షా సమావేశం



**నాతవరం, ఏప్రిల్,16, ప్రజా ప్రతిభ,**

గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జలధార జలహారతి వందరోజుల యాక్షన్ ప్లాన్ పై సమీక్ష సమావేశాన్ని డూమా పీడీ నిర్మలాదేవి నీటి సంఘం చైర్మన్ లతో డైరెక్టర్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల స్థాయిలో వివిధ రకాల జలదార జల హారతి పనులను ఇంజనీరింగ్ సిబ్బంది గుర్తించడం జరిగింది ఈ పనులు పై కమిటీ తీర్మానం చేశారు ఈ పనులను ఈ బిజీ రాంజీ ఉపాదామి లో చేయడం జరుగుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్టు చైర్మెన్ కరక సత్యనారాయణ, ఎంపీడీవో ఎం, సత్య శ్రీనివాస్ తాండవ అసిస్టెంట్ ఇంజనీర్ శ్యామ్ కుమార్, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, మాజీ ఎంపీపీ పారుపల్లి కొండబాబు నీటి సంఘం చైర్మన్లు డైరెక్టర్లు ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు


## జిడిఎస్ ఉద్యోగులపై సూపరింటెండెంట్ కర్కశత్వం : వేధింపుల పర్వం

- మహిళా బిపిఎంకు అయిదు నెలలుగా వేతనం నిలిపివేత
- లక్ష్యాలు సాధించలేదని బెదిరింపులు
- కాకినాడలోనూ ఇదే తీరుపై ఆరోపణలు



**నక్కపల్లి, ఏప్రిల్ 16, (ప్రజా ప్రతిభ):**




संचार मंत्रालय :: भारतीय डाक विभाग
MINISTRY OF COMMUNICATIONS: DEPARTMENT OF POSTS, INDIA
अधीक्षक डाक घर, अनाकापल्ली डाक मण्डल, अनाकापल्ली – ५३१००१
Office of the Superintendent of Post Offices, Anakapalle Division, Anakapalle-531001

To
The District Medical and Health Officer (DM & HO)
Anakapalle Area Hospital
Anakapalle - 531001

B/II/Unitfile/Ylm/PI/BPM/Rajayyapeta dated at Ank-1 the 16.12.2025

Sub: Medical Examination of Smt. P Indira, Branch Post Master, Rajayyapeta BO a/w Nakkapalle Sub Post Office - reg

****

During the inspection of Rajayyapeta BO a/w Nakkapalle SO, carried out by the undersigned on 11.12.2025, it was observed that Smt. Pikki Indira, BPM, Rajayyapeta BO a/w Nakkapalle SO, appeared to be not in a sound state of mind and was also facing considerable difficulty in mobility. These observations suggest that her ability to perform the duties attached to the post may be affected.

Accordingly, the official is being directed to attend your office for a medical examination. In this connection, it is requested that a convenient date may kindly be nominated on which the above mentioned GDS official may present herself for medical examination. It is further requested that she may be examined and a medical opinion furnished as to whether the official is fit to continue in service and discharge her duties, or whether there are any other medical observations relevant for assessing her fitness for duty.

अधीक्षक डाक घर
Superintendent of Post offices
अनाकापल्ली डाक मण्डल, अनाकापल्ली – ५३१००१
Anakapalle Division, Anakapalle-531001

Copy to:
1. Smt. P Indira, BPM Rajayyapeta BO a/w Nakkapalle SO – for information and directed to contact DM & HO, Anakapalle Area Hospital, Anakapalle, to obtain the date fixed for medical examination and to attend the same accordingly.
2. To Postmaster, Anakapalle HO – for information and directed to withhold pay and allowances of the said official with immediate effect, until further orders from this office.

16/12/25
अधीक्षक डाक घर
Superintendent of Post offices
अनाकापल्ली डाक मण्डल, अनाकापल्ली – ५३१००१
Anakapalle Division, Anakapalle-531001

అనకాపల్లి డివిజన్‌లో గ్రామీణ డాక్ సేవక్ (జిడిఎస్) ఉద్యోగులపై సూపరింటెండెంట్ అధికార దుర్వినియోగం, బెదిరింపులు, మానసిక వేధింపులు తారస్థాయికి చేరాయి. ప్రభుత్వ సేవా నియమావళిని బేఖాతరు చేస్తూ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని వ్యవహరిస్తున్న తీరు తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. గత ఏడాది డిసెంబరు 11న నక్కపల్లి ఎస్.ఓ పరిధిలోని రాజయ్యపేట బి.ఓలో జరిగిన ఇన్‌స్పెక్షన్ సందర్భంగా మహిళా బీపీఎంను బహిరంగంగా అవమానించిన సూపరింటెండెంట్, "నీ బి.ఓలో వర్క్ లేదు... వర్క్ ఉంటేనే నీకు జీతం ఇస్తాను" అని హెచ్చరించారు. "టార్గెట్లు, ఐపిపిబి అకౌంట్లు, ఇన్సూరెన్స్ పూర్తి చేయకపోతే జీతం పూర్తిగా ఆపేస్తాను" అని బెదిరించారు. బెదిరింపులను కార్యరూపంలోకి తెస్తూ బి.ఓ మార్పు జరిగే వరకు జీతం ఇవ్వబోమని తేల్చిచెప్పి, దాదాపు అయిదు నెలల పాటు వేతనం నిలిపివేయడం ఉద్యోగి హక్కులపై దాడిగా పరిణమించింది. వ్యక్తిగత కక్షతో బీపీఎంపై తప్పుడు ఆరోపణలు చేయించేందుకు గురువారం ఐపిఓ, మెయిల్ ఓవర్సీలు, ప్రైవేట్ వ్యక్తులను ఉపయోగించి రాజయ్యపేట అంగన్వాడీ కార్యకర్త పైడితల్లి, జెడ్పీటీసీ కాసులమ్మపై ఒత్తిడి తెచ్చినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అయితే వారు ఎదురు తిరగడంతో గ్రామ ప్రజల వద్దకు వెళ్లి అబద్ధపు వాంగ్మూలాలు ఇప్పించేందుకు ప్రయత్నించారు. ప్రజలు తిరస్కరించడంతో ఇతర గ్రామాల్లోనూ ఇదే ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయింది. "నీవు బీపీఎంగా పనికిరావు" అంటూ ఉద్యోగిని అవమానిస్తూ, ఎటువంటి న్యాయబద్ధమైన కారణం లేకుండానే మెడికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తెప్పించాలని డీఎంఅండ్‌హెచ్ఓకు లేఖ రాయడం మానసికంగా కుంగదీసే చర్యగా ఉద్యోగులు మండిపడుతున్నారు. ఇదే తరహాలో సిహెచ్ఎల్‌పురం, కొండకర్ల బి.ఓలకు చెందిన బీపీఎంలు టార్గెట్లు సాధించలేదని కారణం చూపుతూ వ్యక్తిగత కక్షతో నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. ఇదే అధికారి గతంలో కాకినాడ డివిజన్‌లో పనిచేసిన సమయంలోనూ పలువురు జిడిఎస్ ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేసి, శాఖాపరమైన చర్యల అనంతరం అనకాపల్లి డివిజన్‌కు బదిలీ అయినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం అదే వేధింపులు కొనసాగుతుండటంతో జిడిఎస్ ఉద్యోగులు పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతున్నారు. సంబంధిత అధికారిపై ఉన్నతాధికారులు తక్షణం విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన రేవుపోలవరం విద్యా కుసుమాలు

- పట్టుదల, కృషితో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు... ఘనంగా సత్కరించిన గ్రామ యువత





**నక్కపల్లి, ఏప్రిల్ 16, (ప్రజా ప్రతిభ):**

యస్. రాయవరం మండలం రేవుపోలవరం గ్రామానికి చెందిన విద్యార్థులు ఈ ఏడాది ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చారు. పట్టుదల, కృషితో చదివి ఆణిముత్యాల్లా రాణించిన ఈ విద్యా కుసుమాలను గ్రామస్తులు కొనియాడుతున్నారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం బైపీసీ విభాగంలో గంపల రేణుక 1000 మార్కులకు గాను 984 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. అదేవిధంగా ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎం.పీ.సీ విభాగంలో ధోని నందిని 470 మార్కులకు గాను 459 మార్కులు సాధించి తన సత్తా చాటింది. ఈ సందర్భంగా రేవుపోలవరం గ్రామ యువకుడు బంగారు చిట్టి ఆధ్వర్యంలో గ్రామ యువకులు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులను ఘనంగా సత్కరించారు. విద్యార్థినులకు స్వీట్లు తినిపించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బంగారు చిట్టి మాట్లాడుతూ, "రేవుపోలవరం గ్రామ విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో అద్భుతంగా రాణించడం గర్వకారణం. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉత్తమ ఫలితాలు సాధించి, ఉన్నత స్థాయికి చేరుకోవాలి" అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గనగళ్ళ మధు, దూడ నూకరాజు, గనగళ్ళ శ్రీను, అర్జిల్లి రాజు, మైలపల్లి శ్రీను, కొమర తాతాజీ, గరికిన గోవిందు, చేపల దాసు తదితరులు పాల్గొని విద్యార్థినులను అభినందించారు. గ్రామం నుంచి వెలుగొందిన ఈ విద్యా కుసుమాల విజయం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బీసీ కాలనీ శ్రీ శ్రీ శ్రీ బాల వరసిద్ధి వినాయక ఆలయానికి మైక్ సెట్ వితరణ




**నాతవరం, ఏప్రిల్,16, ప్రజా ప్రతిభ**

నాతవరం బీసీ కాలనీలో వెలసి ఉన్న శ్రీ శ్రీ బాల వరసిద్ధి వినాయక ఆలయానికి నాతవరం హిమగిరి వాస రైస్ మిల్ ప్రొప్రైటర్ యర్ర కాశీ విశ్వేశ్వర రావు 25, 000 వేల రూపాయల మైక్ సెట్ ను గురువారం ఆలయ కమిటీ వారికి అందజేశారు ఈ కార్యక్రమంలో ఎర్ర కాశీ విశ్వేశ్వరరావు తెలుగుదేశం పార్టీ నాయకులు గొర్ల లోవ, పినీరెడ్డి వాసు,ఆలయ కోశాధికారి కొమ్మూరు సత్యనారాయణ, కమిటీ సభ్యులు నక్క శ్రీనివాసరావు, పినీ రెడ్డి పండు, కర్రీ స్వామి, ఎ, మల్లయ్య, దుర్గ. తదితరులు పాల్గొన్నారు

## 8వ పే కమిషన్ ముందు కీలక ప్రతిపాదన...

**ఉద్యోగుల కనీస వేతనం రూ.18,000 నుంచి రూ.69,000కు పెంపు!**


**8వ పే కమిషన్ ముందు ఉద్యోగ సంఘాల కీలక ప్రతిపాదనలు**

**కనీస వేతనాన్ని రూ.18,000 నుంచి రూ.69,000కు పెంచాలని డిమాండ్**

**ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌ను 3.833గా నిర్ణయించాలని సూచన**

**కోటి మందికి పైగా ఉద్యోగులు, పెన్షనర్లపై దీని ప్రభావం**

**2025 నవంబర్ నుంచి 18 నెలల్లో కమిషన్ నివేదిక అంచనా**



**న్యూఢిల్లీ:** 8వ వేతన సంఘం ఏర్పాటు నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కనీస వేతనాన్ని భారీగా పెంచాలనే కీలక ప్రతిపాదన తెరపైకి వచ్చింది. ఉద్యోగ సంఘాల తరఫున ప్రభుత్వంతో చర్చలు జరిపే అత్యున్నత సంస్థ అయిన నేషనల్ కౌన్సిల్–జాయింట్ కన్సల్టేటివ్ మెషినరీ, 8వ పే కమిషన్‌కు సమర్పించిన మెమోరాండంలో ఈ డిమాండ్‌ను ఉంచింది.

ప్రస్తుతం 7వ వేతన సంఘం సిఫార్సుల ప్రకారం ఉన్న రూ.18,000 కనీస వేతనాన్ని ఏకంగా రూ.69,000కు పెంచాలని చీజ–జీజవీ డిమాండ్ చేసింది. ఇందుకోసం ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌ను 3.833గా నిర్ణయించాలని సూచించింది. 7వ వేతన సంఘంలో ఈ ఫ్యాక్టర్ 2.57గా ఉండగా, అప్పటి కనీస వేతనం రూ.7,000 నుంచి రూ.18,000కు పెరిగింది. ఇప్పుడు ఉద్యోగ సంఘాలు అంతకంటే చాలా ఎక్కువ ఫిట్‌మెంట్‌ను ప్రతిపాదిస్తున్నాయి.

కనీస వేతనంతో పాటు వార్షిక ఇంక్రిమెంట్ 6 శాతంగా ఉండాలని, ప్రమోషన్‌పై రెండు ఇంక్రిమెంట్లు (కనీసం రూ.10,000 లబ్ధి) ఇవ్వాలని, ఒక నెల వేతనాన్ని గ్రాట్యుటీగా అందించాలని కూడా కోరింది. ఈ మార్పులు అమలైతే, దేశవ్యాప్తంగా సుమారు 50 లక్షల మంది ఉద్యోగులు, 65 లక్షల మంది పెన్షనర్లకు లబ్ధి చేకూరుతుంది.

ఇదిలా ఉండగా, 58 శాతం కరువు భత్యాన్ని బేసిక్ పేలో కలపాలని ఫెడరేషన్ ఆఫ్ నేషనల్ పోస్టల్ ఆర్గనైజేషన్స్ ప్రభుత్వాన్ని కోరుతోంది. 8వ పే కమిషన్ 2025 నవంబర్ నుంచి 18 నెలల్లోగా తన సిఫార్సులను ప్రభుత్వానికి అందిస్తుందని ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి గతంలో పార్లమెంటుకు తెలిపారు. దీంతో కమిషన్ సిఫార్సులపై ఉద్యోగులు, పెన్షనర్లలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

## చివరి గంటలో అమ్మకాల ఒత్తిడి...

**స్వల్ప నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు**

**గరిష్ఠాల వద్ద నిలవలేక స్వల్ప నష్టాల్లో ముగిసిన సూచీలు**

**బ్యాంకింగ్, ఆటో షేర్లలో అమ్మకాల ఒత్తిడితో తగ్గిన మార్కెట్లు**

**సూచీలు నష్టపోయినా లాభపడిన మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లు**

**నిఫ్టీకి 24,300 పాయింట్ల వద్ద కీలక నిరోధం అంటున్న నిపుణులు**

**అమెరికా-ఇరాన్ చర్చల నేపథ్యంలో అప్రమత్తంగా ఇన్వెస్టర్లు**




**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం స్వల్ప నష్టాలతో ముగిశాయి. రోజులో అధిక భాగం లాభాల్లో కొనసాగినప్పటికీ, చివరి గంటల్లో అమ్మకాల ఒత్తిడి పెరగడంతో గరిష్ఠ స్థాయిల నుంచి కిందకు జారాయి. బ్యాంకింగ్, ఆటో రంగాల షేర్లలో వెల్లువెత్తిన అమ్మకాలు సూచీలపై ప్రతికూల ప్రభావం చూపాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 122.56 పాయింట్లు నష్టపోయి 77,988.68 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 34.55 పాయింట్లు తగ్గి 24,196.75 వద్ద ముగిసింది.

అమెరికా, ఇరాన్ మధ్య జరగనున్న చర్చలపై నెలకొన్న అనిశ్చితితో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించడం కూడా మార్కెట్లపై ప్రభావం చూపింది. ప్రధాన సూచీలు నష్టపోయినప్పటికీ, బ్రాడర్ మార్కెట్లు మాత్రం రాణించాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.63 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.83 శాతం చొప్పున లాభపడ్డాయి. రంగాలవారీగా చూస్తే, మెటల్, ఐటీ సూచీలు లాభాలను ఆర్జించగా, ప్రైవేట్ బ్యాంక్, ఫైనాన్షియల్ సర్వీసెస్ సూచీలు నష్టాలను చవిచూశాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఓఎన్‌జీసీ, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ షేర్లు నిఫ్టీలో టాప్ లూజర్లుగా నిలిచాయి.

టెక్నికల్ పరంగా, నిఫ్టీ 24,300 పాయింట్ల నిరోధక స్థాయిని అధిగమించలేకపోయిందని నిపుణులు చెబుతున్నారు. రానున్న సెషన్‌లో ఈ స్థాయిని దాటితేనే మార్కెట్లో ర్యాలీ కొనసాగవచ్చని, లేదంటే లాభాల స్వీకరణతో సూచీ 24,000 స్థాయికి పడిపోయే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

మరోవైపు, నాలుగు రోజుల బలహీనత తర్వాత భారత రూపాయి పుంజుకుంది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు తిరిగి కొనుగోళ్లు చేపట్టడంతో రూపాయి బలపడింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 92.80 నుంచి 93.50 శ్రేణిలో కదలాడవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

## 13 ఏళ్ల కనిష్ఠానికి మారుతి సుజుకి మార్కెట్ వాటా...

**మారుతి జోరుకు బ్రేకులు.. భారీగా తగ్గిన మార్కెట్ వాటా**

**వరుసగా మూడో ఏడాది కూడా అమ్మకాల్లో తగ్గుదల నమోదు**

**ఎస్‌యూవీ సెగ్మెంట్‌లో రాణించకపోవడమే ప్రధాన కారణంగా విశ్లేషణ**

**మరోవైపు కంపెనీకి రూ. 5,786 కోట్ల ఆదాయపు పన్ను నోటీసులు**




**న్యూఢిల్లీ:** దేశీయ ఆటోమొబైల్ రంగంలో ఒకప్పుడు తిరుగులేని ఆధిపత్యం చెలాయించిన మారుతి సుజుకీ ఇండియా పట్టు నెమ్మదిగా సడలుతోంది. 2026 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ మార్కెట్ వాటా 13 ఏళ్ల కనిష్ఠ స్థాయి అయిన 39.26 శాతానికి పడిపోయింది. సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ విడుదల చేసిన తాజా గణాంకాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. మారుతి సుజుకీ మార్కెట్ వాటా తగ్గడం ఇది వరుసగా మూడో ఏడాది కావడం గమనార్హం.

ఒకప్పుడు దేశీయ ప్యాసింజర్ వాహనాల మార్కెట్‌లో దాదాపు సగం వాటాను కలిగి ఉన్న మారుతి, గత మూడేళ్లలో గణనీయంగా వెనుకబడింది. ముఖ్యంగా వేగంగా వృద్ధి చెందుతున్న స్పోర్ట్స్ యుటిలిటీ వెహికల్ సెగ్మెంట్‌లో కంపెనీ ఆశించిన స్థాయిలో రాణించలేకపోవడమే ఈ క్షీణతకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. ప్రస్తుతం దేశీయ ప్యాసింజర్ వాహనాల మార్కెట్‌లో ఎస్‌యూవీల వాటా 67 శాతానికి చేరగా, ఈ విభాగంలో మారుతీ వాటా 25 శాతం లోపే ఉండటం గమనార్హం.

# దడదడలాడించిన పంజాబ్ కింగ్స్..

**ముంబై ఖాతాలో మరో ఓటమి**

**ముంబై ఇండియన్స్‌పై 7 వికెట్ల తేడాతో పంజాబ్ కింగ్స్ ఘన విజయం**

**క్వింటన్ డికాక్ అద్భుత సెంచరీ (112లి) వృథా**

**లక్ష్య ఛేదనలో చెలరేగిన ప్రభ్‌సిమ్రన్ సింగ్ (80లి), శ్రేయస్ అయ్యర్ (66)**



**ముంబై:** ఐపీఎల్ 2026 సీజన్‌లో పంజాబ్ కింగ్స్ జైత్రయాత్ర అప్రతిహతంగా కొనసాగుతోంది. ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌ను 7 వికెట్ల తేడాతో పంజాబ్ చిత్తుగా ఓడించింది. ముంబై నిర్దేశించిన 196 పరుగుల భారీ లక్ష్యాన్ని కేవలం 16.3 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయి సునాయాసంగా ఛేదించింది. ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్ (39 బంతుల్లో 80లి), కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (35 బంతుల్లో 66) విధ్వంసకర ఇన్నింగ్స్‌లతో పంజాబ్‌కు మరపురాని విజయాన్ని అందించారు.



ఈ గెలుపుతో పంజాబ్ పాయింట్ల పట్టికలో తమ అగ్రస్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకుంది.

196 పరుగుల లక్ష్య ఛేదనకు దిగిన పంజాబ్ కింగ్స్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడింది. అయితే, 45 పరుగులకే ప్రియాన్ష్ ఆర్య (15), కూపర్ కానలీ (17) వికెట్లను కోల్పోయింది. ఈ సమయంలో క్రీజులోకి వచ్చిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్‌తో కలిసి మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాడు. వీరిద్దరూ మూడో వికెట్‌కు కేవలం 66 బంతుల్లోనే 139 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పారు. ముంబై బౌలర్లను లక్ష్యంగా చేసుకుని బౌండరీల వర్షం కురిపించారు. ప్రభ్‌సిమ్రన్ ఆఖరి వరకు నాటౌట్‌గా నిలిచి జట్టును గెలిపించాడు. ముంబై బౌలర్లు పూర్తిగా తేలిపోయి భారీగా పరుగులు సమర్పించుకున్నారు.

అంతకుముందు, ఈ పోరులో పంజాబ్ కింగ్స్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. దాంతో బ్యాటింగ్ కు దిగిన ముంబై ఇన్నింగ్స్ ఆరంభంలోనే తడబడింది. 12 పరుగులకే రియాన్ రికెల్టన్ (2), సూర్యకుమార్ యాదవ్ (0) వికెట్లను కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో ఓపెనర్ క్వింటన్ డికాక్ అద్వితీయ పోరాటం చేశాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా, మరో ఎండ్‌లో పాతుకుపోయి పంజాబ్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. అతనికి నమన్ ధిర్ (31 బంతుల్లో 50) చక్కటి సహకారం అందించడంతో ముంబై కోలుకుంది. డికాక్ కేవలం 60 బంతుల్లో 8 ఫోర్లు, 7 సిక్సర్లతో అజేయంగా 112 పరుగులు సాధించాడు. దీంతో ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 195 పరుగుల భారీ స్కోరు చేసింది. పంజాబ్ బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ కేవలం 22 పరుగులిచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టి ముంబైని కట్టడి చేశాడు.

పంజాబ్ కింగ్స్ ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఆడిన 5 మ్యాచ్‌లలో 4 విజయాలు నమోదు చేసింది. ఒక మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. ప్రస్తుతం పంజాబ్ 9 పాయింట్లతో టేబుల్ టాపర్‌గా కొనసాగుతోంది.




## ఐపీఎల్‌కు సీనియర్ పేసర్ దూరం..

**ముంబై జట్టులో నెట్ బౌలర్..!**

**న్యూఢిల్లీ:** పంతొమ్మిదో సీజన్‌లో పలు జట్లను గాయాలు వెంటాడుతున్నాయి. ఆరంభానికి ముందే కొందరు ఆటగాళ్లు టోర్నీకి దూరమవ్వగా.. తాజాగా మరో ఇద్దరూ ఐపీఎల్ నుంచి నిష్క్రమించారు. రెండో విజయంతో ఊపిరిపీల్చుకున్న చెన్నై సూపర్ కింగ్స్ పేసర్ ఖలీల్ అహ్మద్ సేవల్ని కోల్పోనుంది. మరోవైపు గాయంతో బాధ పడుతున్న ముంబై ఇండియన్స్ పేసర్ అథర్వ అంకొలేకర్ సైతం వైదొలిగాడు. ఈ కుర్రాడి స్థానంలో దేశవాళీ క్రికెట్‌లో మెరుస్తున్న 21 ఏళ్ల క్రిష్ భగత్‌ను ముంబై తీసుకుంది.

ప్రతి సీజన్‌లో ఫేవరెట్లైన ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ ఈసారి నిరాశ పరుస్తున్నాయి. ప్రధాన ఆటగాళ్ల వైఫల్యం.. పేసర్ల గాయాలు ఈ రెండు జట్లను ఇబ్బంది పెడుతున్నాయి. సొంతగడ్డపై రెండు విజయాలతో ప్లే ఆఫ్స్ ఆశలు నిలబెట్టుకున్న సీఎస్కేకు ఊహించని షాక్ తగిలింది. ఇప్పటికే పేసర్ నాథన్ ఎల్లిస్ సేవల్ని కోల్పోయిన చెన్నైకి.. మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ ఆడకపోవడం ఇబ్బందిగా మారింది.

పైగా ఇప్పుడు సీనియర్ పేసర్ ఖలీల్ అహ్మద్ మిగతా మ్యాచ్‌లకు అందుబాటులో ఉండడం లేదు. తొడ కండరాల గాయంతో బాధ పడుతున్న ఖలీల్ ఐపీఎల్‌కు దూరమయ్యాడని సీఈవో కాశీ విశ్వనాథన్ క్రిక్‌బజ్‌తో వెల్లడించాడు. కోల్‌కతా నైట్ రైడర్స్‌తో మ్యాచ్‌లో



4 ఓవర్లు బౌలింగ్ చేయలేకపోయిన ఖలీల్.. సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. అతడి స్థానంలో ఎవరిని తీసుకోవాలి? అనేది ఇంకా సీఎస్కే ఖరారు చేయలేదు.

**నెట్ బౌలర్‌గా..**

ముంబై ఇండియన్స్ సైతం తమ స్క్వాడ్‌లో మార్పులు చేసింది. గాయంతో బాధ పడుతున్న యువ స్పిన్నర్ అథర్వ అంకొలేకర్ స్థానంలో పంజాబీ కుర్రాడు, పేసరైన క్రిష్ భగత్‌ను తీసుకుంది. పంజాబ్ తరఫున 7 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు, 9 లిస్ట్ ఏ మ్యాచ్‌లు ఆడిన భగత్ గత రెండు సీజన్లుగా ముంబై నెట్ బౌలర్‌గా కొనసాగాడు. ఇప్పుడు అనుకోకుండా ముంబై స్క్వాడ్‌లోకి వచ్చేశాడు. అథర్వకు ఎలాంటి గాయం అయింది? అనే విషయం మాత్రం ఫ్రాంచైజీ వెల్లడించలేదు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు..



**తిరుమల:** భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు గురువారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వీఐపీ విరామ సమయంలో కుటుంబసభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్న సింధుకు టీటీడీ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆమెకు వేదాశీర్వచనం చేసి, శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

ఈ సందర్భంగా పీవీ సింధు మాట్లాడుతూ.. స్వామివారిని దర్శించుకోవడం ఎప్పుడూ ఒక గొప్ప అనుభూతిని ఇస్తుందని అన్నారు. రాబోయే అంతర్జాతీయ టోర్నమెంట్లలో తాను విజయం సాధించాలని వేంకటేశ్వర స్వామిని మొక్కుకున్నట్లు సింధు తెలిపారు. పీవీ సింధు ఆలయం నుంచి తిరిగి వెళ్తున్న సందర్భంగా పలువురు స్వామివారి భక్తులు ఆమెతో ఫోటోలు దిగేందుకు ఉత్సాహం చూపారు.

# టీమిండియాలోకి 15 ఏళ్ల సంచలనం?

**సూర్య, సంజూలకు టెన్షన్!**


**భారత జట్టులోకి 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ఎంట్రీపై జోరుగా చర్చ**

**ఐపీఎల్ లో అద్భుత ప్రదర్శనతో సెలక్టర్ల దృష్టిలో పడిన యువ సంచలనం**

**ఐర్లాండ్ పర్యటనకు ఎంపిక చేస్తే.. సంజూ, అభిషేక్ వంటి సీనియర్లకు చిక్కులు**

**వైభవ్ ఎంపికతో ఫామ్‌లో లేని కెప్టెన్ సూర్యకుమార్‌పై పెరిగిన ఒత్తిడి**

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ జట్టులో ఓ పెను సంచలనం చోటుచేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. కేవలం 15 ఏళ్ల వయసుకే తన అద్భుతమైన బ్యాటింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న వైభవ్ సూర్యవంశీ త్వరలోనే టీమిండియాలోకి అరంగేట్రం చేయవచ్చనే వార్తలు జోరుగా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ 2026 సీజన్‌లో ఇప్పటికే రెండు అర్ధ సెంచరీలు బాదిన ఈ యువ సంచలనం, బీసీసీఐ సెలక్టర్లను బాగా ఆకట్టుకున్నాడు. రాబోయే ఐర్లాండ్ పర్యటనలో అతడికి అవకాశం దక్కవచ్చని ప్రచారం జరుగుతుండగా, ఈ పరిణామం సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వంటి సీనియర్ ఆటగాళ్లకు ఇబ్బందులు తెచ్చిపెట్టేలా ఉంది.




ఐర్లాండ్ పర్యటనకు వెళ్లే జట్టు కోసం వీసా ప్రక్రియ నిమిత్తం సెలక్టర్లు 35 మందితో కూడిన ప్రాథమిక జాబితాను సిద్ధం చేశారు. ఈ జాబితాలో వైభవ్ సూర్యవంశీ పేరు కూడా ఉన్నట్లు ఓ బీసీసీఐ అధికారి వెల్లడించారు. "జట్టు నేరుగా ఐర్లాండ్‌కు వెళ్లనున్నందున, యూకే వీసా సరిపోదు. అందుకే ప్రతి ఒక్కరికీ ప్రత్యేకంగా ఐరిష్ వీసా అవసరం. దీనికోసం కనీసం 35 మంది ఆటగాళ్ల పేర్లను ఇవ్వాలని బీసీసీఐ లాజిస్టిక్స్ విభాగం కోరింది" అని ఆ అధికారి తెలిపారు.

అయితే, వైభవ్‌ను తుది జట్టులోకి తీసుకోవడం సెలక్టర్లకు కత్తి మీద సాములా మారింది. ప్రస్తుతం భారత జట్టులో అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, సంజూ శాంసన్ రూపంలో ముగ్గురు అగ్రశ్రేణి ఓపెనర్లు ఉన్నారు. వీరంతా టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో అర్ధ సెంచరీలు సాధించిన వారే కావడం గమనార్హం. వీరితో పాటు యశస్వి జైస్వాల్ కూడా రేసులో ఉన్నాడు. ఈ నేపథ్యంలో నాలుగో ఓపెనర్‌గా వైభవ్‌ను తీసుకుంటే, వీరిలో ఒకరిని తప్పించాల్సి వస్తుంది.

ఈ ఎంపిక వ్యవహారం కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ స్థానానికే ఎసరు పెట్టేలా ఉంది. 2024 టీ20 ప్రపంచకప్ తర్వాత సూర్యకుమార్ పేలవ ఫామ్‌తో సతమతమవుతున్నాడు. అతని సగటు 20 కంటే తక్కువగా ఉంది. ఈ నేపథ్యంలో "వైభవ్ అరంగేట్రానికి సిద్ధంగా ఉన్నాడని సెలక్టర్లు భావిస్తున్నారు. కానీ, అభిషేక్ లేదా సంజూను తప్పించాలంటే బలమైన కారణాలు చెప్పాలి. వారిలో ఒకరిని తొలగిస్తే, ఫామ్‌లో లేని సూర్యకుమార్ జట్టులో ఎలా కొనసాగుతున్నాడనే ప్రశ్న తలెత్తుతుంది" అని సదరు బీసీసీఐ అధికారి వివరించారు. దీంతో యువ ప్రతిభకు అవకాశం ఇవ్వాలా? లేక ఫామ్‌లో ఉన్న సీనియర్లకే పెద్దపీట వేయాలా? అనే సంక్లిష్టమైన సవాలు ఇప్పుడు సెలక్షన్ కమిటీ ముందు ఉంది.

## సందీప్ కిషన్ హీరోగా పవర్‌పేట



**టాకీస్:** 'పవర్ పేట'సినిమాపై గురువారం అధికారిక ప్రకటన వెలువడింది. సందీప్ కిషన్ హీరోగా ఈ చిత్రం తెరకెక్కనుంది. సందీప్ యాక్టింగ్ కెరీర్‌కు 16 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ కొత్త సినిమా పోస్టర్‌ను టీమ్ విడుదల చేసింది. చెస్ బోర్డుపై రక్తపు మరకలు, ఎర్ర గులాబీతో డిజైన్ చేసిన పోస్టర్ సినిమాపై ఆసక్తి రేకెత్తించేలా ఉంది. ప్రేమ, గౌరవం, రాజకీయం ప్రధానాంశాలుగా ఈ సినిమా తెరకెక్కనున్నట్లు అర్థమవుతోంది. కృష్ణచైతన్య దర్శకత్వం వహించే ఈ చిత్రానికి మణిశర్మ మ్యూజిక్ డైరెక్టర్. 70ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి నిర్మిస్తున్నారు. హీరోయిన్, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు. ఓ ప్రియా ప్రియా, చిన్నదాన నీకోసం (ఇష్క్), గుండెజారి గల్లంతయ్యిందే తదితర హిట్ పాటలను రాసిన కృష్ణ చైతన్య 'రౌడీ ఫెలో'తో దర్శకుడిగా మారిన సంగతి తెలిసిందే. తర్వాత 'ఛల్ మోహన్ రంగ', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' తెరకెక్కించారు. ఎప్పటినుంచో 'పవర్ పేట'పై చర్చ నడుస్తోంది. చైతన్య ముందుగా ఈ సినిమాని నితిన్‌తో తెరకెక్కిస్తున్నట్లు గతంలో వార్తలొచ్చాయి. కానీ, అది కార్యరూపం దాల్చలేదు. ఈ క్రమంలో విశ్వక్‌సేన్ పేరు తెర పైకి వచ్చింది. దానిపైనా స్పష్టత రాకపోవడంతో.. సందీప్ కిషన్‌తో చేయనున్నారంటూ ఇటీవల ప్రచారం జరిగింది.

## స్వయంభూ నుంచి రారా ధీవర పాట ప్రోమో విడుదల




**టాకీస్:** టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్దార్థ్ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న పీరియడ్ యాక్షన్ డ్రామా 'స్వయంభూ'. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన రాగా, ఇప్పుడు ఈ చిత్రం మ్యూజికల్ ప్రయాణాన్ని ప్రారంభించేందుకు సిద్ధమైంది చిత్రయూనిట్. ఇందులో భాగంగా ఈ సినిమాలోని మొదటి పాట 'రా రా ధీవర' పాటకి సంబంధించిన ప్రోమోను విడుదల చేసింది. దీనికి సంబంధించిన ఫుల్ పాటను ఈరోజు సాయంత్రం 6.03 గంటలకు విడుదల చేయబోతున్నట్లు తెలిపింది. ఒక యోధుడి స్ఫూర్తిని చాటిచెప్పే విధంగా సాగే ఈ గీతం ప్రేక్షకులను ఆకట్టుకోనుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో పిక్సెల్ స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో నిఖిల్ సరసన సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.



# రుక్మిణి వసంత్ క్రేజీ లైనప్..

## మరో స్టార్ హీరోతో 'బంపర్ ఆఫర్'!

టాకీస్: కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్ తన నేచురల్ యాక్టింగ్‌తో ఇప్పుడు సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీని ఏలేస్తోంది. రిషబ్ శెట్టి ప్రతిష్టాత్మక చిత్రం 'కాంతార: చాప్టర్ 1' లో కనకవతిగా పవర్‌ఫుల్ రోల్ దక్కించుకున్న ఈ భామకు ఇప్పుడు భాషతో సంబంధం లేకుండా ఆఫర్లు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా కోలీవుడ్ స్టార్ హీరో సరసన నటించే గోల్డెన్ ఛాన్స్ ఈమెకు దక్కింది.'లబ్బర్ పందు' సినిమాతో సెన్సేషన్ క్రియేట్ చేసిన దర్శకుడు తమిళరస పద్యముత్తు, తన తదుపరి చిత్రాన్ని ధనుష్‌తో తెరకెక్కించబోతున్నారు. ధనుష్ కెరీర్‌లో 57వ చిత్రంగా రాబోతున్న ఈ సినిమాలో రుక్మిణి వసంత్‌ను హీరోయిన్‌గా ఖరారు చేశారు. గతంలో ఆమె కోలీవుడ్‌లో చేసిన 'ఏస్' (విజయ్ సేతుపతి సరసన), 'మదరాసి' (శివకార్తికేయన్ సరసన) చిత్రాలు ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. కానీ, ఈ ధనుష్ ప్రాజెక్ట్ ఆమెకు కోలీవుడ్‌లో గ్రాండ్ బ్రేక్ ఇస్తుందని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. కేవలం తమిళంలోనే కాదు, అన్ని ప్రధాన భాషల్లోనూ.. ఎన్టీఆర్, యష్, ధనుష్ వంటి స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు అందుకోవడంతో రుక్మిణి వసంత్ కెరీర్ ఇప్పుడు టాప్ గేర్‌లోకి వెళ్ళిపోయింది. ఈ సినిమాలన్నీ ఒకదాని తర్వాత ఒకటి విడుదలయ్యే 2026-27 సంవత్సరాల్లో రుక్మిణి సౌత్ ఇండియాలో నంబర్ వన్ హీరోయిన్‌గా మారినా ఆశ్చర్యపోనక్కర్లేదు.

## సాయి పల్లవి బాలీవుడ్ ఎంట్రీ.. ఏక్‌దిన్

**టాకీస్:** స్టార్ బ్యూటీ సాయి పల్లవి బాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న చిత్రం 'ఏక్ దిన్'. అమీర్ ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ సినిమా మే 1న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ట్రైలర్ చూస్తుంటే.. హీరోయిన్ (సాయి పల్లవి) ఇందులో ఒక అరుదైన వ్యాధితో బాధపడుతుంటుంది. అయితే తనను ప్రేమించిన హీరో (జునైద్) అమెతో ఒక్కరోజు అయిన ప్రేమతో గడపాలని కోరుకుంటాడు. అయితే ఆ ఒక్క రోజు వారి జీవితాలను ఎలా మార్చేసింది అనేది కథాంశం. తెలుగులో ఈ చిత్రం ఒక రోజు అనే పేరుతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమాకు సునీల్ పాండే దర్శకత్వం వహిస్తుండగా.. అమీర్ ఖాన్, మన్సూర్ ఖాన్, అపర్ణ పురోహిత్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రామ్ సంపత్ సంగీతం అందిస్తున్నాడు. సాయి పల్లవి హిందీలో నటిస్తున్న మొదటి సినిమా కావడంతో ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి.




## కురుప్పులో త్రిషను ఒప్పించా

### దర్శకుడు ఆర్జె బాలాజీ వెల్లడి

**టాకీస్:** నటుడిగా ప్రేక్షకులకు వినోదం పంచిన ఆర్జే బాలాజీ దర్శకుడిగానూ విజయం అందుకున్న సంగతి తెలిసిందే. 'మూకుతి అమ్మన్' (అమ్మోరు తల్లి), 'వీట్ల విశేషం' తర్వాత ఆయన తెరకెక్కించిన చిత్రం 'కరుప్పు' . తెలుగు టైటిల్ 'వీరభద్రుడు' సూర్య హీరోగా నటించిన ఈ సినిమా మే 14న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న బాలాజీ.. ఈ మూవీ హీరోయిన్, సంగీత దర్శకుడి ఎంపిక గురించి ప్రత్యేకంగా మాట్లాడారు. నేను గతంలో త్రిషతో ఓ సినిమా చేయాలని అనుకున్నా. కానీ, అది సాధ్యపడలేదు. అందుకే 'కరుప్పు' కోసం సంప్రదించా. స్క్రిప్టు వినగానే ఆమెకు బాగా నచ్చడమే కాక, కథానాయిక పాత్రనూ ఇష్టపడటంతో నటించేందుకు ఆమె అంగీకరించారు. తన క్యారెక్టర్‌కు సంబంధించిన షూటింగ్ పూర్తయినా.. మాతో కలిసి సెట్‌కు వచ్చేవారు. 'ఆరు' తర్వాత 22 ఏళ్లకు మళ్లీ సూర్య- త్రిష కలిసి ఈ మూవీలో నటించారని పేర్కొన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ గురించి మాట్లాడుతూ.. 'మూకుతి అమ్మన్' విడుదలయ్యాక నేను, ఏఆర్ రెహమాన్ మీట్ అయ్యాం. ఆ సమయంలోనే మేం కలిసి వర్క్ చేయాలని అనుకున్నాం. కొన్నాళ్ల విరామం తర్వాత 'కరుప్పు' కోసం ఆయన్ను కలిశా. వ్యక్తిగత కారణాల




వల్ల ఈ సినిమాకి పని చేయలేకపోయారు. 'ఈ చిత్రానికి నేను పూర్తిస్థాయిలో వర్క్ చేయగలనని అనుకోవడం లేదు. పైగా సినిమా షూటింగ్ మొదలైంది. ఇప్పుడేం చేద్దాం' అని ఆయన అంటుంటే నాకు బాధ కలిగింది. అప్పటికే ఓ పాట అత్యవసరం కావడంతో.. సాయి అభ్యంకర్‌ను తీసుకున్నా' అని తెలిపారు.

## రమేశ్‌బాబు తనయుడు తెరంగేట్రం

### జయకృష్ణ హీరోగా శ్రీనివాస మంగాపురం

**టాకీస్:** మంగ లేకపోతే తిరుపతి వదిలివెళ్లే ప్రసక్తే లేదు అంటున్నాడు శ్రీను. ఎంతగానో ప్రేమించిన మంగ తనది కాదు అని తెలిసిన క్షణం శ్రీను ఏ నిర్ణయం తీసుకున్నాడో తెలియాలంటే 'శ్రీనివాస మంగాపురం' చూడాల్సిందే. సూపర్‌స్టార్ కృష్ణ మనవడు, మహేశ్‌బాబు సోదరురుడ రమేశ్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని కథానాయకుడిగా పరిచయం అవుతున్న చిత్రమిది. రవీనా టాండన్ కుమార్తె రషా థడానీ కథానాయిక. మోహన్‌బాబు కీలక పాత్ర పోషిస్తున్నారు. అజయ్ భూపతి దర్శకుడు. అగ్ర నిర్మాత సి.అశ్వనీదత్ సమర్పణలో... చందమామ కథలు పిక్చర్స్ పతాకంపై పి.కిరణ్ నిర్మిస్తున్నారు. బుధవారం ఈ సినిమా టీజర్‌ని ప్రముఖ కథానాయకుడు మహేశ్‌బాబు సామాజిక మాధ్యమాల్లో విడుదల చేశారు. 'ఈ క్షణం ఇప్పటికిప్పుడు నీకేమనిపిస్తుంది... నేనస్సలు నీ ఫ్రెండ్ లిస్ట్‌లో ఉన్నానా?' అంటూ కథానాయకుడు అడగ్గా, టాప్ టెన్‌లో ఉంటావులే... అంటూ కథానాయిక ఇచ్చే సమాధానంతో టీజర్ మొదలవుతుంది. శ్రీను, మంగా అనే యువ జంట చుట్టూ అల్లుకున్న కథతో ఈ చిత్రం రూపొందుతున్నట్టు తెలుస్తోంది. 'అందమైన జంట, ఆకట్టుకునే ప్రేమకథ, హత్తుకునే భావోద్వేగాలు, అత్యున్నత నిర్మాణ విలువలతో తెరకెక్కుతోన్న చిత్రమిది. తిరుపతి నేపథ్యం సినిమాకి మరింత కొత్తదనాన్ని తీసుకొచ్చింద'ని సినీవర్గాలు చెప్పాయి.




Printed published and own by him Dr. kongarapu Ganapathi, Phone number: 9494451230, D.No 1/164 Balanki street, paalakonda-532440.
Officeaddress D-NO: 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003. RNI:APTEL 2013/54721.
Editor in Chief: Danuri Srinivas - 9441500341